వాల్మీకిశ్చ తథా చక్రుః సర్వే రామాభిషేచనమ్,
కుశాగ్రతులసీయుక్తపుణ్యగంధజలైర్ముదా. 39

అభ్యషిఞ్చన్ రఘుశ్రేష్ఠం వాసవం వసవో యథా,
ఋత్విగ్భిర్బ్రాహ్మణైః శ్రేష్ఠైః కన్యాభిః సహ మంత్రిభిః. 40

సర్వౌషధిరసైశ్చైవ దైవతైర్నభసి స్థితైః
చతుర్భిర్లోకపాలైశ్చ స్తువద్భిః సగణైస్తథా. 41

ఛత్రం చ తస్య జగ్రాహ శత్రుఘ్నః పాండురం శుభమ్,
సుగ్రీవరాక్షసేంద్రౌ తౌ దధతుః శ్వేతచామరే. 42

మాలాం చ కాఞ్చనీం వాయుర్దదౌ వాసవచోదితః,
సర్వరత్నసమాయుక్తం మణికాఞ్చనభూషితమ్. 43

దదౌ హారం నరేంద్రాయ స్వయం శక్రస్తు భక్తితః,
ప్రజగుర్దేవగంధర్వా ననృతుశ్చాప్సరోగణాః. 44

దేవదుందుభయో నేదుః పుష్పవృష్టిః పపాత ఖాత్,
నవదూర్వాదలశ్యామం పద్మపత్రాయతేక్షణమ్. 45

రవికోటిప్రభాయుక్తకిరీటేన విరాజితమ్,
కోటికన్దర్పలావణ్యం పీతాంబరసమావృతమ్. 46

దివ్యాభరణసమ్పన్నం దివ్యచన్దనలేపనమ్,
అయుతాదిత్యసంకాశం ద్విభుజం రఘునన్దనమ్. 47

వామభాగేసమాసీనాం సీతాం కాఞ్చనసన్నిభామ్,
సర్వాభరణసమ్పన్నాం వామాంకే సముపస్థితామ్. 48

రక్తోత్పలకరాంభోజాం వామేనాలింగ్య సంస్థితమ్,
సర్వాతిశయశోభాఢ్యం దృష్ట్వా భక్తిసమన్వితః. 49

ఉమయా సహితో దేవః శంకరో రఘునన్దనమ్,
సర్వదేవగణైర్యుక్తః స్తోతుం సముపచక్రమే. 50

శ్రీమహాదేవ ఉవాచ

నమోఽస్తు రామాయ సశక్తికాయ
నీలోత్పలశ్యామలకోమలాయ,
కిరీటహారాంగదభూషణాయ
సింహాసనస్థాయ మహాప్రభాయ. 51

గౌతమ, వాల్మీకాదులు అతిప్రసన్నులై కుశ, తులసీ సహితమగు పవిత్ర గంధయుక్తజలముతో రామునకు అభిషేకము గావించిరి (35-39). పిమ్మట ఋత్విజులతో, బ్రాహ్మణ శ్రేష్ఠులతో, కన్యలతో, మంత్రులతో గూడి, మహర్షులు ఆకాశమందున్న దేవతలు తమ గణములతో నున్న నలుగురు లోకపాలురు, స్తుతించుచుండగా సర్వ ఔషధీరసములతో వసువులు ఇంద్రునకు అభిషేకము చేసినట్లుగా రామునకు అభిషేకము గావించిరి (40-41).

శత్రుఘ్నుడు శుభంకరమగు తెల్లని గొడుగు ధరించెను. విభీషణ సుగ్రీవులు ఇద్దరు చామరములు పట్టిరి (42). ఇంద్రుడు పంపగా వాయుదేవుడు కాంచనమాలను ఇచ్చెను. స్వయముగా ఇంద్రుడు కూడా భక్తితో సర్వరత్నములు కూర్చినది, మణులతో బంగారముతో ప్రకాశించునది యగు ఆభరణమును స్వయముగా రామునికి ఇచ్చెను. దేవగంధర్వులు పాడిరి. అప్సరలు ఆడిరి (43-44). దేవదుందుభులు మ్రోగినవి. ఆకసమునుండి పుష్పవృష్టి కురిసినది. నవ దూర్వాంకుర శ్యామలవర్ణుని, పద్మమువంటి విశాలనేత్రములు కలవానిని, కోటి సూర్యుల కాంతితో ప్రకాశించు కిరీటముతో శోభించువానిని, కోటి మన్మథుల లావణ్యాకృతిని పీతాంబర ధారిని, దివ్యాభరణములు ధరించినవానిని, దివ్యచందనము అలదుకొన్నవానిని, వేలాది సూర్యుల తేజస్సుతో ప్రకాశించు వానిని, రెండు అందమైన భుజములు కలవానిని, రఘునందనుని, బంగారుమెరుపు కలిగి, సర్వాభరణ యుతమై, వామాంకమున వామభాగమున ఎర్రకలువను ధరించికూర్చొనియున్న సీతాదేవిని తన వామకరముతో ఆలింగనము చేసికొని యున్నవానిని, సర్వాతి శాయి యగు శోభ కలవానిని చూచి, భక్తియుతుడై సర్వదేవగణములు తనను పరివేష్టించి యుండగా, ఉమాసహితుడగు శంకరుడు రఘునందనుని ఇట్లు స్తుతింప మొదలిడెను (45-50).

శ్రీమహాదేవుడిట్లు చెప్పెను - ''రామునికి, సీతాసమేతునికి, నల్లకలువవంటి కోమలమగు మేనివానికి, దయార్ద్రహృదయముగలవానికి, కిరీట హార అంగదాది భూషణములు ధరించినవానికి, సింహాసనగతునికి, కాంతివంతునికి నమస్కారము (51).



శ్రీరామ సర

త్వమాదిమధ్యాన్తవిహీన ఏకః
　　సృజస్యవస్యత్సి చ లోకజాతమ్,
స్వమాయయా తేన న లిప్యసే త్వం
　　యత్స్వే సుఖేఽజస్రరతోఽనవద్యః. 52

"రామా! నీకు ఆది, మధ్య, అంతములు లేవు! అద్వితీయుడవు. లోకములు అన్నింటిని నీ మాయచే సృష్టించి నిలిపి తిరిగి లయము చేయుచుందువు. అయినను నీవు నిర్లేపుడవు, నిరంతరము స్వానందమగ్నుడవు. అందువలన దోషగంధరహితుడవు (52). నీ మాయా గుణములచే ఆవరింపబడి, నీవు శరణాగత భక్తులకు మార్గము చూపుటకై సురనరవరాది నానావిధ రూపముల అవతరించి, చిత్రమగు లీలలు కావించెదవు. జ్ఞానులకు మాత్రమే అవగమ్యుడవు (53). స్వామీ! నీ యొక్క అంశముచే లోకములు సృష్టించి ఆదిశేషుని రూపమున క్రిందనుండి నీవే భరించుచున్నావు. సూర్య, వాయు, చంద్ర, ఓషధి, వృష్టి రూపములతో లోకములను నానావిధములుగా పైనుండి రక్షణ చేయుచున్నావు (54).

లీలాం విధత్సే గుణసంవృతస్త్వం
　　ప్రపన్నభక్తానువిధానహేతోః,
నానావతారైః సురమానుషాద్యైః
　　ప్రతీయసే జ్ఞానిభిరేవ నిత్యమ్. 53

స్వాంశేన లోకం సకలం విధాయ తం
　　బిభర్షి చ త్వం తదధః ఫణీశ్వరః,
ఉపర్యధో భాన్వనిలోడుపౌషధి
　　ప్రవర్షరూపోఽవసి నైకధా జగత్. 54

త్వమిహ దేహభృతాం శిఖిరూపః
　　పచసి భుక్తమశేషమజస్రమ్,
పవనపఞ్చకరూపసహాయో
　　జగదఖండమనేన బిభర్షి. 55

"నీవు దేహికి జఠరాగ్నిరూపమున నుండి పంచ ప్రాణముల సహాయముతో ప్రాణులు భుజించిన యన్నము జీర్ణము గావించి దానిద్వారా సర్వ జగత్తును పాలించుచున్నావు (55).

చంద్రసూర్యశిఖిమధ్యగతం యత్
　　తేజ ఈశ చిదశేషతనూనామ్,
ప్రాభవత్తనుభృతామివ ధైర్యం
　　శౌర్యమాయురఖిలం తవ సత్త్వమ్. 56

"ఈశా! చంద్ర సూర్యాగ్నులలో తేజము, సమస్తప్రాణులలో చేతనాంశము, దేహధారులలో ఉండు ధైర్య శౌర్య ఆయుర్బలాదులు అన్నిటికి కారణము మీ ఉనికియే (56).

త్వం విరిఞ్చిశివవిష్ణువిభేదాత్
　　కాలకర్మశశిసూర్యవిభాగాత్,
వాదినాం పృథగివేశ విభాసి
　　బ్రహ్మ నిశ్చితమనన్యదిహైకమ్. 57

"స్వామీ! నీవు బ్రహ్మ, శివ, విష్ణు భేదములతో కాల, కర్మ, శశి, సూర్య విభాగములతో ఈశ్వరతత్వ వాదులకు వేరువేరుగా అనిపించునట్లు ప్రకాశించెదవు. కాని నీవు అద్వితీయమైన బ్రహ్మమవు. అన్ని రూపములలో ఉండునది నీవే! (57).

మత్స్యాదిరూపేణ యథా త్వమేకః
　　శ్రుతౌ పురాణేషు చ లోకసిద్ధః,
తథైవ సర్వం సదసద్విభాగ
　　స్త్వమేవ నాన్యద్భవతో విభాతి. 58

"శ్రుతులలో పురాణములలో ప్రసిద్ధములగు మత్స్యాదిరూపముల ఎటుల నీవు ఒక్కడవే ప్రసిద్ధుడవో, అట్లే సత్, అసత్ అను రూపములు కల విభాగములు నీవు ఒక్కడవే! నీ కన్న భిన్నము వేరులేదు (58).

యద్యత్సముత్పన్నమనంతసృష్టా
　　వుత్పత్స్యతే యచ్చ భవచ్చ యచ్చ
న దృశ్యతే స్థావరజంగమాదౌ
　　త్వయా వినాఽతః పరతః పరస్త్వమ్. 59

"ఈ అనంతసృష్టిలో ఏది పుట్టినదో, పుట్టుచున్నదో, పుట్టనున్నదో, ఆ స్థావర జంగమాది రూపములో సమస్త వస్తుజాలములో నీవు గాక వేరెవరు కానరారు. నీవు ప్రకృతికన్న పరముడవు (59).

తత్త్వం న జానంతి పరాత్మనస్తే
జనాః సమస్తాస్తవ మాయయాతః,
త్వద్భక్తసేవామలమానసానాం
విభాతి తత్త్వం పరమేకమైశమ్. 60

''పరమాత్ముడవైన నీ తత్త్వమును మాయచే ఆవరించిన జనులు తెలియజాలరు. నీ భక్తులను సేవించుట వలన నిర్మలమైన మనసు కలవారగువారికి మాత్రము పరమైనది, అద్వితీయమైనది, సకల నియామకమైనది అగు నీ తత్త్వము తెలియును (60).

బ్రహ్మాదయస్తే నవిదుః స్వరూపం
చిదాత్మతత్త్వం బహిరర్థభావాః.
తతో బుధస్త్వామిదమేవ రూపం
భక్త్యా భజన్ముక్తిముపైత్యదుఃఖః. 61

''బాహ్యపదార్థములందు దృష్టి యుంచువారైన బ్రహ్మాదులకుకూడా నీ చిత్స్వరూప తత్త్వము తెలియదు. అందువలన ధీమంతులు నీ ఈ రూపమునందే భక్తి విశ్వాసములుంచి, దుఃఖమును దాటి ముక్తి పొందగలుగుచున్నారు (61).

అహం భవన్నామ గృణన్కృతార్థో
వసామి కాశ్యామనిశం భవాన్యా
ముమూర్షమాణస్య విముక్తయేఽహం
దిశామి మంత్రం తవ రామ నామ. 62

''స్వామీ! నేను భవానీసహితుడనై నీ నామము నిరంతరము ఉచ్చరించుచు కృతార్థుడనై కాశిలో వసింతును. మరణించువారి సంసారబంధ విముక్తి కొరకు నీ రామనామ మంత్రమునే ఉపదేశించుచుందును (62).

ఇమం స్తవం నిత్యమనన్యభక్త్యా
శృణ్వంతి గాయంతి లిఖంతి యేవై
తే సర్వసౌఖ్యం పరమం చ లబ్ధ్వా
భవత్పదం యాంతు భవత్ప్రసాదాత్. 63

''దేవా! ఈ స్తవమును నిత్యము అనన్యభక్తితో వినెడివారు, గానము చేసెడివారు, లిఖించెడువారు పరమమగు సర్వసుఖములను పొంది నీ యనుగ్రహముచే నీ పదమును పొందగలరు (63)''

ఇంద్ర ఉవాచ

రక్షోఽధిపేనాఖిలదేవ సౌఖ్యం
హృతం చ మే బ్రహ్మవరేణ దేవ.
పునశ్చ సర్వం భవతః ప్రసాదాత్
ప్రాప్తం హతో రాక్షసదుష్టశత్రుః. 64

ఇంద్రుడిట్లనెను - ''దేవా! బ్రహ్మదేవుడిచ్చిన వరబలమున రాక్షసరాజు రావణునివలన దేవసౌఖ్యమును ఊచముట్టగా హరింపబడితిని. నీ అనుగ్రహము చేత, దుష్టశత్రుడగు రాక్షసుడు హతమార్చబడుటచేత తిరిగి సర్వస్వమును పొందగలిగితిని (64).

దేవా ఊచుః

హృతా యజ్ఞభాగా ధరాదేవదత్తా
మురారే ఖలేనాదిదైత్యేన విష్ణో
హతోఽద్య త్వయా నో వితానేషు భాగాః
పురావద్భవిష్యంతి యుష్మత్ప్రసాదాత్. 65

దేవతలు యిట్లనిరి - ''మురారీ! విష్ణుదేవా! బ్రాహ్మణులచే యియ్యబడిన యజ్ఞభాగములు ఖలుడగు రావణునిచే దోచుకొనబడినవి. నీచేత వాడు వధింపగా, నీ యీ యనుగ్రహము కారణముగా తిరిగి మరల మా మా హవిర్భాగములు లభించగలవు ''(65).

పితర ఊచుః

హతోఽద్య త్వయా దుష్టదైత్యో మహాత్మన్
గయాదౌ నరైర్దత్తపిండాదికాన్నః.
బలాదత్తి హత్వా గృహీత్వా సమస్తా
నిదానీం పునర్లబ్ధసత్త్వా భవామః. 66

పితృగణములు ఇట్లనినవి -''గయవంటి పుణ్య క్షేత్రములలో నరులచే యీయబడిన పిండాదికములు మహాత్మా! రావణుడు బలోత్సేకముతో లాగికొనెడివాడు. అట్టివాడు నీచే మరణించగా అవన్నియు తిరిగి మాకు లభించును'' (66).

యక్షా ఊచుః

సదా విష్టికర్మణ్యనేనాభియుక్తా
వహామో దశాస్యం బలాద్దుఃఖయుక్తాః
దురాత్మా హతో రావణో రాఘవేశ
త్వయా తే వయం దుఃఖజాతాద్విముక్తాః. 67

గంధర్వా ఊచుః

వయం సంగీతనిపుణా గాయంతస్తే కథామృతమ్.
ఆనందామృతసందోహయుక్తాః పూర్ణాః స్థితాః పురా. 68

పశ్చాద్దురాత్మనా రామ రావణేనాభివిద్రుతాః
తమేవ గాయమానాశ్చ తదారాధనతత్పరాః. 69

స్థితాస్త్వయా పరిత్రాతా హతోఽయం దుష్టరాక్షసః
ఏవం మహోరగాః సిద్ధాః కిన్నరా మరుతస్తథా. 70

వసవో మునయో గావో గుహ్యకాశ్చ పతత్రిణః
సప్రజాపతయస్త్వేతే తథా చాప్సరసాం గణాః. 71

సర్వే రామం సమాసాద్యదృష్ట్వా నేత్రమహోత్సవమ్.
స్తుత్వా పృథక్ పృథక్ సర్వే రాఘవేణాభివందితాః. 72

యయుః స్వం స్వం పదం సర్వే
బ్రహ్మరుద్రాదయస్తథా.
ప్రశంసంతో ముదా రామం
గాయంతస్తస్య చేష్టితమ్. 73

ధ్యాయంతస్త్వభిషేకార్ద్రంసీతాలక్ష్మణసంయుతమ్
సింహాసనస్థం రాజేంద్రం యయుః సర్వే హృదిస్థితమ్.74

ఖే వాద్యేషు ధ్వనత్సుప్రముదితహృదయై-
ర్దేవవృందైః స్తువద్భి-
ర్వర్షద్భిః పుష్పవృష్టిం దివిమునినికరై-
రీడ్యమానః సమంతాత్.
రామః శ్యామః ప్రసన్నస్మితరుచిరముఖః.
సూర్యకోటి ప్రకాశః
సీతాసౌమిత్రివాతాత్మజమునిహరిభిః
సేవ్యమానో విభాతి. 75

యక్షులిట్లనిరి – ''రాఘవా! రావణుడు మమ్ము బలిమిచే వెట్టిపని చేయించికొనెడివాడు. అతని పల్లకీలు, వాహనముల వంటి వానికి పూన్చబడి మోయవలసి వచ్చెడిది. ఆ దురాత్ముడు హతమారినాడు. మేము నీ యనుగ్రహము వలన ఆ దుఃఖము వీడగల్గితిమి'' (67).

గంధర్వులిట్లనిరి – ''మేము సంగీతనిపుణులము. నీ కథామృతము గానముచేయుచు ఆనందామృత సందోహములో ఓలలాడుచు పరిపూర్ణులమై యుండెడి వారము. తరువాత రావణుని చేత నియంత్రించబడి అతనినే గానము చేయుచు, అతనినే ఆరాధించుచు ఉండవలసి వచ్చినది. ఆ దుష్టదానవుడు నేడు నిహతుడైనాడు. నీచే మేము రక్షింపబడితిమి''.

ఇట్లే నాగ, సిద్ధ, కిన్నర, మరుత్తులు (68-70), వసువులు, మునులు, గోవులు, గుహ్యకులు, పక్షులు, ప్రజాపతులు, అప్సరాంగనలు అందరు రాముని సన్నిధి చేరి, కన్నులపండువుగా సేవించి, విడివిడిగా విరివిగా స్తుతించి, రామునిచే అభినందించబడి (72), ఆనందముతో రాముని గానము చేయుచు, అతని చేష్టితములు ప్రశంసించుచు, అభిషేకార్ద్రుడగు సీతా లక్ష్మణ సంయుతుడగువానిని, సింహాసనస్థుని, రాజేంద్రుని, అందరి హృదయములలో నిండియున్నవానిని ధ్యానించుచు బ్రహ్మ రుద్రాదులు వారి వారి స్థానములకు వెడలిరి (73-74).

ఆకాశమున దేవతల వాద్యములు మ్రోగ, దేవతాబృందములు దివినుండి ప్రసన్నచిత్తమున విరులు కురిపించిరి. ఋషులు నాల్గువంకల పరివేష్టించి యుండి స్తుతించుచుండిరి.

రాముడు శ్యామల వర్ణుడు, ప్రసన్నమగు చిరునవ్వున వెలయు ముఖమువాడు, కోటి సూర్య ప్రకాశ భాసమానుడు, సీతా లక్ష్మణ హనుమ, ముని వానర సేవితుడు శోభించసాగెను (75).

ఇది శ్రీమదధ్యాత్మరామాయణాంతర్గత ఉమామహేశ్వరసంవాదములో యుద్ధకాండ పంచదశ సర్గము ।।15।।

---- ★★★★ ----

ఓం

# షోడశ సర్గము

## వానరులకు వీడ్కోలు - ఫలశ్రుతి

శ్రీమహాదేవ ఉవాచ

రామేఽభిషిక్తే రాజేంద్రే సర్వలోకసుఖావహే,
వసుధా సస్యసంపన్నా ఫలవంతో మహీరుహాః. 1

గంధహీనాని పుష్పాణి గంధవంతి చకాశిరే,
సహస్రశతమశ్వానాం ధేనూనాం చ గవాం తథా. 2

దదౌ శతవృషాన్ పూర్వం ద్విజేభ్యో రఘునందనః.
త్రింశత్కోటీ స్సువర్ణస్య బ్రాహ్మణేభ్యో దదౌ పునః. 3

వస్త్రాభరణరత్నాని బ్రాహ్మణేభ్యో ముదా తథా,
సూర్యకాంతిసమప్రఖ్యాం సర్వరత్నమయీం స్రజమ్. 4

సుగ్రీవాయ దదౌ ప్రీత్యా రాఘవో భక్తవత్సలః,
అంగదాయ దదౌ దివ్యే హ్యంగదే రఘునందనః. 5

చంద్రకోటిప్రతీకాశం మణిరత్నవిభూషితమ్,
సీతాయై ప్రదదౌ హారం ప్రీత్యా రఘుకులోత్తమః. 6

అవముచ్యాత్మనః కంఠాద్ధారం జనకనందినీ,
అవైక్షత హరీన్సర్వాన్ భర్తారం చ ముహుర్ముహుః. 7

రామస్తామాహ వైదేహీమింగితజ్ఞో విలోకయన్,
వైదేహి యస్య తుష్టాసి దేహి తస్మై వరాననే. 8

హనూమతే దదౌ హారం పశ్యతో రాఘవస్య చ,
తేన హారేణ శుశుభే మారుతిర్గౌరవేణ చ. 9

రామోఽపి మారుతిం దృష్ట్వా కృతాంజలిముపస్థితమ్,
భక్త్యా పరమయా తుష్ట ఇదం వచనమబ్రవీత్. 10

శ్రీమహాదేవుడిట్లనెను -''పార్వతీ! సర్వలోకములకు సుఖప్రదుడగు రాజేంద్రుడు రాముడు అభిషిక్తుడు కాగా, భూమి సస్యశ్యామలమై సుసంపన్నమైనది. వృక్షములు ఫలవంతవములైనవి (1). వాసనలేని పూవులు కూడ పరిమళభరితము కాసాగెను. రాముడు లక్ష గుఱ్ఱములను, పాలిచ్చు ధేనువులను, వృషభములను బ్రాహ్మణులకు దానమిచ్చెను. వారికి ముప్పదికోట్ల సువర్ణముద్రలను దానమిచ్చెను. ఇంకను వస్త్రములను, ఆభరణములను బ్రాహ్మణులకు విరివిగా యిచ్చెను. సూర్యకాంతితో సమమగు సర్వరత్నమయమగు హారమును భక్తవత్సలుడగు రాముడు అతిప్రీతితో సుగ్రీవునకు, దివ్యములగు దండకడియములు రెంటిని అంగదునకు కానుకగా యిచ్చెను (2-5). కోటిచంద్రుల వెన్నెలలు కురిపించు మణిరత్నములు పొదిగిన హారమును అత్యంత ప్రీతితో రఘుకుల తిలకుడు సీతకు కాన్క చేసెను (6). మెడలోని ఆ హారమును తీసి చేతబట్టుకొని జనకనందిని, మాటిమాటికి వానరులను భర్తముఖమును చూడసాగెను (7). రాముడు కోసలరాకుమారుడు ఇంగితజ్ఞుడు సీత మనసెరిగినవాడై ''వైదేహీ! వరాననే! ఏ మహావీరుని ఎడల నీవు ప్రసన్నురాలవో అతనికిది ఇమ్ము!'' అనెను (8). రాముడు చూచుచుండగనే ఆమె హారమును హనుమకిచ్చెను. మారుతియు తనకు లభించిన హారమువలన గౌరవమువలన అత్యంతము తృప్తుడయ్యెను, ప్రకాశించెను (9).

రాముడు తనకు అంజలి ఘటించి నిలిచిన మారుతిని సీతా లక్ష్మణ ప్రాణదాతను, తన ప్రియభక్తుని అతని పరమభక్తికి మెచ్చి ఆనందకరమగు ఈ మాట చెప్పెను (10).

హనూమంస్తే ప్రసన్నోఽస్మి
వరం వరయ కాంక్షితమ్,
దాస్యామి దేవైరపియ
ద్దుర్లభం భువనత్రయే. 11

"హనుమా! నీయెడ మిక్కిలి ప్రసన్నుడను. నీ కోరిన దేదేని వరము అడుగుము. భువనత్రయములో దేవతలకు సైతము దుర్లభమైనను నీకు నేను యిచ్చెదను (11).

హనూమానపి తం ప్రాహ
నత్వా రామం ప్రహృష్టధీః
త్వన్నామ స్మరతో రామ
న తృప్యతి మనో మమ. 12

అతస్త్వన్నామ సతతం స్మరన్ స్థాస్యామి భూతలే
యావత్స్థాస్యతి తే నామ లోకే తావత్కలేవరమ్. 13

మమ తిష్ఠతు రాజేంద్ర వరోఽయం మేఽభికాంక్షితః
రామస్తథేతి తం ప్రాహ ముక్తస్తిష్ఠ యథాసుఖమ్. 14

కల్పాంతే మమ సాయుజ్యం ప్రాప్స్యసే నాత్ర సంశయః
తమాహ జానకీ ప్రీతా యత్ర కుత్రాపి మారుతే. 15

స్థితం త్వామనుయాస్యంతి భోగాః సర్వే మమాజ్ఞయా
ఇత్యుక్తో మారుతిస్తాభ్యామీశ్వరాభ్యాం ప్రహృష్టధీః. 16

ఆనందాశ్రుపరీతాక్షో భూయో భూయః ప్రణమ్య తౌ
కృచ్ఛ్రాద్యయౌ తపస్తప్తుం హిమవంతం మహామతిః. 17

హనుమంతుడు అత్యంత ఆనందము పొంది, రామునికి నమస్కరించి అతనికి యిట్లనెను - "స్వామీ! రామా! నీ నామము ఎంతగా స్మరించినను నా మనసు తృప్తి చెందుట లేదు. అందువలన నీ నామమే సతతము స్మరించుచు భూతలమున నిలచియుందును. నీ నామము లోకమునందు ఎంతవరకు నిలచునో నా శరీరము అంతవరకు నిలచియుండుగాక! రాజేంద్రా! ఇదే నాకు అత్యంతము ఇష్టమగు వరము!" రాముడు 'అట్లే' యని ఇంకను ఇట్లనెను - "ముక్తుడవై నీ యథామతి నిలచి యుండుము. కల్పాంతమునందు నీవు నా సాయుజ్యము పొందెదవు. ఇందు సందేహము వలదు!" జానకి అతనితో ప్రేమపూర్వకముగా యిట్లనెను - "మారుతీ! నీవు ఎచట ఎటుల నిలచియున్నను నా ఆజ్ఞచేత సర్వభోగములు నిన్ను అనుసరించును". ఇట్లు లోకనియామకులగు శ్రీసీతారాములు అనతీయగా హనుమ అత్యంత హర్షముతో ఆనందాశ్రువులు కనుల నింపుకొనెను. పిమ్మట వారిద్దరికి నమస్కరించి అతికష్టముతో ఆ మహామతి హిమవత్పర్వతముమీదికి తపస్సు చేసికొనుటకై పోయెను (12-17).

తతో గుహం సమాసాద్య రామః ప్రాఞ్జలిమబ్రవీత్
సఖే గచ్ఛ పురం రమ్యం శృంగబేరమనుత్తమమ్. 18

మామేవ చింతయన్నిత్యం భుంక్ష్వ భోగాన్నిజార్జితాన్
అంతే మమైవ సారూప్యం ప్రాప్స్యసే త్వం న సంశయః. 19

ఇత్యుక్త్వా ప్రదదౌ తస్మై దివ్యాన్యాభరణాని చ
రాజ్యం చ విపులం దత్త్వా విజ్ఞానం చ దదౌ విభుః. 20

అంతట అంజలించి నిలిచిన గుహుని చూచి రాముడు ఇట్లనెను - "మిత్రవరా! ఉత్తమమగు శృంగబేరపురమునకు తరలిపొమ్ము. నన్నే చింతించుచు నిత్యము, భోగములను నీ వాంఛానుసారముగా అనుభవించి అంత్యకాలమునందు నా సారూప్యమే పొందెదవు. దీనియందు సంశయము లేదు". ఇట్లు చెప్పి విభుడు అతనికి దివ్యమగు ఆభరణములు విపుల (సామంత) రాజ్యము తత్త్వజ్ఞానము యిచ్చెను (18-20).

రామేణాలింగితో హృష్టో యయౌ స్వభవనం గుహః
యే చాన్యే వానరాః శ్రేష్ఠా అయోధ్యాం సముపాగతాః. 21

అమూల్యాభరణైర్వస్త్రైః పూజయామాస రాఘవః
సుగ్రీవప్రముఖాః సర్వే వానరాః సవిభీషణాః. 22

యథార్హం పూజితాస్తేన రామేణ పరమాత్మనా
ప్రహృష్టమనసః సర్వే జగ్మురేవ యథాగతమ్. 23

సుగ్రీవప్రముఖాః సర్వే కిష్కింధాం ప్రయయుర్ముదా
విభీషణస్తు సంప్రాప్య రాజ్యం నిహతకంటకమ్. 24

రామేణ పూజితః ప్రీత్యా యయౌ లంకామనిందితః
రాఘవో రాజ్యమఖిలం శశాసాఖిలవత్సలః. 25

అనిచ్ఛన్నపి రామేణ యౌవరాజ్యేఽభిషేచితః
లక్ష్మణః పరయా భక్త్యా రామసేవాపరోఽభవత్ 26

రామస్తు పరమాత్మాఽపి కర్మాధ్యక్షోఽపి నిర్మలః
కర్తృత్వాది విహీనోఽపి నిర్వికారోఽపి సర్వదా. 27

స్వానందేనాపి తుష్టః సన్ లోకానాముపదేశకృత్
అశ్వమేధాదియజ్ఞైశ్చ సర్వైర్విపులదక్షిణైః. 28

అయజత్పరమానందో మానుషం వపురాశ్రితః.
న పర్యదేవన్విధవా న చ వ్యాలకృతం భయమ్. 29

న వ్యాధిజం భయం చాసీద్రామే రాజ్యం ప్రశాసతి
లోకే దస్యుభయం నాసీదనర్థో నాస్తి కశ్చన. 30

వృద్ధేషు సత్సు బాలానాం నాసీన్మృత్యుభయం తథా
రామపూజాపరాః సర్వే సర్వే రాఘవచింతకాః. 31

వవర్షుర్జలదాస్తోయం యథాకాలం యథారుచి
ప్రజాః స్వధర్మనిరతా వర్ణాశ్రమగుణాన్వితాః. 32

రామునిచే ఆలింగనము గావింపబడి గుహుడు ఆనందముగా తన గృహమునకు పోయెను. ఇతర శ్రేష్ఠవానరులందరు, అయోధ్యకు వచ్చినవారు అందరిని అమూల్యములగు ఆభరణములతో, వస్త్రములతో రాఘవుడు సత్కరించినవాడాయెను. సుగ్రీవ ప్రముఖులు, అందరు వానరులు విభీషణుడు అందరు పరమాత్మయగు రామునిచే యథోచితముగా సత్కరింపబడి, ఆనందముతో తమ స్థానములకు మరలిరి (21-23).

సుగ్రీవాదులు అందరు ఆనందముగా కిష్కింధకు మరలిరి. విభీషణుడు నిష్కంటకమైన రాజ్యము పొంది, రామునిచే ఆదరింపబడి, అనిందితుడగు నాతడు ప్రీతితో లంక చేరెను. రాఘవుడు రాజ్యము అంతయు అందరి యందు వాత్సల్యముతో పాలించెను (24-25).

యౌవరాజ్య పదవందు అభిరుచిలేకున్నను, లక్ష్మణుడు రామునిచే అభిషేకింపబడి, పరమభక్తితో రామ సేవాతత్పరుడయ్యెను (26). శ్రీరాముడు పరమాత్ముడైనను, కర్మాధ్యక్షుడైనను, నిర్మలుడైనను, కర్తృత్వాదులు లేనివాడైనను, నిర్వికారుడైనను, సర్వదా ఆత్మారాముడు అయినను సర్వలోకములకు బోధించుటకై విస్తారములగు దక్షిణలిచ్చుచు అశ్వమేధాది యాగములు చేసెను. పరమానంద స్వరూపుడు మానుష శరీరము ధరించినాడు కదా!

అతడు రాజ్యమును పాలించుచుండగా విధవరాండ్రు ఏడ్చుట లేదు. పాముల లేదా క్రూర జంతువుల బాధలు లేవు. వ్యాధుల భయము లేదు. దొంగల భయము లేదు. ఎక్కడను అనర్థములు లేవు (27-30). వృద్ధులకు, సత్పురుషులకు, బాలురకు అకాల మృత్యుభయము లేదు. అందరు రామపూజా పరులే. అందరును రాఘవుని స్మరించువారు (31). యథాకాలముగా ఎంతవరకు కావలెనో అంత మేఘములు వర్షించెను. (నెలకు మూడు వానలు కురిసెను) ప్రజలందరు స్వధర్మ కర్మనిరతులైరి. వర్ణాశ్రమ నియమములు పాటించిరి. రాముడు తన ప్రజలను

ఔరసానివ రామోఽపి జుగోప పితృవత్ప్రజాః
సర్వలక్షణసంయుక్తః సర్వధర్మపరాయణః. 33

దశవర్షసహస్రాణి రామో రాజ్యముపాస్త సః 34

తన పిల్లలవలె రక్షించి పాలించెను. సర్వ లక్షణ సంయుక్తుడై, సర్వధర్మములందు ఆసక్తి కలవాడై, పదివేల సంవత్సరములు రాజ్యమును ఉపాసనా[1] రూపముగా పాలించెను" (32-34).

ఇదం రహస్యం ధనధాన్యబుద్ధిమ-
ద్దీర్ఘాయురారోగ్యకరం సుపుణ్యదమ్
పవిత్రమాధ్యాత్మికసంజ్ఞితం పురా
రామాయణం భాషితమాదిశంభునా. 35

ఈ రహస్యమగు రామాయణగాథ ధనము, ధాన్యము, బుద్ధి, దీర్ఘాయువు, ఆరోగ్యము, పుణ్యము ఇచ్చునది పరమ ఆధ్యాత్మిక సంజ్ఞితము అయిన దానిని పూర్వము సర్వప్రజలకు శుభముల నిచ్చు తొలిదేవర ఆదిశంభునిచే భాషింపబడినది (35).

శృణోతి భక్త్యా మనుజః సమాహితో
భక్త్యా పఠేద్వా పరితుష్టమానసః
సర్వాః సమాప్నోతి మనోగతాశిషో
విముచ్యతే పాతకకోటిభిః క్షణాత్. 36

మానవుడు ఏకాగ్రచిత్తముతో భక్తితో విన్నను, సంతుష్ట మనస్కుడై, భక్తితో చదివినను, అన్ని విధములైన మనోరథములను పొందును. సమస్త పాతకములనుండి క్షణములో విముక్తుడు కాగలడు (36).

రామాభిషేకం ప్రయతః శృణోతి యో
ధనాభిలాషీ లభతే మహద్ధనమ్.
పుత్రాభిలాషీ సుతమార్యసమ్మతం
ప్రాప్నోతి రామాయణమాదితః పఠన్. 37

రామపట్టాభిషేకమును శ్రద్ధతో వినినవాడు ధనాభిలాషి అయిన అతడు గొప్ప ధనము పొందగలడు. పుత్రార్థి అయినవాడు ఈ రామాయణమును ఆదినుండి పఠించిన అందరిచేత మెప్పుపొందు సచ్చరిత్రుడగు సత్పుత్రుని బడయగలడు (37).

శృణోతి యోఽధ్యాత్మికరామసంహితాం
ప్రాప్నోతి రాజా భువమృద్ధసంపదమ్
శత్రూన్విజిత్యారిభిరప్రధర్షితో
వ్యపేతదుఃఖో విజయీ భవేన్నృపః. 38

అధ్యాత్మరామాయణమును ఏ రాజు వినునో, అతనికి భూమండలమున అఖండ సంపద లభించును. శత్రువులను జయించి శత్రువులచే భంగపడక, దుఃఖముల పాలుగాక విజయియగును (38).

స్త్రియోఽపి శృణ్వంత్యధిరామసంహితాం
భవంతి తా జీవసుతాశ్చ పూజితాః
వంధ్యాపి పుత్రం లభతే సురూపిణం
కథామిమాం భక్తియుతా శృణోతి యా. 39

ఈ అధ్యాత్మరామాయణమును వినిన స్త్రీ తన సంతానము చిరంజీవిగా యుండుట, వారిచే గౌరవింపబడుట చూడగలుగును. ఈ కథను భక్తితో వినిన స్త్రీ గొడ్రాలైనను రూపసియగు పుత్రుని పొందును (39).

శ్రద్ధాన్వితో యః శృణుయాత్పఠేన్నరో
విజిత్య కోపం చ తథా విమత్సరః
దుర్గాణి సర్వాణి విజిత్య నిర్భయో
భవేత్సుఖీ రాఘవభక్తిసంయుతః. 40

ఏ మానవుడు కోపము, మత్సరము జయించి శ్రద్ధకలిగి యీ గ్రంథము పఠనము గాని శ్రవణము గాని చేయునో అతడు అన్ని అవరోధములు తొలగించుకొని, నిర్భయుడై రామభక్తి సంయుతుడై సుఖి యగును (40).

[1] రాజులు శాసకులు కారు, ఉపాసకులు. ఇది వాల్మీకి, వ్యాస హృదయము. ప్రజలను ఉపాసించువారు ప్రభువులు అని ఇందు సందేశము. శాసకులకు చక్కని ఉపదేశమిది.

సురాః సమస్తా అపి యాంతి తుష్టతాం
విఘ్నాః సమస్తా అపయాంతి శృణ్వతామ్
అధ్యాత్మరామాయణమాదితో నృణాం
భవంతి సర్వా అపి సంపదః పరాః. 41

ఈ అధ్యాత్మరామాయణము ఆరంభమునుండి శ్రవణము చేయువారికి సమస్త దేవతలు వరప్రదులగుదురు. సమస్త విఘ్నములు తొలగి చనును; వారికి సర్వసంపదలు చేకూరును (41).

రజస్వలా వా యది రామతత్పరా
శృణోతి రామాయణమేతదాదితః
పుత్రం ప్రసూతే ఋషభం చిరాయుషం
పతివ్రతా లోకసుపూజితా భవేత్. 42

రజస్వలయగు నామె రామభక్తితత్పరయై ఆదినుండి ఈ గాథ వినిన చిరాయువు, శ్రేష్ఠుడగు పుత్రుని పొందును. ఆమె పతివ్రతయై లోకమునందు ఆదరణీయు రాలగును (42).

పూజయిత్వా తు యే భక్త్యా
నమస్కుర్వంతి నిత్యశః
సర్వైః పాపైర్వినిర్ముక్తా
విష్ణోర్యాంతి పరం పదమ్. 43

అధ్యాత్మరామచరితం కృత్స్నం శృణ్వంతి భక్తితః
పఠంతి వా స్వయం వక్త్రాత్తేషాం రామః ప్రసీదతి. 44

ఎవరు ఈ రామాయణమును భక్తితో పూజింతురో, నిత్యము నమస్కరింతురో, వారు సర్వ పాపములనుండి నిర్ముక్తులై విష్ణువుయొక్క పరమ పదమునకు చేరుదురు (43). అధ్యాత్మరామచరితమును ఒక్కసారి భక్తితో విన్నను స్వయముగా నోరార చదివినను వారియెడల రాముడు ప్రసన్నుడగును (44).

రామ ఏవ పరం బ్రహ్మ తస్మింస్తుష్టేఽఖిలాత్మని
ధర్మార్థకామమోక్షాణాం యద్యదిచ్ఛతి తద్భవేత్. 45

రాముడే పరబ్రహ్మము, సర్వాత్మస్వరూపుడు. అతడు తుష్టి పొందిన, ధర్మ అర్థ కామ మోక్షములలో ఎవరు, ఏది కోరిన, అది పొందుదురు (45).

శ్రోతవ్యం నియమేనైత
ద్రామాయణమఖండితమ్
ఆయుష్యమారోగ్యకరం
కల్పకోట్యఘనాశనమ్. 46

నియమపూర్వక అధ్యాత్మరామాయణ శ్రవణము ఆయుష్యకరము, ఆరోగ్యకరము, కల్పకోటి పాపనాశకరము (46).

దేవాశ్చ సర్వే తుష్యంతి గ్రహాః సర్వే మహర్షయః
రామాయణస్య శ్రవణే తృప్యంతి పితరస్తథా. 47

రామాయణ శ్రవణము వలన సర్వదేవతలు గ్రహములు, ఋషులు తృప్తి పడెదరు. పితరులు తృప్తి చెందెదరు (47).

అధ్యాత్మరామాయణమేతదద్భుతం
వైరాగ్యవిజ్ఞానయుతం పురాతనమ్.
పఠంతి శృణ్వంతి లిఖంతి యే నరా
స్తేషాం భవేఽస్మిన్న పునర్భవో భవేత్. 48

వైరాగ్య విజ్ఞానయుతము, అర్వాచీనము, అద్భుతమగు ఈ రామాయణము చదివెడువారు, వినెడు వారు, వ్రాసెడువారు - ఆ నరులు ఈ లోకమున తిరిగి జన్మించరు (48).

ఆలోడ్యాఖిలవేదరాశిమసకృద్యత్తారకం బ్రహ్మ త-
ద్రామో విష్ణురహస్యమూర్తిరితి యో విజ్ఞాయ భూతేశ్వరః,

ఉద్ధృత్యాఖిలసారసంగ్రహమిదం సంక్షేపతః ప్రస్ఫుటం
శ్రీరామస్య నిగూఢతత్త్వమఖిలం ప్రాహ ప్రియాయై భవః.
49

పలుమారులు వేదవారాశిని మథించి, తారక బ్రహ్మము రాముడు అని, విష్ణుభగవానుని రహస్యమూర్తి యిది యని, దేనిని భూతనాథుడు తెలిసికొనెనో, అట్టి అఖిలశాస్త్ర సారసంగ్రహమును ఎత్తి సంక్షేపముగా తేటతెల్లముగా శ్రీరాముని నిగూఢతత్త్వము అంతను తన ప్రియయగు భవానికి భవుడు తెలిపెను (49).

ఇది శ్రీమదధ్యాత్మరామాయణాంతర్గత ఉమామహేశ్వరసంవాదములో యుద్ధకాండ షోడశ సర్గము !!16!!

---- ★★★★ ----

సమాప్తమిదం యుద్ధకాండమ్

---- ★★★★ ----


అగస్త్యాది మహర్షులు శ్రీరామచంద్రుని సన్నిధికి వచ్చుట
T.M. Prasad

॥శ్రీహరిః॥

ఓం శ్రీపరమాత్మనే నమః

# అధ్యాత్మ రామాయణము

## ఉత్తర కాండము

## ప్రథమ సర్గము

### శ్రీరామ అగస్త్య సంవాదము - రావణాదుల పూర్వచరిత్ర

జయతి రఘువంశతిలకః

కౌసల్యాహృదయనందనో రామః,

దశవదననిధనకారీ

దాశరథిః పుండరీకాక్షః. 1

కౌసల్య హృదయమునకు ఆనందము గూర్చు వాడు, దశవదనుని నిధనము చేసినవాడు, దశరథ సుతుడు, పుండరీకాక్షుడు అగు రఘువంశతిలకుడు జయించుగాక! (1).

పార్వత్యువాచ

అథ రామః కిమకరోత్కౌసల్యానందవర్ధనః,

హత్వా మృధే రావణాదీన్ రాక్షసాన్భీమవిక్రమః. 2

అభిషిక్తస్త్వయోధ్యాయాం సీతయా సహ రాఘవః,

మాయామానుషతాం ప్రాప్య కతి వర్షాణి భూతలే. 3

స్థితవాన్ లీలయా దేవః పరమాత్మా సనాతనః,

అత్యజన్మానుషం లోకం కథమంతే రఘూద్వహః. 4

పార్వతీదేవి ఇట్లడిగెను –''స్వామీ! కౌసల్యానంద వర్ధనుడగు రాముడు యుద్ధమున రావణాది భీమ విక్రములగు రాక్షసుల వధించి, సీతతో తిరిగి వచ్చి అయోధ్యకు అభిషిక్తుడై ఏమి చేసెను? సనాతనుడగు పరమాత్మ మాయామానుషభావము పొంది లీలా భావముతో ఎన్ని సంవత్సరములు భూమి యందుండెను? ఆ రఘూద్వహుడు చివరికి ఏ విధముగా ఈ మానవ లోకమును వదలెను? (2-4)

ఏతదాఖ్యాహి భగవన్ శ్రద్ధధత్యా మమ ప్రభో,

కథాపీయూషమాస్వాద్య తృష్ణా మేఽతీవ వర్ధతే,

రామచంద్రస్య భగవన్ బ్రూహి విస్తరశః కథామ్. 5

''భగవన్! ప్రభో! శ్రద్ధాసక్తురాలను. నాకు ఇదంతయు వివరింపుడు. భగవంతుడగు రామచంద్రుని కథామృతము ఎంతగా ఆస్వాదించిన అంతగా నా దప్పిక మరింత పెరుగుచున్నది. విస్తరముగా ఈ కథను చెప్పుడు'' (5).

శ్రీమహాదేవ ఉవాచ

రాక్షసానాం వధం కృత్వా

రాజ్యే రామ ఉపస్థితే,

ఆయయుర్మునయః సర్వే

శ్రీరామమభినందితుమ్. 6

విశ్వామిత్రోఽసితః కణ్వో దుర్వాసా భృగురంగిరాః,

కశ్యపో వామదేవోఽత్రిస్తథా సప్తర్షయోఽమలాః. 7

శ్రీమహాదేవుడిట్లనెను – ''రాక్షసవధ జరిపి అభిషిక్తుడై రాజ్యమున ఉండగా, మునులందరు శ్రీరాము నభినందించుటకు వచ్చిరి (6). విశ్వామిత్ర, అసిత, కణ్వ, దుర్వాస, భృగు, అంగిరస, కశ్యప, వామదేవ, అత్రి, వీరేకాక నిర్మల అంతఃకరణులు సప్తర్షులు – వీరందరు వచ్చిరి (7).

అగస్త్యః సహ శిష్యైశ్చ మునిభిః సహితోఽభ్యగాత్.
ద్వారమాసాద్య రామస్య ద్వారపాలమథాబ్రవీత్. 8

బ్రూహి రామాయ మునయః సమాగత్య బహిఃస్థితాః.
అగస్త్యప్రముఖాః సర్వే ఆశీర్భిరభినందితుమ్. 9

ప్రతీహారస్తతో రామమగస్త్యవచనాద్ద్రుతమ్.
నమస్కృత్యాబ్రవీద్వాక్యం వినయావనతః ప్రభుమ్. 10

కృతాంజలిరువాచేదమగస్త్యో మునిభిః సహ.
దేవ త్వద్దర్శనార్థాయ ప్రాప్తో బహిరుపస్థితః. 11

తమువాచ ద్వారపాలం ప్రవేశయ యథాసుఖమ్.
పూజితా వివిశుర్వేశ్మ నానారత్నవిభూషితమ్. 12

దృష్ట్వా రామో మునీన్ శీఘ్రం
ప్రత్యుత్థాయ కృతాంజలిః.
పాద్యార్ఘ్యాదిభిరాపూజ్య
గాం నివేద్య యథావిధి. 13

నత్వా తేభ్యో దదౌ దివ్యాన్యాసనాని యథార్హతః.
ఉపవిష్టాః ప్రహృష్టాశ్చ మునయో రామపూజితాః. 14

సంపృష్టకుశలాః సర్వే రామం కుశలమబ్రువన్.
కుశలం తే మహాబాహో సర్వత్ర రఘునందన. 15

దిష్ట్యేదానీం ప్రపశ్యామో హతశత్రుమరిందమ.
న హి భారః స తే రామ రావణో రాక్షసేశ్వరః. 16

సధనుస్త్వం హి లోకాంస్త్రీన్ విజేతుం శక్త ఏవ హి.
దిష్ట్యా త్వయా హతాః సర్వే రాక్షసా రావణాదయః. 17

సహ్యమేతన్మహాబాహో రావణస్య నిబర్హణమ్.
అసహ్యమేతత్సంప్రాప్తం రావణేర్యన్నిషూదనమ్. 18

అంతకప్రతిమాః సర్వే కుంభకర్ణాదయో మృధే.
అంతకప్రతిమైర్బాణైర్హతాస్తే రఘుసత్తమ. 19

దత్తా చేయం త్వయాస్మాకం పురా హ్యభయదక్షిణా.
హత్వా రక్షోగణాన్సంఖ్యే కృతకృత్యోఽద్య జీవసి. 20

అగస్త్యుడు శిష్యులతో, అయోధ్య చేరి, రాజద్వారమునకు వచ్చి, ద్వారపాలకునితో యిట్లు చెప్పెను - ''ఓయీ! మునులు అగస్త్యప్రముఖులు ఆశీర్వదింప, అభినందింప వచ్చి, ద్వారము వెలుపల నిలిచియున్నారని రామునకు తెలుపుము '' (8-9).

ప్రతీహారి అగస్త్యవచనముతో వెంటనే లోనికేగి ప్రభువునకు వినయముతో వంగి నమస్కరించి, చేతులు జోడించుకొని యిట్లనెను - ''అగస్త్యుడు ఇతర మునులతో, దేవా! నీ దర్శనమునకై వచ్చి వెలుపల నిలిచి యున్నారు'' (10-11).

రాముడు ద్వారపాలకునితో ''వారిని సాదరముగా ప్రవేశపెట్టుము'' అని చెప్పెను. వారును పూజితులై నానారత్న భూషితమగు భవంతిలోనికి చనిరి (12). మునులను చూచి, రాముడు శీఘ్రముగా చేతులు జోడించి ఎదురేగి పాద్య, అర్ఘ్యములతో విధిపూర్వకముగా పూజించి యథావిధిగా గోవులను దానిమిచ్చి, వినయముతో వారికి ఉచితమగు దివ్యాసనములు యిచ్చెను. మునులును రామునిచే ఆదరింపబడి, తృప్తులై కూర్చుండిరి (13-14).

వారందరు రామునిచే కుశలప్రశ్నలంది, వారును అతని కుశలము అడిగిరి - ''మహాబాహూ! సర్వమును నీకు కుశలమే కదా! రఘునందనా! భాగ్యవశమున హతశత్రుడవగు నిన్ను ఓ అరిందమా! చూడనోచితిమి. రావణుడు ఆ రాక్షసేశ్వరుడు నీకు పెద్ద బరువు కాదు! (15-16). ధనుస్సు ధరించి నిలచిన నీవు ఒక్కడవే మూడు లోకములను జయించగలవు. మా భాగ్యమున రావణాది రాక్షసులెల్లరు హతమైరి (17). రావణవధ యన్నది సులభమే. కాని ఇంద్రజిత్తును యుద్ధమున పొంది (ఎదిర్చి) వధించుట దుష్కరము (18). కాలుని వంటి కుంభకర్ణాది రాక్షసులందరు కాలుని సమమగు నీ బాణముల ధాటికి వారందరు అంతమొందిరి (19). నీచేత మాకు పూర్వము అభయదానమీయబడినది. రాక్షస గణములన్నియు రణములో నశింపచేసి, కృతకృత్యుడవై నిలిచియున్నావు (20). (ఇది సూక్ష్మార్థము)''.

శ్రుత్వా తు భాషితం తేషాం మునీనాం భావితాత్మనామ్,
విస్మయం పరమం గత్వా రామః ప్రాంజలిరబ్రవీత్. 21

రావణాదీనతిక్రమ్య కుంభకర్ణాదిరాక్షసాన్,
త్రిలోకజయినో హిత్వా కిం ప్రశంసథ రావణిమ్. 22

తతస్తద్వచనం శ్రుత్వా రాఘవస్య మహాత్మనః,
కుంభయోనిర్మహాతేజా రామం ప్రీత్యా వచోఽబ్రవీత్.
23

శృణు రామ యథా వృత్తం రావణే రావణస్య చ,
జన్మ కర్మ వరాదానం సంక్షేపాద్వదతో మమ. 24

పురా కృతయుగే రామ పులస్త్యో బ్రహ్మణః సుతః,
తపస్తప్తుం గతో విద్వాన్ మేరోః పార్శ్వం మహామతిః.
25

తృణబిందోరాశ్రమేఽసౌ న్యవసన్మునిపుంగవః,
తపస్తేపే మహాతేజాః స్వాధ్యాయనిరతః సదా. 26

తత్రాశ్రమే మహారమ్యే దేవగంధర్వకన్యకాః,

గాయంత్యో నన్నృతుస్తత్ర హసంత్యో వాదయంతి చ.27

పులస్త్యస్య తపోవిఘ్నం చక్రుః సర్వా అనిందితాః,
తతః క్రుద్ధో మహాతేజా వ్యాజహార వచో మహత్. 28

యా మే దృష్టిపథం గచ్ఛేత్సా గర్భం ధారయిష్యతి,
తాః సర్వాః శాపసంవిగ్నా న తం దేశం ప్రచక్రముః. 29

తృణబిందోస్తు రాజర్షేః కన్యా తన్నాశృణోద్వచః,
విచచార మునేరగ్రే నిర్భయా తం ప్రపశ్యతీ. 30

బభూవ పాండురతనుర్వ్యంజితాంతఃశరీరజా,
దృష్ట్వా సా దేహవైవర్ణ్యం భీతా పితరమన్వగాత్. 31

తృణబిందుశ్చ తాం దృష్ట్వా రాజర్షిరమితద్యుతిః,
ధ్యాత్వా మునికృతం సర్వమవైద్దివ్యజ్ఞానచక్షుషా. 32

తాం కన్యాం మునివర్యాయ పులస్త్యాయ దదౌ పితా,
తాం ప్రగృహ్యాబ్రవీత్కన్యాం బాఢమిత్యేవ స ద్విజః. 33

ఆత్మనిష్ఠులగు మునుల భాషణమును విని రాముడు చాల ఆశ్చర్యపడి అంజలించి, వారినిట్లడిగెను (21) - ''ముల్లోకములను జయించిన రావణ కుంభకర్ణాదులను వదలిపెట్టి ఇంద్రజిత్తును ఎందులకు శ్లాఘించుచున్నారు?'' (22). ఇట్లనగా మహాత్ముడగు రాముని మాటలు విని అగస్త్యుడు ఆతనికి ప్రీతితో ఇట్లు సమాధానమిచ్చెను (23)- ''రామా! రావణ ఇంద్రజిత్తుల చరిత్రమును, జన్మ కర్మ వరప్రాప్తిని గూర్చి సంక్షేపముగా చెప్పెదను వినుము! (24).

''పూర్వము ఒకపుడు కృతయుగమున బ్రహ్మకుమారుడు పులస్త్యుడు విద్వాంసుడు, మహామతి యగు నాతడు మేరుపర్వత ప్రాంతమునకు తపస్సునకై వెడలెను (25). అచట తృణబిందు ఆశ్రమమున ఈ మునిపుంగవుడు ఉండసాగెను. సదా స్వాధ్యాయనిరతుడై మహాతేజస్వి యగు నాతడు తపస్సు చేసెను (26).

అక్కడ అందమైన ఆశ్రమమములో దేవ గంధర్వ కన్యకలు పాడుచు, ఆడుచు, కిలకిల లాడుచు, వాద్యముల వాయించుచుండెడివారు. అనిందితలగువారందరు పులస్త్యుని తపస్సునకు విఘ్నములు కలిగించెడివారు. అంతట క్రుద్ధుడై ఆ మహాతేజస్వి గొప్పశాపము ఇచ్చెను - ''ఏ కాంత నా దృష్టిపథమున పడునో ఆమె గర్భవతి కాగలదు''. ఆ తరువాత శాపమునకు భయపడి వారందరు ఆ ప్రదేశమునకు పోరైరి (27-28). కాని రాజర్షియగు తృణబిందు కుమార్తె యీ శాపము గురించి వినలేదు. ఆతనిని చూచుచు, నిర్భయముగా ఆశ్రమమున తిరుగాడెను (30). వెంటనే శరీరము వెలవెలబారెను. గర్భచిహ్నములు పొడసూపెను. ఆమె తన దేహవైవర్ణ్యము చూచికొని భయపడి తండ్రివద్దకు వెళ్లెను (31). అమిత తేజస్వియగు రాజర్షి తృణబిందువు ఆమెనుచూచి, యోగ దృష్టి సారించి, దివ్యజ్ఞానముచేత పులస్త్య మునికృతము అంతయు తెలిసికొనెను (32). ఆ కన్యను పులస్త్యునకు తండ్రి యిచ్చివేసెను. ఆ బ్రాహ్మణుడు కన్యను 'అట్లే' యని ప్రతిగ్రహించెను (33). ఆమె శుశ్రూషాపారమ్యమును చూచి

శుశ్రూషణపరాం దృష్ట్వా మునిః ప్రీతోఽబ్రవీద్వచః,
దాస్యామి పుత్రమేకం తే ఉభయోర్వంశవర్ధనమ్. 34

తతః ప్రాసూత సా పుత్రం పులస్త్యాల్లోకవిశ్రుతమ్,
విశ్రవా ఇతి విఖ్యాతః పౌలస్త్యో బ్రహ్మవిన్మునిః. 35

తస్య శీలాదికం దృష్ట్వా భరద్వాజో మహామునిః,
భార్యార్థం స్వాం దుహితరం దదౌ విశ్రవసే ముదా. 36

తస్యాం తు పుత్రః సంజజ్ఞే పౌలస్త్యాల్లోకసమ్మతః,
పితృతుల్యో వైశ్రవణో బ్రహ్మణా చానుమోదితః. 37

దదౌ తత్తపసా తుష్టో బ్రహ్మా తస్మై వరం శుభమ్,
మనోఽభిలషితం తస్య ధనేశత్వమఖండితమ్. 38

తతో లబ్ధవరః సోఽపి పితరం ద్రష్టుమాగతః,
పుష్పకేణ ధనాధ్యక్షో బ్రహ్మదత్తేన భాస్వతా. 39

నమస్కృత్వాథ పితరం నివేద్య తపసః ఫలమ్,
ప్రాహ మే భగవాన్ బ్రహ్మా దత్త్వా వరమనిందితమ్. 40

నివాసాయ న మే స్థానం దత్తవాన్పరమేశ్వరః,
బ్రూహి మే నియతం స్థానం హింసా యత్ర నకస్యచిత్.
41

విశ్రవా అపి తం ప్రాహ లంకానామ పురీ శుభా,
రాక్షసానాం నివాసాయ నిర్మితా విశ్వకర్మణా. 42

త్యక్త్వా విష్ణుభయాద్దైత్యా వివిశుస్తే రసాతలమ్,
సా పురీ దుష్ప్రధర్షాన్యైర్మధ్యేసాగరమాస్థితా. 43

తత్ర వాసాయ గచ్ఛ త్వం నాన్యైః సాధిష్ఠితా పురా,
పిత్రాదిష్టస్తుసౌ గత్వా తాం పురీం ధనదోఽవిశత్. 44

స తత్ర సుచిరం కాలమువాస పితృసమ్మతః,
కస్యచిత్త్వథ కాలస్య సుమాలీ నామ రాక్షసః. 45

రసాతలాన్మర్త్యలోకం చచార పిశితాశనః,
గృహీత్వా తనయాం కన్యాం సాక్షాద్దేవీమివ శ్రియమ్.
46

ముని ప్రీతుడై ఇట్లు చెప్పెను - ''ఉభయవంశములకు కీర్తికరుడగు పుత్రుని ఒకనిని ప్రసాదించెదను'' (34). అంతట ఆమె లోకములందు అత్యంతప్రసిద్ధుడగు పుత్రుని కనెను. బ్రహ్మవిదుడగు పులస్త్యనందనుడు విశ్రవసుడను పేర పేరుకెక్కెను (35). భరద్వాజ మహాముని విశ్రవసుని గుణశీలాదులు విద్యావినయాదులుచూచి భార్యకొరకై తన పుత్రికనిచ్చి వివాహము చేసెను (36). పౌలస్త్యుని వలన ఆమెకు లోకములందు కీర్తి గలిగినట్టి పుత్రుడు ఉదయించెను. పితృసమానుడగు వైశ్రవణుడు (విశ్రవసు పుత్రుడు) బ్రహ్మ అనుగ్రహము కూడ పొందెను (37). అతని తపస్సునకు మెచ్చి అతనికి శుభంకరమైన వరమును ఇచ్చెను. అతడు మనోభీష్టము అఖండమగు ధనాధిపత్యమును పొందెను (38). అతడు బ్రహ్మదత్తమైన పుష్పకమును అధిరోహించి, ధనాధ్యక్షునిగా వరములు పొంది తండ్రిని చూచుటకు వచ్చెను (39). తండ్రికి నమస్కరించి తన తపఃఫలమును నివేదించెను. అతడు ఇట్లనెను - ''బ్రహ్మదేవుడు నాకు ఈ అత్యుత్తమ వరము నిచ్చెను. కాని అతడు నాకు నిలుచుటకు స్థాన మీయలేదు. ఎచట హింస ఉండదో, అట్టి స్థానమును నాకొరకై నియమించుడు'' (40-41). విశ్రవసుడు అతనితో ఇట్లు చెప్పెను - ''రాక్షసుల నివాసము కొరకై విశ్వకర్మచే నిర్మితమైన లంకయను అందమైన నగరము ఉన్నది. కాని విష్ణువునకు భయపడి దైత్యులు పాతాళమును ఆశ్రయించిరి. ఆ పురము సముద్ర మధ్యమున అనితరసాధ్యమై, శత్రునిర్భేద్యమై యున్నది (42-43). నీవు అందు వసింపుము. ఆ పురముపై ఇంతకు ముందెవ్వరి అధికారము లేదు''. అంతట ధనపతి తండ్రి ఆజ్ఞను శిరసావహించి, ఆ నగరమున ప్రవేశించెను. అక్కడ తన తండ్రి సమ్మతితో చాలకాలము నివసించెను.

ఒకనాడు, సుమాలియను నరమాంస భక్షకుడు యుక్తవయస్కురాలు, సాక్షాత్తు రూపుదిద్దుకొన్న లక్ష్మీదేవివంటి తన కుమార్తెను తీసికొని రసాతలము నుండి, భూతలము చేరి విహరించసాగెను (45-46).

అపశ్యద్ధనదం దేవం చరంతం పుష్పకేణ సః,
హితాయ చింతయామాస రాక్షసానాం మహామనాః. 47

ఉవాచ తనయాం తత్ర కైకసీం నామ నామతః,
వత్సే వివాహకాలస్తే యౌవనం చాతివర్తతే. 48

ప్రత్యాఖ్యానాచ్చ భీతైస్త్వం న వరైర్గృహ్యసే శుభే,
సా త్వం వరయ భద్రం తే మునిం బ్రహ్మకులోద్భవమ్. 49

స్వయమేవ తతః పుత్రా భవిష్యంతి మహాబలాః,
ఈదృశాః సర్వశోభాఢ్యా ధనదేన సమాః శుభే. 50

తథేతి సాఽఽశ్రమం గత్వా మునేరగ్రే వ్యవస్థితా,
లిఖంతీ భువమగ్రేణ పాదేనాధోముఖీ స్థితా. 51

తామపృచ్ఛన్మునిః కా త్వం కన్యాసి వరవర్ణిని,
సాఽబ్రవీత్ప్రాంజలిర్బ్రహ్మన్ ధ్యానేన జ్ఞాతుమర్హసి. 52

తతో ధ్యాత్వా మునిః సర్వం జ్ఞాత్వా తాం ప్రత్యభాషత,
జ్ఞాతం తవాభిలషితం మత్తః పుత్రానభీప్ససి. 53

దారుణాయాం తు వేలాయామాగతాసి సుమధ్యమే,
అతస్తే దారుణౌ పుత్రౌ రాక్షసౌ సంభవిష్యతః. 54

సాఽబ్రవీన్మునిశార్దూల త్వత్తోఽప్యేవంవిధౌ సుతౌ,
తామాహ పశ్చిమో యస్తే భవిష్యతి మహామతిః. 55

మహాభాగవతః శ్రీమాన్ రామభక్త్యేకతత్పరః,
ఇత్యుక్తా సా తథా కాలే సుషువే దశకంధరమ్. 56

రావణం వింశతిభుజం దశశీర్షం సుదారుణమ్,
తద్రక్షోజాతమాత్రేణ చచాల చ వసుంధరా. 57

బభూవుర్నాశహేతూని నిమిత్తాన్యఖిలాన్యపి,
కుంభకర్ణస్తతో జాతో మహాపర్వతసన్నిభః. 58

తతః శూర్పణఖా నామ జాతా రావణసోదరీ,
తతో విభీషణో జాతః శాంతాత్మా సౌమ్యదర్శనః. 59

పుష్పక విమానారూఢుడై చరించెడి కుబేరుని చూచి, రాక్షసుల హితమును గూర్చి ఆలోచించెను. అతడు కుమార్తె కైకసితో యిట్లు చెప్పెను – ''అమ్మాయీ! నీవు యుక్తవయస్కురాలవు. యౌవనము గడచిపోవుచున్నది (48). సుందరీ! నీవు తిరస్కరించి పోయెదవు అన్న భయముతో ఎవరును నిన్ను వరించుటలేదు. అందువలన కల్యాణీ! నీవు బ్రహ్మకులోద్భవుడైన విశ్రవసుని వరింపుము (49). అతనివలన నీకు మహాబలశాలురు, కుబేరునితో సమానమగు వైభవము కలవారు పుత్రులు జన్మింతురు'' (50). 'అట్లే' యని ఆమె ఆశ్రమమునకు పోయి, మునిముందు అధోముఖియై నిలబడి, నేలను పాదముల వ్రేళ్లతో గీయసాగెను (51). అంతట ఆ ముని ''ఎవరు నీవు! వరవర్ణినీ! ఎవరి కుమార్తెవు?'' అని అడిగెను. ఆమె అంజలించి ఇట్లనెను – ''స్వామీ! ధ్యానమహిమచే తెలియ నగును'' (52). అంతట ముని ధ్యానములో కొంత తడవు ఉండి, ఆమె ఉదంతము తెలిసి ఇట్లు చెప్పెను ''నావలన కుమారులు పొందవలెనను నీ అభిలాష గ్రహించితిని. పొందెదవు (53). సుందరీ! ఈ సమయము దారుణవేళ! సాయంసంధ్యాసమయము! అందువలన ఘోరలక్షణులగు ఇద్దరు పుత్రులు జన్మించెదరు వారు రాక్షసులే!'' (54). ఆమె యిట్లనెను – ''స్వామీ! మీవలన కూడా యిట్టి పుత్రులు కలుగుదురా!''. అతడందులకు ''తరువాత కలుగు పుత్రుడు మహామతి, గొప్పభక్తుడు, శ్రీయుతుడు, రామభక్తి యందు ఏకాంత తత్పరత కలవాడు జన్మించగలడు'' అని చెప్పెను. ఇట్లు చెప్పిన పిదప ఆమె దశకంధరుని కనెను (55-56). అతడు రావణుడు దశశీర్షములు ఇరువది చేతులు కలవాడు. అతడు పుట్టినతోడనే భూమి కంపించెను (57). నాశహేతువులు, కోరరాని దుశ్శకునములు తోచినవి. అంతట కుంభకర్ణుడను మహాపర్వత సన్నిభుడు జన్మించెను (58). ఆ తర్వాత శూర్పణఖ పేరుతో రావణ సోదరి జన్మించెను. అంతట ప్రసన్నదర్శనుడు, శాంతాత్ముడు అగు విభీషణుడు పుట్టెను (59). అతడు స్వాధ్యాయి. నియతాహారుడు,

స్వాధ్యాయీ నియతాహారో నిత్యకర్మపరాయణః,
కుంభకర్ణస్తు దుష్టాత్మా ద్విజాన్ సంతుష్టచేతసః. 60

భక్షయన్ ఋషిసంఘాంశ్చ విచచారాతిదారుణః,
రావణోఽపి మహాసత్త్వో లోకానాం భయదాయకః,
వవృధే లోకనాశాయ హ్యామయో దేహినామివ. 61

రామ త్వం సకలాంతరస్థమఖిలో
జానాసి విజ్ఞానదృక్
సాక్షీ సర్వహృది స్థితో హి పరమో
నిత్యోదితో నిర్మలః,
త్వం లీలామనుజాకృతిః స్వమహిమన్
మాయాగుణైర్నాఞ్యసే
లీలార్థం ప్రతిబోధితోఽద్య భవతా
వక్ష్యామి రక్షోద్భవమ్. 62

జానామి కేవలమనంతమచింత్యశక్తిం
చిన్మాత్రమక్షరమజం విదితాత్మతత్త్వమ్,
త్వాం రామ గూఢనిజరూపమనుప్రవృత్తో
మూఢోఽప్యహం భవదనుగ్రహతశ్చరామి.
63

ఏవం వదంతమినవంశపవిత్రకీర్తిః,
కుంభోద్భవం రఘుపతిః ప్రహసన్నభాషే,
మాయాశ్రితం సకలమేతదనన్యకత్వా-
న్మత్కీర్తనం జగతి పాపహరం నిబోధ. 64

నిత్యకర్మపరాయణుడు. కాని కుంభకర్ణుడు దుష్టాత్ముడు. సంతుష్టవేష్టితులగు బ్రాహ్మణులను, ఋషి సంఘములను భక్షించుచు అతి భయంకరుడై చరించసాగెను. మహాబలశాలి రావణుడు లోకకంటకుడై, దేహమున పుట్టిన రోగమువలె లోకము లన్నింటిని వేధించెను (60-61).

"రామా! నీవు సకల ఆత్మలకు అంతర్యామివి కనుక అంతయు తెలిసినవాడవే! విజ్ఞానదృక్కుడవు. సాక్షివి. సర్వహృదయనివాసుడవు. పరముడవు. నిత్య ప్రబుద్ధుడవు. దోషగంధరహితుడవు. నీవు లీలామానుష వేషధారివై, నీ మహిమవే మాయాగుణముల నంటక యుందువు. కేవలము వినోదముగా నీచే ప్రతిబోధించబడి, ప్రేరేపించబడి నేను ఈ రాక్షసుల జన్మవృత్తాంతమును చెప్పుచున్నాను (62).

నీవు నిరంజనుడవని, అనంతుడవని, అచింత్య మగు శక్తి యుతుడవని, చిన్మాత్రరూపుడవని, శాశ్వతుడ వని, జన్మలు లేనివాడవని, ఆత్మతత్త్వము ఎరుకగలవాడ వని తెలియుదును. రాఘవా! నీవు నీ స్వస్వరూపమును గూఢముగా ఉంచుకొని యుందువు. నేను మూఢుడ నయ్యును నీ శరణు గోరి, నీ కృపచే నిన్ను తెలియు చున్నాను (63).

అగస్త్యుడిట్లు పలుకగా సూర్యవంశ దివ్య యశోకీర్తి విరాజితుడు సద్వంశ సంజాతుడు రాఘవుడు చిరునవ్వుతో ఇట్లు పలికెను - "ఈ జగత్తు మాయామయము. వాస్తవముగా ఇది నాకంటె అభిన్నము. మునీశ్వరా! నీవు నా గుణ కీర్తనమునే ఈ లోకములో సర్వ పాపహరమని గుర్తింపుము!" (64).

ఇది శ్రీమదధ్యాత్మ రామాయణాంతర్గత ఉమామహేశ్వరసంవాదములో ఉత్తరకాండ ప్రథమ సర్గము ॥1॥

---- ★★★★ ----

ఓం

# ద్వితీయ సర్గము

## రాక్షస రాజ్యస్థాపనా వివరణ

శ్రీమహాదేవ ఉవాచ

శ్రీరామవచనం శ్రుత్వా పరమానందనిర్భరః,
మునిః ప్రోవాచ సదసి సర్వేషాం తత్ర శృణ్వతామ్. 1

అథ విత్తేశ్వరో దేవస్తత్ర కాలేన కేనచిత్,
ఆయయౌ పుష్పకారూఢః పితరం ద్రష్టుమంజసా. 2

దృష్ట్వా తం కైకసీ తత్ర భ్రాజమానం మహౌజసమ్,
రాక్షసీ పుత్రసామీప్యం గత్వా రావణమబ్రవీత్. 3

పుత్ర పశ్య ధనాధ్యక్షం
జ్వలంతం స్వేన తేజసా,
త్వమప్యేవం యథా భూయా
స్తథా యత్నం కురు ప్రభో. 4

తచ్ఛ్రుత్వా రావణో రోషాత్ ప్రతిజ్ఞామకరోద్ధ్రుతమ్,
ధనదేన సమో వాపి హ్యధికో వాచిరేణ తు. 5

భవిష్యామ్యంబ మాం పశ్య సంతాపం త్యజ సువ్రతే,
ఇత్యుక్త్వా దుష్కరం కర్తుం తపః స దశకంధరః. 6

అగమత్ఫలసిద్ధ్యర్థం గోకర్ణం తు సహానుజః,
స్వం స్వం నియమమాస్థాయ భ్రాతరస్తే తపో మహత్. 7

అస్థితా దుష్కరం ఘోరం సర్వలోకైకతాపనమ్,
దశవర్షసహస్రాణి కుంభకర్ణోఽకరోత్తపః. 8

విభీషణోఽపి ధర్మాత్మా సత్యధర్మపరాయణః,
పంచవర్షసహస్రాణి పాదేనైకేన తస్థివాన్. 9

దివ్యవర్షసహస్రం తు నిరాహారో దశాననః,
పూర్ణే వర్షసహస్రే తు శీర్షమగ్నౌ జుహావ సః,
ఏవం వర్షసహస్రాణి నవ తస్యాతిచక్రముః. 10

శ్రీమహాదేవుడు ఇట్లనెను - ''పార్వతీ! శ్రీరాముని ఆ మాటవిని అగస్త్యుడు పరమానందభరితుడై, సభలోని వారందరు వినుచుండగా ఇట్లు చెప్పసాగెను (1).

''అంతట కుబేరుడు కొంతకాలమునకు పుష్పకమును అధిరోహించి తండ్రిని చూచుటకు ఆకస్మికముగా వచ్చెను (2). మహాతేజస్వి రూపగుణ సంపన్నుడు అగు కుబేరుని చూచి, కైకసి పుత్రులకడకు పోయి, రావణునితో యిట్లనెను - ''పుత్రా! ధనాధ్యక్షుని, తన తేజస్సుతో దివ్యముగా ప్రకాశించువానిని చూడుము. నీవు కూడ అట్లే యగుటకు తగిన ప్రయత్నము చేయుము తండ్రీ'' (3-4). అదివిని రోషముతో రావణుడు దృఢమైన ప్రతిజ్ఞ చేసెను - ''నేను కుబేరునితో సమానుడను, అంతకుమించిన వాడనగుదును - అచిరకాలముననే ఇంతటివాడనగుదును. తల్లీ! చూడుము. సువ్రతే! సంతాపము వీడుము'' అని చెప్పి, దశకంధరుడు దుష్కర తపస్సు చేయుటకు ఫలసిద్ధిని కోరి, గోకర్ణ క్షేత్రమునకు సోదర సహితుడై వచ్చి చేరెను. వారివారి స్థానములు నిర్ణయించుకొని సోదరులు గొప్పతపస్సు (5-7) చేయుచు నుండసాగిరి. దుష్కరము ఘోరము సర్వలోక తాపకరము అగు తపస్సును పదివేల సంవత్సరములు కుంభకర్ణుడు చేసెను. ధర్మాత్ముడగు విభీషణుడు ఒక్కపాదముపై నిలచి ఐదువేల సంవత్సరములు తపస్సు చేసెను (9).

రావణుడు వేయి దివ్యవర్షములు నిరాహారుడై తపమాచరించి, ఒక్కొక్క వేయి సంవత్సరములకు ఒక శీర్షము అగ్నిలో సమర్పించెను. అటుల తొమ్మిదివేల సంవత్సరములు గడచినవి (10).

అథ వర్షసహస్రం తు దశమే దశమం శిరః,
ఛేత్తుకామస్య ధర్మాత్మా ప్రాప్తశ్చాథ ప్రజాపతిః,
వత్స వత్స దశగ్రీవ ప్రీతోఽస్మీత్యభ్యభాషత. 11

వరం వరయ దాస్యామి యత్తే మనసి కాంక్షితమ్,
దశగ్రీవోఽపి తచ్ఛ్రుత్వా ప్రహృష్టేనాంతరాత్మనా. 12

అమరత్వం వృణోమీశ వరదో యది మే భవాన్,
సుపర్ణనాగయక్షాణాం దేవతానాం తథాసురైః,
అవధ్యత్వం తు మే దేహి తృణభూతా హి మానుషాః. 13

తథాస్త్వితి ప్రజాధ్యక్షః పునరాహ దశాననమ్,
అగ్నౌ హుతాని శీర్షాణి యాని తేఽసురపుంగవ. 14

భవిష్యంతి యథాపూర్వమక్షయాణి చ సత్తమ. 15

ఏవముక్త్వా తతో రామ దశగ్రీవం ప్రజాపతిః,
విభీషణమువాచేదం ప్రణతం భక్తవత్సలః. 16

విభీషణ త్వయా వత్స కృతం ధర్మార్థముత్తమమ్,
తపస్తతో వరం వత్స వృణీష్వాభిమతం హితమ్. 17

విభీషణోఽపి తం నత్వా ప్రాంజలిర్వాక్యమబ్రవీత్,
దేవ మే సర్వదా బుద్ధిర్ధర్మే తిష్ఠతు శాశ్వతీ,
మా రోచయత్వధర్మం మే బుద్ధిః సర్వత్ర సర్వదా. 18

తతః ప్రజాపతిః ప్రీతో విభీషణమథాబ్రవీత్,
వత్స త్వం ధర్మశీలోఽసి తథైవ చ భవిష్యసి. 19

అయాచితోఽపి తే దాస్యే హ్యమరత్వం విభీషణ,
కుంభకర్ణమథోవాచ వరం వరయ సువ్రత. 20

వాణ్యా వ్యాప్తోఽథ తం ప్రాహ
కుంభకర్ణః పితామహమ్,
స్వప్స్యామి దేవ షణ్మాసాన్
దినమేకం తు భోజనమ్. 21

పదివేల సంవత్సరములు పూర్తియగు సమయమున మిగిలిన శిరము త్రెంచుకొను సమయమున బ్రహ్మ ప్రత్యక్షమయ్యెను. ''వత్సా! వత్సా! దశగ్రీవ! ప్రీతుడనైతిని!'' అని చెప్పుచు (11) ''నీకు అభీష్టమగు వరమును కోరుకొనుము. ఇచ్చెదను'' అనెను.

దశగ్రీవుడది విని అత్యంతసంతోషము కలవాడై ఇట్లనెను (12) – ''నీవు నాకు వరమీయదలచినచో ఈశా! అమరత్వము ప్రసాదింపుడు. సుపర్ణ, నాగ, యక్ష, దేవ, దానవుల చేత అవధ్యత్వమును నాకు ప్రసాదింపుడు. ఇక మానవులు గడ్డిపరకతో సమానులు! వారివలన నాకెట్టి భయము లేదు'' (13). అంతట బ్రహ్మ ''అట్లే '' యని దశాననునితో యిట్లనెను – ''నీచేత అగ్నిలో హోమము చేయబడిన శిరస్సులు యథాపూర్వకముగా నిలచును. అవిక అక్షయములు'' (14-15). రామా! ఇటుల చెప్పి బ్రహ్మ విభీషణుని నమస్కరించినవానిని భక్తవత్సలుడై యిట్లడిగెను – ''వత్సా! నీచేత ధర్మయుతము, ఉత్తమము అగు తపస్సు చేయబడినది. నీవు వరమడుగుము. అభిమతము, హితము అయినది ప్రసాదించెదను'' (16-17).

విభీషణుడు నమస్కరించి అంజలించి ఈ మాట చెప్పెను – ''దేవా! సర్వదా, సర్వకాలములందు నా బుద్ధి ధర్మమునందే యుండుగాక! నా బుద్ధి అధర్మమునందు మరలకుండుగాక!'' అని కోరెను. అంతట ప్రజాపతి ప్రీతుడై విభీషణునితో యీ మాట చెప్పెను – ''వత్సా! నీవు ధర్మశీలుడవు! అటులనే యుండెదవు! (18-19). నీవడుగకున్నను విభీషణా! నీకు అమరత్వము ప్రసాదించు చున్నాను''. అంతట కుంభకర్ణుని వరము వేడుమనెను (20). అంతట అతనియందు నిలచియున్న వాణియొక్క సహాయప్రభావముచే అతడు ప్రజాపతితో ''ఆరు మాసములు నిద్రించవలయును. ఒకనాడు భోజనము చేయుదును గాక!'' (21) అని కోరెను. బ్రహ్మ దేవతల

ఏవమస్త్వితి తం ప్రాహ బ్రహ్మా దృష్ట్వా దివౌకసః,
సరస్వతీ చ తద్వక్త్రాన్నిర్గతా ప్రయయౌ దివమ్. 22

కుంభకర్ణస్తు దుష్టాత్మా చింతయామాస దుఃఖితః,
అనభిప్రేతమేవాస్యాత్కిం నిర్గతమహో విధిః. 23

సుమాలీ వరలబ్ధాంస్తాన్ జ్ఞాత్వా పౌత్రాన్ నిశాచరాన్,
పాతాలాన్నిర్భయః ప్రాయాత్ ప్రహస్తాదిభిరన్వితః. 24

దశగ్రీవం పరిష్వజ్య వచనం చేదమబ్రవీత్,
దిష్ట్యా తే పుత్ర సంవృత్తో వాంఛితో మే మనోరథః. 25

యద్భయాచ్చవయం లంకాం
త్యక్త్వా యాతా రసాతలమ్,
తద్గతం నో మహాబాహో
మహద్విష్ణుకృతం భయమ్. 26

అస్మాభిః పూర్వముషితా లంకేయం ధనదేన తే,
భ్రాత్రాక్రాంతామిదానీం త్వం ప్రత్యానేతుమిహార్హసి. 27

సామ్నా వాథ బలేనాపి రాజ్ఞాం బంధుః కుతః సుహృత్,
ఇత్యుక్తో రావణః ప్రాహ నార్హస్యేవం ప్రభాషితుమ్. 28

విత్తేశో గురురస్మాకమేవం శ్రుత్వా తమబ్రవీత్,
ప్రహస్తః ప్రశ్రితం వాక్యం రావణం దశకంధరమ్. 29

శృణు రావణ యత్నేన నైవం త్వం వక్తుమర్హసి,
నాధీతా రాజధర్మాస్తే నీతిశాస్త్రం తథైవ చ. 30

శూరాణాం న హి సౌభ్రాత్రం శృణు మే వదతః ప్రభో
కశ్యపస్య సుతా దేవా రాక్షసాశ్చ మహాబలాః. 31

వంక చూచి, ''అట్లే యగు'' నని కుంభకర్ణునికి వరమిచ్చెను. సరస్వతి వెంటనే కుంభకర్ణునినుండి వెలువడి దివమునకు పోయెను (22). దుష్టాత్ముడగు కుంభకర్ణుడు అతి దుఃఖితుడై ఇట్లు చింతించెను - ''నేను కోరకున్నను ఈ మాట నా నోట ఎటుల వెలువడినది! హతవిధీ!'' (23).

సుమాలి తన మనుమలు వరములు పొందిరని తెలిసి, నిర్భయుడై ప్రహస్తాది రాక్షసులతో పాతాళము నుండి బయలుదేరివచ్చెను (24). అతడు రావణుని అక్కున చేర్చుకొని ఈ మాట చెప్పెను - ''నా భాగ్యవశమున నాయనా! నా మనోరథము నెరవేరినది (25). ఎవరి భయముచేత మేము లంకానగరము వదలి, పాతాళమునకు పోయితిమో, ఓ మహాబాహూ! నేటికి మహావిష్ణువు వలన ఆ గొప్పభయము తొలగిపోయినది (26).

''మా చేత అనుభవించబడిన ఆ లంకానగరము నేడు నీ సోదరులు ధనదునిచే ఆక్రమించబడినది. దీనిని మరల నీవు తిరిగి స్వాధీనము చేసికొనవలయును. ఇది సామముచేతగాని, బలిమిచేతగాని చేయనగును. రాజులగు వారికి బంధువని ఏమున్నది, స్నేహితుడని ఏమున్నది?'' ఇట్లనగా విని రావణుడు ఇట్లనెను - ''మీరిటుల మాటలాడ తగదు. విత్తేశుడు మాకు అగ్రజాడు''. ఇది విని ప్రహస్తుడు వినయపూర్వకముగా యిట్లు చెప్పెను (27-29).

''రావణా! వినుము! సావధానుడవు కమ్ము! నీవిటుల మాట్లాడరాదు! నీవు రాజధర్మములు నీతి శాస్త్రములు నేర్వలేదు (30). శూరులు వీరులు అగు వారిలో సోదరభావముండదు. ఈ విషయమున మేము నివేదించెడిది వినుము. సమర్థుడా! కశ్యపమహర్షి సంతాన మగు దేవతలు రాక్షసులు గొప్ప శూరులు, వీరులు (31). వారు

పరస్పరమయుధ్యంత త్యక్త్వా సౌహృదమాయుధైః,
నైవేదానీంతనం రాజన్ వైరం దేవైరనుష్ఠితమ్. 32

బంధుత్వమును విడిచి పరస్పరము అస్త్ర శస్త్రములతో పోరాటములు సాగించిరి. రాజా! దేవతలతోడి రాక్షస వైరము ఈనాటిది కాదు. (అనాదిగా సాగివచ్చుచున్నది)'' (32).

ప్రహస్తస్య వచః శ్రుత్వా దశగ్రీవో దురాత్మనః,
తథేతి క్రోధతామ్రాక్షః త్రికూటాచలమన్వగాత్. 33

దూతం ప్రహస్తం సంప్రేష్య నిష్కాస్య ధనదేశ్వరమ్,
లంకామాక్రమ్య సచివై రాక్షసైః సుఖమాస్థితః. 34

ధనదః పితృవాక్యేన త్యక్త్వా లంకాం మహాయశాః,
గత్వా కైలాసశిఖరం తపసాతోషయచ్ఛివమ్. 35

తేన సఖ్యమనుప్రాప్య తేనైవ పరిపాలితః,
అలకాం నగరీం తత్ర నిర్మమే విశ్వకర్మణా. 36

దిక్పాలత్వం చకారాత్ర శివేన పరిపాలితః,
రావణో రాక్షసైః సార్ధమభిషిక్తః సహానుజైః. 37

రాజ్యం చకారాసురాణాం త్రిలోకీం బాధయన్ ఖలః,
భగినీం కాలఖంజాయ దదౌ వికటరూపిణీమ్. 38

విద్యుజ్జిహ్వాయ నామ్నాసౌ మహామాయీ నిశాచరః,
తతో మయో విశ్వకర్మా రాక్షసానాం దితేః సుతః. 39

సుతాం మందోదరీం నామ్నా దదౌ లోకైకసుందరీమ్,
రావణాయ పునః శక్తిమమోఘాం ప్రీతమానసః. 40

వైరోచనస్య దౌహిత్రీం వృత్రజ్వాలేతి విశ్రుతామ్,
స్వయందత్తాముదవహత్కుంభకర్ణాయ రావణః. 41

గంధర్వరాజస్య సుతాం శైలూషస్య మహాత్మనః,
విభీషణస్య భార్యార్థే ధర్మజ్ఞాం సముదావహత్. 42

దురాత్ముడగు దశగ్రీవుడు ప్రహస్తుని మాటలు విని 'అట్లే' యని క్రోధ సంరక్తనేత్రుడై త్రికూటపర్వతమునకు పోయెను (33). దూతగా ప్రహస్తుని పంపి, కుబేరుని వెడలగొట్టి లంకను ఆక్రమించి సచివులతో, రాక్షసులతో సుఖముగా నుండసాగెను (34). కుబేరుడు తండ్రి మాటను అనుసరించి, యశస్వియగు నాతడు, లంక వదలిపెట్టి కైలాసశిఖరమునకు పోయి, తపస్సుచేత శివుని సంతోషింపచేసెను (35). అతని స్నేహము పొంది, అతనిచే రక్షితుడై అక్కడ విశ్వకర్మచే అలకానగరి నిర్మింపచేసికొనెను (36). శివపరిపాలితుడై అతడు దిక్పాలకుడయ్యెను. రావణుడు రాక్షసులకందరిచే అభిషిక్తుడై, సోదరులందరతో కూడి రాజ్యము చేసెను. ఖలుడై మూడు లోకములను బాధించుచు చెల్లెలిని వికటరూపిణి యగు శూర్పణఖను, కాలఖంజవంశమున బుట్టిన మహామాయా విద్యావిశారదుడు విద్యుజ్జిహ్వునకు యిచ్చి పెండ్లి చేసెను. అంతట దితి పుత్రుడు, రాక్షసులకు విశ్వకర్మయగు మయుడు (37-39), తన కుమార్తె లోకైక సుందరియగు మండోదరిని రావణుని కిచ్చెను. ప్రీత మనస్కుడై అమోఘమగు శక్తిని కూడ యిచ్చెను (40). విరోచననందనుడగు బలిచక్రవర్తి మనుమరాలు 'వృత్రజ్వాల' పేరు కలిగిన ఆమెను స్వయముగా ఆనందముతో కుంభకర్ణునకు రావణుడు వివాహము చేసెను (41). శైలూషుడను మహాత్ముడగు గంధర్వరాజు కుమార్తెను ధర్మజ్ఞురాలిని విభీషణునకిచ్చెను (42). ఆమె

సరమాం నామ సుభగాం సర్వలక్షణసంయుతామ్,
తతో మందోదరీ పుత్రం మేఘనాదమజీజనత్. 43

జాతమాత్రస్తు యో నాదం మేఘవత్ప్రముమోచ హ,
తతః సర్వేఽబ్రువన్మేఘనాదోఽయమితి చాసకృత్. 44

సరమయను పేరుగల శుభలక్షణ! అంతట మండోదరి మేఘనాదుని గనెను (43). పుట్టుకతోడనే అతడు మేఘమువలె నాదము చేసెను. అందువలన అందరు అతని మేఘనాదుడని పిలిచిరి (44).

కుంభకర్ణస్తతః ప్రాహ నిద్రా మాం బాధతే ప్రభో,
తతశ్చ కారయామాస గుహాం దీర్ఘాం సువిస్తరామ్. 45

తత్ర సుష్వాప మూఢాత్మా కుంభకర్ణో విఘూర్ణితః,
నిద్రితే కుంభకర్ణే తు రావణో లోకరావణః. 46

బ్రాహ్మణాన్ ఋషిముఖ్యాంశ్చ దేవదానవకిన్నరాన్,
దేవశ్రియో మనుష్యాంశ్చ నిజఘ్నే సమహోరగాన్. 47

కుంభకర్ణుడు 'ప్రభూ! నన్ను నిద్ర బాధించు చున్నది' అని చెప్పగా, అతని కొరకై రావణుడు విశాల మైనది, పొడవైనది యగు గుహ నిర్మింపచేసెను (45). అందు మూర్ఖుడగు కుంభకర్ణుడు గుఱ్ఱుపెట్టి నిద్రించెను. కుంభకర్ణుడు నిద్రించగా, రావణుడు లోకరావణుడై బ్రాహ్మణులను ఋషిముఖ్యులను దేవదానవ కిన్నరులను, వారి ఆశ్రితులను, మానవులను, నాగులను వేధించెను (46-47).

ధనదోఽపి తతః శ్రుత్వా రావణస్యాక్రమం ప్రభుః,
అధర్మం మా కురుష్వేతి దూతవాక్యైర్న్యవారయత్. 48

తతః క్రుద్ధో దశగ్రీవో జగామ ధనదాలయమ్,
వినిర్జిత్య ధనాధ్యక్షం జహారోత్తమపుష్పకమ్. 49

తతో యమం చ వరుణం నిర్జిత్య సమరేఽసురః,
స్వర్గలోకమగాత్తూర్ణం దేవరాజజిఘాంసయా. 50

తతోఽభవన్మహద్యుద్ధమింద్రేణ సహ దైవతైః,
తతో రావణమభ్యేత్య బబంధ త్రిదశేశ్వరః. 51

తచ్ఛ్రుత్వా సహసాగత్య మేఘనాదః ప్రతాపవాన్,
కృత్వా ఘోరం మహద్యుద్ధం జిత్వా త్రిదశపుంగవాన్. 52

ఇంద్రం గృహీత్వా బద్ధ్వాసౌ
మేఘనాదో మహాబలః,
మోచయిత్వా తు పితరం
గృహీత్వేంద్రం యయౌ పురమ్. 53

ప్రభువగు కుబేరుడు ఈ వార్త విని రావణుని అక్రమములు తెలిసి దూతద్వారా ''అధర్మము చేయవలదు'' అనుచు వారించెను (48). అంతట క్రుద్ధుడై రావణుడు అలకాపురి కేగి, కుబేరుని జయించి ఉత్తమమగు పుష్పకమును లాగికొనెను (48-49). అంతట యముని, వరుణుని, రణమున జయించి, ఇంద్రుని హింసించుటకు వేగమే స్వర్గముపైకి దాడి వెడలెను (50). ఇంద్రునితో దేవతలతో అక్కడ చాల ఘోరమగు యుద్ధము జరిగెను. అందు దేవేంద్రుడు రావణుని పట్టి బంధించెను (51). ఈ వార్త తెలిసి ప్రతాపవంతుడగు మేఘనాదుడు వచ్చి, ఘోరమగు గొప్పయుద్ధముచేసి దేవతల గెలిచి, ఇంద్రుని వంచి, బంధించి మహాబలుడగు ఆ మేఘనాదుడు తండ్రిని విడిపించి, ఇంద్రుని ఖైదీగా లంకానగరము చేర్చెను (52-53). అంతట ఈ వార్త తెలిసి బ్రహ్మ వెడలి,

బ్రహ్మా తు మోచయామాస దేవేంద్రం మేఘనాదతః।
దత్త్వా వరాన్బహూంస్తస్మై బ్రహ్మా స్వభవనం యయౌ. 54

మేఘనాదుని బంధమునుండి ఇంద్రుని విడిపించెను. అతనికి వరము లెన్నింటినో యిచ్చి బ్రహ్మ తన లోకమునకు వెళ్లెను (54).

రావణో విజయీ లోకాన్సర్వాన్ జిత్వా క్రమేణ తు।
కైలాసం తోలయామాస బాహుభిః పరిఘోపమైః. 55

''రావణుడు విజయుడై క్రమముగా లోకము లన్నియు జయించి, పరిఘలవంటి చేతులతో కైలాసగిరి కదల్చెను (55).

తత్ర నందీశ్వరేణైవం శప్తోఽయం రాక్షసేశ్వరః।
వానరైర్మానుషైశ్చైవ నాశం గచ్ఛేతి కోపినా. 56

అంతట నందీశ్వరుడు ఆగ్రహించి రాక్షసరాజును 'నిన్ను మానవులు వానరులు నాశము చేయుదురు' అని శపించెను (56). ఆ శాపమును లెక్కించక రావణుడు కార్తవీర్యార్జునుని నగరమునకు పోయెను. అచట యుద్ధమున బందీ అయిన రావణుని పులస్త్యుడు విడిపించెను (57).

శప్తోఽప్యగణయన్ వాక్యం యయౌ హైహయపత్తనమ్
తేన బద్ధో దశగ్రీవః పులస్త్యేన విమోచితః. 57

తతోఽతిబలమాసాద్య జిఘాంసుర్హరిపుంగవమ్।
ధృతస్తేనైవ కక్షేణ వాలినా దశకంధరః. 58

''అటుపిమ్మట అతడు అతిబలము పొంది, వానర పుంగవుడగు వాలిని హింసించుటకు పోయెను. కాని అతడు రావణుని ఒక చంక నిడుకొని (58), నాల్గు సముద్రములు త్రిప్పి విడిచిపెట్టెను. అంతట అతడు వాలితో స్నేహము చేసికొనెను (59).

భ్రామయిత్వా తు చతురః సముద్రాన్ రావణం హరిః।
విసర్జయామాస తతస్తేన సఖ్యం చకార సః. 59

రావణః పరమప్రీత ఏవం లోకాన్మహాబలః।
చకార స్వవశే రామ బుభుజే స్వయమేవ తాన్. 60

''రామా! రావణుడు ఇట్లు సమస్త లోకములు తన వశము చేసికొని స్వయముగా ఆనందముగా వానిని అనుభవించసాగెను (60). రాజేంద్రా! ఇంద్రజిత్సహాయుడైన దశాననుని ప్రభావము అట్టిది. యుద్ధమున నీ క రావణుడు హతుడయ్యెను. మహాత్ముడగు లక్ష్మణునిచే ఇంద్రజిత్తు నిహతుడయ్యెను. పర్వత సన్నిభుడగు కుంభకర్ణుడు నీచే యీల్గెను (62).

ఏవం ప్రభావో రాజేంద్ర దశగ్రీవః సహేంద్రజిత్।
త్వయా వినిహతః సంఖ్యే రావణో లోకరావణః. 61

మేఘనాదశ్చ నిహతో లక్ష్మణేన మహాత్మనా।
కుంభకర్ణశ్చ నిహతస్త్వయా పర్వతసన్నిభః. 62

భవాన్నారాయణః సాక్షాజ్జగతామాదికృద్విభుః।
త్వత్స్వరూపమిదం సర్వం జగత్స్థావరజంగమమ్. 63

త్వన్నాభికమలోత్పన్నో బ్రహ్మా లోకపితామహః।
అగ్నిస్తే ముఖతో జాతో వాచా సహ రఘూత్తమ. 64

''నీవు సాక్షాత్తుగా జగత్తునకు ఆదికర్తవు, విభుడవు అగు నారాయణుడవు. స్థావర జంగమాత్మకమగు ఈ సకల ప్రపంచము నీ రూపమే. నీ నాభికమలమునుండి లోక పితామహుడు బ్రహ్మ జనించెను. నీ వదనమునుండి అగ్ని వాక్కుతో సహా వెలువడెను (64). రఘూత్తమా! బాహువుల

బాహుభ్యాం లోకపాలౌఘా
శ్చక్షుర్భ్యాం చంద్రభాస్కరౌ
దిశశ్చ విదిశశ్చైవ
కర్ణాభ్యాం తే సముత్థితాః. 65

ఘ్రాణాత్ప్రాణః సముత్పన్నశ్చాశ్వినౌ దేవసత్తమౌ,
జంఘాజానూరుజఘనాద్భువర్లోకాదయోఽభవన్. 66

కుక్షిదేశాత్సముత్పన్నాశ్చత్వారః సాగరా హరే,
స్తనాభ్యామింద్రవరుణౌ వాలఖిల్యాశ్చ రేతసః. 67

మేఢ్రాద్యమో గుదాన్మృత్యుర్మన్యోః రుద్రస్త్రిలోచనః,
అస్థిభ్యః పర్వతా జాతాః కేశేభ్యో మేఘసంహతిః. 68

ఓషధ్యస్తవ రోమభ్యో నఖేభ్యశ్చ ఖరాదయః,
త్వం విశ్వరూపః పురుషో మాయాశక్తిసమన్వితః. 69

నానారూప ఇవాభాసి గుణవ్యతికరే సతి,
త్వామాశ్రిత్యైవ విబుధాః పిబంత్యమృతమధ్వరే. 70

త్వయా సృష్టమిదం సర్వం విశ్వం స్థావరజంగమమ్,
త్వామాశ్రిత్యైవ జీవంతి సర్వే స్థావరజంగమాః. 71

త్వద్యుక్తమఖిలం వస్తు వ్యవహారేఽపి రాఘవ,
క్షీరమధ్యగతం సర్పిర్యథా వ్యాప్యాఖిలం పయః. 72

త్వద్భాసా భాసతేఽర్కాది న త్వం తేనావభాససే,
సర్వగం నిత్యమేకం త్వాం జ్ఞానచక్షుర్విలోకయేత్. 73

నాజ్ఞానచక్షుస్త్వాం పశ్యేదంధదృగ్భాస్కరం యథా,
యోగినస్త్వాం విచిన్వంతి స్వదేహే పరమేశ్వరమ్. 74

నుండి లోకపాలక సమూహము, చక్షువులనుండి సూర్య చంద్రులు చెవులనుండి దిశలు విదిశలు ఉద్భవించినవి (65). నాసికనుండి ప్రాణము, దేవసత్తములగు అశ్వినులు వెలువడిరి. జంఘ, జాను, ఊరు, జఘనాదులనుండి భువర్లోకాదులు అవిర్భవించినవి (66).

కుక్షినుండి, శ్రీహరీ! చతుస్సాగరములు పుట్టినవి. స్తనద్వయమునుండి ఇంద్ర వరుణులు, రేతస్సునుండి వాలఖిల్యులు జన్మించిరి (67). శిశ్నమునుండి యముడు, గుదమునుండి మృత్యువు, క్రోధమునుండి త్రినేత్రుడు, అస్థులనుండి పర్వతములు, కేశములనుండి మేఘములు, రోమముల నుండి ఓషధులు, నఖములనుండి గార్దభములు వెలువడినవి. మాయాశక్తితో కూడి, నీవే విశ్వరూపివై పరమపురుషుడవై వెలసితివి (68-69). ప్రకృతి గుణములతో కూడినపుడు నీవు నానారూపముల భాసింతువు. నీ ఆశ్రయముతోనే దేవతలు యజ్ఞములలో అమృతపానము చేయుదురు. (70). స్థావర జంగమ జగత్తును నీవే సృష్టించితివి. సమస్త చరాచర ప్రాణులు నీ ఆశ్రయమునందే జీవించును (71). రాఘవా! పాల యందు అంతట వ్యాపించియుండు నేతివలె, వ్యవహార కాలమున కూడ సమస్తజగత్తు నీచేత వ్యాపించియున్నది (72). సూర్య చంద్రాదులు నీ ప్రకాశముతో ప్రకాశించెదరు. కాని నీవు వారిచే ప్రకాశితము కావు. నీవు సర్వవ్యాపివి, నిత్యుడవు. అద్వితీయుడవు. జ్ఞానదృష్టి పొందినవాడే నిన్ను తెలియగలడు (73). గ్రుడ్డివాడు సూర్యుని చూడలేనట్లు జ్ఞానచక్షువులు లేనివాడు ఎవడును నీ దర్శనము పొందలేడు. యోగులు అనాత్మ పదార్థమును ఖండించునట్టి ఉపనిషత్‌వాక్యములద్వారా అహర్నిశలు పరమాత్మవగు నిన్ను, తమ శరీరములలో వెదకుచుందురు.

అతస్నిరసనముఖైర్వేదశ్శైరహర్నిశమ్.
త్వత్పాదభక్తిలేశేన గృహీతా యది యోగినః. 75

విదిన్వంతో హి పశ్యంతి చిన్మాత్రం త్వాం న చాన్యథా.
మయా ప్రలపితం కించిత్సర్వజ్ఞస్య తవాగ్రతః.
క్షంతుమర్హసి దేవేశ తవానుగ్రహభాగహమ్. 76

దిగ్దేశకాలపరిహీనమనన్యమేకం
చిన్మాత్రమక్షరమజం చలనాదిహీనమ్.
సర్వజ్ఞమీశ్వరమనంతగుణం వ్యుదస్త-
మాయం భజే రఘుపతిం భజతామభిన్నమ్. 77

వారికి నీపై, నీదు చరణములయందు భక్తి లవలేశము కలిగినను దాని ప్రభావముచేత వెదకి నిన్ను కనుగొనగలుగుదురు. వేరొక్క మార్గమును లేదు. నేను సర్వజ్ఞుడవగు నీముందు ఏదియో ప్రలపించితిని. నన్ను మన్నింపుము. దేవేశా! నీ కృపకు పాత్రుడను (74-76).
దిశలు, దేశములు, కాలములకు అతీతుడవు, అనన్యుడవు, నిర్వికల్పుడవు, చిన్మాత్రుడవు, అవ్యయుడవు, అజుడవు, చలనాది క్రియాశూన్యుడవు, సర్వజ్ఞుడవు, సర్వేశ్వరుడవు, అనంతగుణ సంపన్నుడవు, మాయాప్రభావ దూరుడవు, భక్త జనులనుండి అభిన్నుడ వగు ఓ రఘుపతీ! నిన్ను సర్వదా భజింతును (77).

ఇది శ్రీమదధ్యాత్మరామాయణాంతర్గత ఉమామహేశ్వరసంవాదములో ఉత్తరకాండ ద్వితీయ సర్గము ॥2॥

---- ★★★★ ----

ఓమ్

# తృతీయ సర్గము

## వాలి సుగ్రీవ చరితము - రావణ సనత్కుమార సంవాదము

శ్రీరామ ఉవాచ

వాలిసుగ్రీవయోర్జన్మ శ్రోతుమిచ్ఛామి తత్త్వతః,
రవీంద్రౌ వానరాకారౌ జజ్ఞాత ఇతి నః శ్రుతమ్. 1

అగస్త్య ఉవాచ

మేరోః స్వర్ణమయస్యాద్రేర్మధ్యశృంగే మణిప్రభే,
తస్మిన్సభాస్తి విస్తీర్ణా బ్రహ్మణః శతయోజనా. 2

తస్యాం చతుర్ముఖః సాక్షాత్కదాచిద్యోగమాస్థితః,
నేత్రాభ్యాం పతితం దివ్యమానందసలిలం బహు. 3

తద్గృహీత్వా కరే బ్రహ్మా ధ్యాత్వా కించిత్తదత్యజత్,
భూమౌ పతితమాత్రేణ తస్మాజ్జాతో మహాకపిః. 4

తమాహ ద్రుహిణో వత్స కించిత్కాలం వసాత్ర మే,
సమీపే సర్వశోభాఢ్యే తతః శ్రేయో భవిష్యతి. 5

ఇత్యుక్తో న్యవసత్తత్ర బ్రహ్మణా వానరోత్తమః,
ఏవం బహుతిథే కాలే గతే ఋక్షాధిపః సుధీః. 6

తదాచిత్పర్యటన్నద్రౌ ఫలమూలార్థముద్యతః,
అపశ్యద్దివ్యసలిలాం వాపీం మణిశిలాన్వితామ్. 7

పానీయం పాతుమాగచ్ఛత్తత్రచ్ఛాయామయం కపిమ్,
దృష్ట్వా ప్రతికపిం మత్వా నిపపాత జలాంతరే. 8

తత్రాదృష్ట్వా హరిం శీఘ్రం పునరుత్ప్లుత్య వానరః,
అపశ్యత్సుందరీం రామామాత్మానం విస్మయం గతః. 9

తతః సురేశో దేవేశం పూజయిత్వా చతుర్ముఖమ్,
గచ్ఛన్మధ్యాహ్నసమయే-దృష్ట్వా నారీం మనోరమామ్. 10

శ్రీరాముడిట్లు పలికెను - "మునీశ్వరా! నేను వాలి సుగ్రీవుల జన్మ గురించి యథాతథముగ వినగోరుచున్నాను. సూర్య దేవేంద్రులు వానరాకారులై జన్మించిరని విందుము" (1).

అగస్త్యుడిట్లు చెప్పెను - "స్వర్ణమయమగు మేరుపర్వతము మణిప్రభలతో వెలుగు శృంగముల మధ్యలో నూరుయోజనముల వైశాల్యముతో బ్రహ్మసభ ఉన్నది (2). అందు చతుర్ముఖబ్రహ్మ ఒకనాడు ధ్యానమున ఉండెను. అతని నేత్రములనుండి ఆనందాశ్రువులు జారిపడెను (3). వాటిని చేతియందు తీసికొని, బ్రహ్మ ధ్యానించి నేలను వదలెను. అవి భూమిపై పడినవెంటనే వానినుండి ఒక మహాకపి జన్మించెను (4). అతనితో బ్రహ్మ యిట్లనెను - "వత్సా! కొంతకాలము ఇక్కడ సమీపముననే శుభప్రదమగు స్థలమున నివసింపుము. దాన నీకు శుభము కలుగును" (5). బ్రహ్మచేత అట్లు చెప్పబడి వానరుడు కొంతకాలము అచట నివసించెను. ఇట్లు చాలకాలము గడువగా, బుద్ధిశాలియగు ఆ ఋక్షరాజు ఒకసారి పర్యటించుచు, ఫలమూలములకై వెదకుచు, మణిశిలలతో నిర్మితమై, దివ్యజలపూరితమగు దిగుడుబావిని చూచెను (7). నీరు త్రావుటకు అచటికి చేరిన అతడు, నీటిలో తన ప్రతిబింబము చూచి ప్రతిద్వంద్వి యని భావించి, నీటిలో దూకెను (8). అచట ఏ వానరుడును లేకుండుట గమనించి, బయటికి దుమికి, తనను తాను చూచికొని అందమైన సుందరిగా మారుటకు ఆశ్చర్యపడెను (9). ఆ సమయమున దేవేంద్రుడు బ్రహ్మను పూజించి మధ్యాహ్న సమయమందు తిరిగి పోవుచు, ఈ నారీమణిని మనోరమను గాంచెను (10). అతడా పరమ సౌందర్యరాశిని చూచి,

కందర్పశరవిద్ధాంగస్సృష్టవాన్ వీర్యముత్తమమ్,
తామప్రాప్యైవ తద్బీజం వాలదేశేఽపతద్భువి. 11

వాలీ సమభవత్తత్ర శక్రతుల్యపరాక్రమః,
తస్య దత్త్వా సురేశానః స్వర్ణమాలాం దివం గతః. 12

భానురప్యాగతస్తత్ర తదానీమేవ భామినీమ్,
దృష్ట్వా కామవశో భూత్వా గ్రీవాదేశేఽసృజన్మహత్.
13

బీజం తస్యాస్తతః సద్యో మహాకాయోఽభవద్ధరిః.

తస్య దత్త్వా హనూమంతం సహాయార్థం గతో రవిః. 14

పుత్రద్వయం సమాదాయ గత్వా సా నిద్రితా క్వచిత్,
ప్రభాతేఽపశ్యదాత్మానం పూర్వవద్వానరాకృతిమ్. 15

ఫలమూలాదిభిః సార్ధం పుత్రాభ్యాం సహితః కపిః,
నత్వా చతుర్ముఖస్యాగ్రే ఋక్షరాజః స్థితః సుధీః. 16

తతోఽబ్రవీత్సమాశ్వాస్య బహుశః కపికుంజరమ్,
తత్రైకం దేవతాదూతమాహూయామరసన్నిభమ్. 17

గచ్ఛ దూత మయాదిష్టో గృహీత్వా వానరోత్తమమ్,
కిష్కింధాం దివ్యనగరీం నిర్మితాం విశ్వకర్మణా. 18

సర్వసౌభాగ్యవలితాం దేవైరపి దురాసదామ్,
తస్యాం సింహాసనే వీరం రాజానమభిషేచయ. 19

సప్తద్వీపగతా యే యే వానరాః సంతి దుర్జయాః,
సర్వే తే ఋక్షరాజస్య భవిష్యంతి వశానుగాః. 20

యదా నారాయణః సాక్షాద్రామో భూత్వా సనాతనః,
భూభారాసురనాశాయ సంభవిష్యతి భూతలే. 21

తదా సర్వే సహాయార్థే తస్య గచ్ఛంతు వానరాః,
ఇత్యుక్తో బ్రహ్మణా దూతో దేవానాం స మహామతిః.
22

యథాజ్ఞప్తస్తథా చక్రే బ్రహ్మణా తం హరీశ్వరమ్,
దేవదూతస్తతో గత్వా బ్రహ్మణే తన్న్యవేదయత్. 23

మన్మథ పీడితుడయ్యెను. అతడు తన వీర్యమును వదలిపెట్టగా అది ఆ స్త్రీని చేరక ఆమె కేశములందుపడి నేల జారిపడెను (11). అందుండి ఇంద్రతుల్య పరాక్రముడగు వాలి ఆవిర్భవించెను. అంతట సురేశ్వరుడు అతనికి కాంచనమాలనిచ్చి స్వర్గము నకు వెడలెను (12). సూర్యుడు కూడా అటుగావచ్చి ఆదే సుందరిని గాంచి, కామవశుడై ఆమె గ్రీవాభాగమున తన ఉత్తమమగు వీర్యమును విడువగా దానినుండి మహా కాయుడగు వానరుడు ఆవిర్భవించెను. అతనికి హనుమంతుని సహాయకుడుగా నిచ్చి సూర్యుడు వెడలి పోయెను (13-14).

ఇద్దరు పుత్రులను ఆమె తీసికొని ఎచటనో నిద్రించెను. ఉదయముననే మేల్కాంచి తనను తాను పూర్వమువలె వానరుడగుట చూచెను (15). ఫల మూలాదులు, పుత్రులను వెంటనిడుకొని, ధీమంతుడగు ఋక్షరాజు బ్రహ్మముందు నిలువబడెను (16). కపికుంజరుని వివిధములుగా ఆశ్వాసించి అమర తుల్యుడైన ఒక దేవదూతను రావించి, ఇట్లనెను (17) - ''దూతా! నీవు ఈ వానరోత్తములను నా ఆజ్ఞగా తీసికొని పొమ్ము! కిష్కింధ యందు విశ్వకర్మ నిర్మితమగు దివ్యనగరము కలదు (18). సర్వసౌభాగ్య సంపన్నము, దేవతలకు కూడ జయింపరానిది అగు అక్కడ వీనిని రాజుగా అభిషేకింపుము (19). సప్త ద్వీపములలో ఎచ్చటెచ్చట వానరులు నివసింతురో, వారందరు ఇక ఋక్షరాజునకు అనుయాయులు, వశవర్తులు అగుదురుగాక! (20). ఎపుడు నారాయణుడు సనాతనుడు, రామునిగా భూభార హరణార్థము అవతరించునో (21), అపుడు అతని సాయమునకై వారు అందరు పోవుదురుగాక!'' ఇట్లు చెప్పబడిన మహామతియగు దేవదూత బ్రహ్మ చెప్పినట్లే ఆ వానరవీరుని అభిషేకించెను. తరువాత మరలివెళ్లి దేవదూత బ్రహ్మకు ఈ విషయము నివేదించెను (22-23).

తదాది వానరాణాం సా కిష్కింధాఽభూన్నృపాశ్రయః. 24

సర్వేశ్వరస్త్వమేవాసీరిదానీం బ్రహ్మణార్థితః,
భూమేర్భారో హృతః కృత్స్నస్త్వయా లీలానృదేహినా.
సర్వభూతాంతరస్థస్య నిత్యముక్తచిదాత్మనః. 25

అఖండానంతరూపస్య కియానేష పరాక్రమః,
తథాపి వర్ణ్యతే సద్భిర్లీలామానుషరూపిణః. 26

యశస్తే సర్వలోకానాం పాపహత్యై సుఖాయ చ.
య ఇదం కీర్తయేన్మర్త్యో వాలిసుగ్రీవయోర్మహత్. 27

జన్మ త్వదాశ్రయత్వాత్స ముచ్యతే సర్వపాతకైః. 28

అథాన్యాం సంప్రవక్ష్యామి కథాం రామ త్వదాశ్రయామ్
సీతా హృతా యదర్థం సా రావణేన దురాత్మనా. 29

పురా కృతయుగే రామ ప్రజాపతిసుతం విభుమ్.
సనత్కుమారమేకాంతే సమాసీనం దశాననః,
వినయావనతో భూత్వా హ్యభివాద్యేదమబ్రవీత్. 30

కో హ్యస్మిన్ప్రవరో లోకే దేవానాం బలవత్తరః,
దేవాశ్చ యం సమాశ్రిత్య యుద్ధే శత్రుం జయంతి హి. 31

కం యజంతి ద్విజా నిత్యంకం ధ్యాయంతి చ యోగినః,
ఏతన్మే శంస భగవన్ ప్రశ్నం ప్రశ్నవిదాంవర. 32

జ్ఞాత్వా తస్య హృదిస్థం యత్తదశేషేణ యోగదృక్,
దశాననమువాచేదం శృణు వక్ష్యామి పుత్రక. 33

భర్తా యో జగతాం నిత్యం
యస్య జన్మాదికం న హి.
సురాసురైర్నుతో నిత్యం
హరిర్నారాయణోఽవ్యయః. 34

అప్పటినుండి, ఓ రాజా! కిష్కింధ వానరులకు రాజధాని ఆయెను. స్వామీ! నీవే అందరకు నియామకుడవు. బ్రహ్మచేత ప్రార్థితుడవై భూభారమును హరించితివి. ఇది లీలామానుషదేహమున నీచే చేయబడినది. స్వామీ! సర్వభూతాంతరస్థుడవైన నీకు, నిత్యముక్తుడవు చిదాత్మకుడవగు నీకు (25), అఖండ అనంతరూపుడవగు నీకు, ఇదియొక గొప్ప పరాక్రమమగునా! అయినను లీలామానుషరూపుడవగు నీ యశస్సును సత్పురుషులు సర్వలోకముల పాపనిర్మూలనమునకు, సుఖములు అనుభవించుటకు వర్ణించుచుందురు. ఎవడు వాలి సుగ్రీవుల గొప్పదగు జన్మగురించి కీర్తించెదరో, ప్రస్తావించెదరో, నీ కథకు సంబంధించినదగుటచే వారు సర్వపాపములనుండి ముక్తి పొందుదురు (27-28). నీకు సంబంధించినది, మరొకగాథ, దేనికొరకై దురాత్ముడగు రావణుడు సీతను హరించెనో అది వినిపించెదను (29).

ఒకప్పుడు కృతయుగమున ప్రజాపతి సుతుడు, విభుడు అగు సనత్కుమారుడు ఏకాంతమున సమాసీనుడై యుండగా, రావణుడు వినయముతో శిరస్సు (లు) వంచి నమస్కరించి ఇట్లడిగెను (30). '' ఎవడు ప్రస్తుతము ఈ లోకములో దేవతలలో బలవంతుడు? దేవతలుకూడా ఎవరిని ఆశ్రయించి యుద్ధములలో జయము సంపాదించుచుందురు?(31). ద్విజులు ఎవరిని యజింతురు? యోగులు ఎవరినిగూర్చి ధ్యానింతురు? ప్రశ్నలను తెలియుటలో శ్రేష్ఠుడా! ఈ ప్రశ్నకు నాకు సమాధానమిమ్ము! (32)'' యోగదృష్టితో అశేషముగా హృదయములో ఈ ప్రశ్న గురించి యోచించి దశాననునితో అతడిట్లు చెప్పెను ''పుత్రకా! వినుము! చెప్పెదను (33). జగత్తున కంతయు ఎవ్వాడు భర్త యగునో, ఎవ్వానికి జన్మాదికము లేవో, ఎవ్వడు సురాసురులందరిచే స్తుతించబడునో అతడు అవ్యయుడగు హరి నారాయణుడు (34). ఎవ్వాని

యన్నాభిపంకజాజ్జాతో బ్రహ్మా విశ్వసృజాం పతిః,
సృష్టం యేనైవ సకలం జగత్స్థావరజంగమమ్. 35

తం సమాశ్రిత్య విబుధా జయంతి సమరే రిపూన్,
యోగినో ధ్యానయోగేన తమేవానుజపంతి హి. 36

మహర్షేర్వచనం శ్రుత్వా ప్రత్యువాచ దశాననః,
దైత్యదానవరక్షాంసి విష్ణునా నిహతాని చ. 37

కాం వా గతిం ప్రపద్యంతే ప్రేత్య తే మునిపుంగవ,
తమువాచ మునిశ్రేష్ఠో రావణం రాక్షసాధిపమ్. 38

దైవతైర్నిహతా నిత్యం గత్వా స్వర్గమనుత్తమమ్,
భోగక్షయే పునస్తస్మాద్భ్రష్టా భూమౌ భవంతి తే. 39

పూర్వార్జితైః పుణ్యపాపైర్మ్రియంతే చోద్భవంతి చ,
విష్ణునా యే హతాస్తే తు ప్రాప్నువంతి హరేర్గతిమ్. 40

శ్రుత్వా మునిముఖాత్సర్వం రావణో హృష్టమానసః,
యోత్స్యేఽహం హరిణా సార్ధమితి చింతాపరోఽభవత్
41

మనస్స్థితం పరిజ్ఞాయ రావణస్య మహామునిః,
ఉవాచ వత్స తేఽభీష్టం భవిష్యతి న సంశయః. 42

కంచిత్కాలం ప్రతీక్షస్వ సుఖీ భవ దశానన,
ఏవముక్త్వా మహాబాహో మునిః పునరువాచ తమ్. 43

తస్య స్వరూపం వక్ష్యామి హ్యరూపస్యాపి మాయినః,
స్థావరేషు చ సర్వేషు నదేషు చ నదీషు చ. 44

ఓంకారశ్చైవ సత్యం చ సావిత్రీ పృథివీ చ సః,
సమస్తజగదాధారః శేషరూపధరో హి సః. 45

సర్వే దేవాః సముద్రాశ్చ కాలః సూర్యశ్చ చంద్రమాః,
సూర్యోదయో దివారాత్రీ యమశ్చైవ తథానిలః. 46

నాభిపంకజమునుండి విశ్వసృష్టికర్త విశ్వపతి యగు బ్రహ్మ ఆవిర్భవించెనో, ఎవ్వానివలన సకల జంగమ స్థావర ప్రపంచ మంతయూ రచింపబడునో (35), అట్టివానినే నారాయణునే ఆశ్రయించి యుద్ధములో శత్రువులను దేవతలు జయింతురు. యోగులెల్లరు ధ్యానయోగమున అతనినే ధ్యానింతురు'' (36).

సనత్కుమార మహర్షి మాటలు విని దశాననుడు మరల యిట్లడిగెను - ''దైత్య దానవ రక్షోవీరులు విష్ణువు చేతనే నిహతులైరి (37). మునిపుంగవా! వారందరు మరణించి ఏ యే గతులు పొందెదరు? పొందగలరు?'' రాక్షసాధిపుడగు రావణునికి మునిశ్రేష్ఠుడిట్లు పలికెను (38) - ''సాధారణ దేవతలచే నిహతులైనవారు ఎల్లపుడు స్వర్గమునకు పోయి, భోగక్షయము కాగానే తిరిగి స్వర్గము నుండి జారిపడి భూమియందు పుట్టెదరు (39). అందరు పూర్వములో ఆర్జించుకొన్న పుణ్యపాపముల కారణముగా మరణించుట మరల పుట్టుట జరుగును. కాని విష్ణువుచే ఎవరు వధింపబడుదురో వారు విష్ణుపదమును పొందుదురు (40). మరల పుట్టరు''.

మునీశ్వరునిద్వారా అంతయు రావణుడు విని సంతోషమనస్కుడై ''విష్ణువుతో నేను యుద్ధము చేయుదును గాక!'' అని చింతలో మునిగెను (41). రావణుని మనసులోని మాట గమనించి మహర్షి ఇట్లనెను ''వత్సా! నీ అభీష్టము తప్పక సిద్ధించగలదు. నిస్సంశయము (42). కొంతకాలము ఎదురుచూచుచు సుఖముగా నుండుము''. ఇట్లు చెప్పి ఓ రామా! వానికి మరల యిట్లు చెప్పెను - ''రావణా! అతని స్వరూపము చెప్పెదను. అతడు రూపము లేనివాడు. అయినను మాయాగుణమున స్థావరములందు, నదము లందు, నదీమ తల్లులందు, ఓంకారమున, సత్యమున, సావిత్రి యందు, పృథ్వియందు అతడుండును. సమస్త జగములకు ఆధారమగు శేషుని రూపమే అతడు (43-45). సర్వదేవతలు, సముద్రములు, కాలము, సూర్యచంద్రులు, సూర్యోదయము, దివా రాత్రములు, యమ, వాయు, అగ్ని, ఇంద్ర, మృత్యు, పర్జన్య,

అగ్నిరింద్రస్తథా మృత్యుః పర్జన్యో వసవస్తథా,
బ్రహ్మా రుద్రాదయశ్చైవ యే చాన్యే దేవదానవాః. 47

విద్యోతతే జ్వలత్యేష పాతి చాత్తి చ విశ్వకృత్,
క్రీడాం కరోత్యవ్యయాత్మా సోఽయం విష్ణుస్సనాతనః. 48

తేన సర్వమిదం వ్యాప్తం త్రైలోక్యం సచరాచరమ్,
నీలోత్పలదలశ్యామో విద్యుద్వర్ణాంబరావృతః. 49

శుద్ధజాంబూనదప్రఖ్యాం
శ్రియం వామాంకసంస్థితామ్,
సదానపాయినీం దేవీం
పశ్యన్నాలింగ్య తిష్ఠతి. 50

ద్రష్టుం న శక్యతే కైశ్చిద్దేవదానవపన్నగైః,
యస్య ప్రసాదం కురుతే స చైనం ద్రష్టుమర్హతి. 51

న చ యజ్ఞతపోభిర్వా న దానాధ్యయనాదిభిః,
శక్యతే భగవాన్ద్రష్టుముపాయై రితరైరపి. 52

తద్భక్తైస్తద్గతప్రాణైస్తచ్చిత్తైర్ధూతకల్మషైః,
శక్యతే భగవాన్విష్ణుర్వేదాంతామలదృష్టిభిః. 53

అథవా ద్రష్టుమిచ్ఛా తే శృణు త్వం పరమేశ్వరమ్,
త్రేతాయుగే స దేవేశో భవితా నృపవిగ్రహః. 54

హితార్థం దేవమర్త్యానామిక్ష్వాకూణాం కులే హరిః,
రామో దాశరథిర్భూత్వా మహాసత్త్వపరాక్రమః. 55

పితుర్నియోగాత్స భ్రాత్రా భార్యయా దండకే వనే,
విచరిష్యతి ధర్మాత్మా జగన్మాత్రా స్వమాయయా. 56

ఏవం తే సర్వమాఖ్యాతం మయా రావణ విస్తరాత్,
భజస్వ భక్తిభావేన సదా రామం శ్రియా యుతమ్. 57

వసు, బ్రహ్మ, రుద్ర, ప్రభృతి, దేవదానవులు, అతని రూపములే! (46-47). సనాతనుడగు విష్ణువు అవ్యయుడైనను నానావిధ లీలలు చేయును. అతడే విద్యుత్తై ప్రకాశించును, అగ్నియై జ్వలించును, విష్ణువై రక్షించును, రుద్రుడై ఉపసంహరించును. బ్రహ్మగా సృజించును (48). అతనిచేతనే సచరాచరమగు త్రిలోకములు వ్యాపించబడియున్నవి. అతడు నీలోత్పలదళశ్యాముడు. పీతాంబరధరుడు. నిర్మలమగు బంగారురంగుతో వెలిగెడి లక్ష్మి వామాంకమున నుండగా నిత్యానపాయినియగు నా దేవిని చూచుచు, ఆలింగనము చేసికొనియే యుండును (49-50). దేవదానవ పన్నగములు ఎవరిచేతను అతడు చూడబడ నశక్యుడు. అతడు ఎవరిని అనుగ్రహించునో అతడుమాత్రమే స్వామిని చూడగలడు (51). యజ్ఞముల చేత గాని, తపములచేత గాని, దానాధ్యయనాదులచేత గాని, ఇతర ఉపాయముల చేత గాని భగవంతుడు చూడ నశక్యుడు (52). అతనియందు భక్తులు, అతనియందే ప్రాణములు నిలిపినవారు, అతనికి తమ చిత్తము అర్పించినవారు, కల్మషములు తొలగినవారు, భగవంతుడగు విష్ణుని వేదాంతగేయుని నిర్మలదృష్టితో దర్శింపగలరు! (53). లేదా పరమేశ్వరుడగు అతని చూడ నిచ్ఛగలదేని, వినుము. త్రేతాయుగమున ఆ దేవేశుడు నృపవిగ్రహుడు కాగలడు (54). దేవమానవుల హితార్థమై హరి, ఇక్ష్వాకుల వంశములో మహాసత్త్వపరాక్రముడు రాముడుగా దశరథ పుత్రునిగా అవతరించి, తండ్రియానతిని భార్యా సోదరులతో కూడి, దండకావనమందు జగన్మాతయగు మాయతో (సీతతో) చరించగలడు (55-56). రావణా! నాచే ఇదంతయు సవిస్తరముగా నీకు చెప్పబడినది. శ్రియాసహితుడగు రాముని ఎల్లపుడు భక్తి భావమున భజించుము (57)."

అగస్త్య ఉవాచ

ఏవం శ్రుత్వాఽసురాధ్యక్షో ధ్యాత్వా కించిద్విచార్య చ.
త్వయా సహ విరోధేప్సుర్బుద్ధిమదే రావణో మహాన్.58

యుద్ధార్థీ సర్వతో లోకాన్ పర్యటన్ సమవస్థితః.
ఏతదర్థం మహారాజ రావణోఽతీవ బుద్ధిమాన్,
హృతవాన్ జానకీం దేవీం త్వయాత్మవధకాంక్షయా.59

అగస్త్యుడిట్లనెను - ''ఇదంతయు విని, అసురాధ్యక్షుడు ధ్యానించి, కొంత విచారించి మహాబలుడగు రావణుడు నీతో వైరమునకు నిశ్చయించుకొనెను. యుద్ధాపేక్షతో సర్వలోకములు పర్యటించుచు, నిలిచినాడు. దీనికోసమే మహారాజా! అత్యంత ధీశాలియగు రావణుడు తాను నీచేత వధింప బడవలెనను ఆకాంక్షతో జానకిని అపహరించిన వాడాయెను (58-59).

ఇమాం కథాం యః శృణుయాత్పఠేద్వా
సంశ్రావయేద్వా శ్రవణార్థినాం సదా,
ఆయుష్యమారోగ్యమనంతసౌఖ్యం
ప్రాప్నోతి లాభం ధనమక్షయం చ. 60

ఈ గాథను ఎవరు విందురో, ఎవరు పఠింతురో, వినిపింతురో (వినదలచినవారికి) వారు ఆయుష్యము, ఆరోగ్యము, అనంత సౌఖ్యము, అక్షయధనలాభము పొందగలరు!'' (60).

ఇది శ్రీమదధ్యాత్మరామాయణాంతర్గత ఉమామహేశ్వరసంవాదములో ఉత్తరకాండ తృతీయ సర్గము ॥3॥

---- ★★★★ ----

ఓం

# చతుర్థ సర్గము

## రామరాజ్యము - సీతా పరిత్యాగము

శ్రీమహాదేవ ఉవాచ

ఏకదా బ్రహ్మణో లోకాదాయాంతం నారదంమునిమ్,
పర్యటన్ రావణో లోకాన్ దృష్ట్వా నత్వాఽబ్రవీద్వచః. 1

భగవన్బ్రూహి మే యోద్ధుం కుత్ర సంతి మహాబలాః,
యోద్ధుమిచ్ఛామి బలిభిస్త్వం జ్ఞాతాసి జగత్త్రయమ్. 2

మునిర్ధ్యాత్వాహ సుచిరం శ్వేతద్వీపనివాసినః,
మహాబలా మహాకాయాస్తత్ర యాహి మహామతే. 3

విష్ణుపూజారతా యే వై విష్ణునా నిహతాశ్చ యే,
త ఏవ తత్ర సంజాతా అజేయాశ్చ సురాసురైః. 4

శ్రుత్వా తద్రావణో వేగాన్మంత్రిభిః పుష్పకేణ తాన్,
యోద్ధుకామః సమాగత్య శ్వేతద్వీపసమీపతః. 5

తత్ప్రభాహతతేజస్కం పుష్పకం నాచలత్తతః,
త్యక్త్వా విమానం ప్రయయౌ మంత్రిణశ్చ దశాననః. 6

ప్రవిశన్నేవ తద్ద్వీపం ధృతో హస్తేన యోషితా,
పృష్టశ్చ త్వం కుతః కోఽసి ప్రేషితః కేన వా వద. 7

ఇత్యుక్త్వా లీలయా స్త్రీభిర్హసంతీభిః పునః పునః,
కృచ్ఛ్రాద్ధస్తాద్వినిర్ముక్తస్తాసాం స్త్రీణాం దశాననః. 8

ఆశ్చర్యమతులం లబ్ధ్వా చింతయామాస దుర్మతిః,
విష్ణునా నిహతో యామి వైకుంఠమితి నిశ్చితః. 9

మయి విష్ణుర్యథా కుప్యేత్తథా కార్యం కరోమ్యహమ్,
ఇతి నిశ్చిత్య వైదేహీం జహార విపినేఽసురః. 10

జానన్నేవ పరాత్మానం స జహారావనీసుతామ్,
మాతృవత్పాలయామాస త్యక్తః కాంక్షన్ వధం స్వకమ్.
11

శ్రీ మహాదేవుడు ఇట్లనెను - "ఓ పార్వతీ! ఇట్లు లోకములందు తిరుగుచు, రావణుడొకనాడు బ్రహ్మలోకము నుండి వచ్చుచున్న నారదుని గాంచి, నమస్కరించి ఇట్లడిగెను - "భగవన్! నాతో యుద్ధము చేయగ మహా బలశాలురు ఎచ్చటనుందురు? వారితో నేను యుద్ధము చేయదలచినాను. నాలో యుద్ధకండూతి కలుగుచున్నది. మీకు మూడు లోకములు పరిచయమే కదా!" (1-2).

ఆలోచించి నారదుడిట్లు సమాధానమిచ్చెను -"ప్రకాశవంతమగు శ్వేతద్వీప నివాసులు మహాబలులు, మహాకాయులు. మహామతీ! నీవక్కడకి పొమ్ము! విష్ణు పూజారతులు, విష్ణువుచేత నిహతులు మాత్రమే సురాసురుల చేత అజేయులగువారై అచట జన్మింతురు (4)".

ఈ మాట విని రావణుడు వేగముగా మంత్రులతో పుష్పకముపై బయలుదేరి వారితో యుద్ధము చేయగోరి శ్వేత ద్వీప సమీపము చేరెను (5). కాని శ్వేత ద్వీప ప్రభలచేత పుష్పకము కదలనే కదలలేదు. దశాననుడు విమానమును మంత్రులను వదలి ద్వీపములో ప్రవేశించు చుండగనే ఒక స్త్రీ అతని హస్తము గ్రహించి "ఎవరు నీవు? ఎక్కడివాడవు! ఎవరు పంపిరి? ఎందులకు చెప్పుము!" అనుచు నిలిచెను (5-7). ఇట్లు అవలీలగా, మరికొందరు స్త్రీలచే గ్రసించబడి, వారు కిలకిల నవ్వుచుండగా, రావణుడు అతి కష్టముపై వారినుండి పట్టు సడలించుకొనగలిగెను (8). చాల ఆశ్చర్యపడి దుర్మతియగు వాడు ఇట్లు చింతించెను - "నేను తప్పనిసరిగా విష్ణువుచే నిహతుడనై వైకుంఠము నకు పోయెదను. కాని నాపై విష్ణువు ఏవిధముగా కోపించునో ఆ విధముగా చేయగలవాడను". ఇట్లు నిశ్చయించి అడవిలో నుండి సీతను అపహరించెను (10). అతడు పరమాత్మను తెలిసియుండియే భూజాతను అపహరించెను. అతనిచేత తాను వధింపబడుటకు ఎదురుచూచుచు ఆమెను తల్లివలె చూచుకొనెను (11).

రామ త్వం పరమేశ్వరోఽసి
సకలం జానాసి విజ్ఞానదృగ్
భూతం భవ్యమిదం త్రికాలకలనా-
సాక్షీ వికల్పోజ్ఝితః,
భక్తానామనువర్తనాయ సకలాం
కుర్వన్ క్రియాసంహతి
త్వం శృణ్వన్మనుజాకృతిర్
మునివచో భాసీశ లోకార్చితః. 12

స్తుత్వైవం రాఘవం తేన పూజితః కుంభసంభవః,
స్వాశ్రమం మునిభిః సార్ధం ప్రయయౌ హృష్టమానసః.
13

రామస్తు సీతయా సార్ధం భ్రాతృభిః సహ మంత్రిభిః.
సంసారీవ రమానాథో రమమాణోఽవసద్గృహే. 14

అనాసక్తోఽపి విషయాన్బుభుజే ప్రియయా సహ,
హనుమత్ప్రముఖైః సద్భిర్వానరైః పరివేష్టితః. 15

పుష్పకం చాగమద్రామమేకదా పూర్వవత్ప్రభుమ్,
ప్రాహ దేవ కుబేరేణ ప్రేషితం త్వామహం తతః. 16

జితం త్వం రావణేనాదౌ పశ్చాద్రామేణ నిర్జితమ్,
అతస్త్వం రాఘవం నిత్యం వహ యావద్వసేద్భువి. 17

యదా గచ్ఛేద్రఘుశ్రేష్ఠో వైకుంఠం యాహి మాం తదా,
తచ్ఛ్రుత్వా రాఘవః ప్రాహ పుష్పకం సూర్యసన్నిభమ్.
18

యదా స్మరామి భద్రం తే తదాగచ్ఛ మమాంతికమ్,
తిష్ఠాంతర్ధాయ సర్వత్ర గచ్ఛేదానీం మమాజ్ఞయా. 19

ఇత్యుక్త్వా రామచంద్రోఽపి పౌరకార్యాణి సర్వశః,
భ్రాతృభిర్మంత్రిభిః సార్ధం యథాన్యాయం చకార సః.
20

రాఘవే శాసతి భువం లోకనాథే రమాపతౌ,
వసుధా సస్యసంపన్నా ఫలవంతశ్చ భూరుహాః. 21

"రామా! నీవు సర్వనియామకుడవు. విజ్ఞాన స్వరూపుడవు కనుక సర్వము ఎరిగినవాడవు. భూత, భవిష్యత్, వర్తమానములను, త్రికాల జ్ఞానమునకు సాక్షివి, నిర్వికల్పుడవు; భక్తులను అనుగ్రహించుటకే సకల క్రియాసంహతి చేయుచుందువు. మనుజాకృతితో, మునీశ్వరుల మాటలు వినగోరి ఈశా! లోకములచే పూజింపబడు నీవు అధికకరుణతో ప్రకాశించెదవు" (12).

రాఘవుని ఈ విధముగా అగస్త్యుడు స్తుతించి ఆతనిచే పూజింపబడి, ప్రసన్నచిత్తుడై ఇతరమునులతో తాను ఆశ్రమమునకు కదలిపోయెను (13). సీతతో, సోదరులతో, మంత్రులతో రమానాథుడగు రాముడు సాధారణ సంసారివలెనే గృహమునందు ఆనందముగా నివసించెను (14). అనాసక్తుడైయుండి కూడ ప్రియసురాలితో విషయములు అనుభవించెను. ఆతడు హనుమత్ ప్రముఖులగు వానరులతో సర్వదా పరివేష్టితుడై ఉండువాడు. ఒకనాడు పూర్వమువలెనే పుష్పకము రాముని చేరవచ్చి ఇట్లు చెప్పెను - "దేవా! కుబేరునిచే పంపబడితిని. నీ సేవ కొరకై వచ్చితిని. మునుపుగా నిన్ను రావణుడు గెలిచికొనెను. తరవాత నీవు రామునిచే గెలువబడితివి. కావున రాముడు భూమండలమున ఉండునంతవరకు ఆతనిని నీవు వహింపుము (15-17). ఏనాడు రఘు శ్రేష్ఠుడు వైకుంఠము చేరునో నాడు నీవు మరలిరమ్ము! అని ఆతడు చెప్పెను". అది విని రాఘవుడు సూర్య సన్నిభమగు పుష్పకముతో ఇట్లు చెప్పెను (18)- "నీకు భద్రమగుగాక! నేనెపుడు స్మరింతునో నాడు నీవు నావద్దకు రమ్ము! నేటికి నా ఆజ్ఞచే పొమ్ము. అంతర్ధాన రూపమున అంతటను నీవు ఉండవచ్చును! (19)". ఇటుల చెప్పి రామచంద్రుడు అన్నివిధముల పౌర కార్యములు సోదరులతో మంత్రులతో యథాన్యాయముగా చేయసాగెను (20).

జగత్పతి రమాపతియగు రాఘవుడు భూమిని పాలించుచుండగ భూమి సస్యసంపన్నమై వృక్షములు ఫలభరితములైనవి(21). అందరు జనులు ధర్మపరులు.

జనా ధర్మపరాః సర్వే పతిభక్తిపరాః స్త్రియః,
నాపశ్యత్పుత్రమరణం కశ్చిద్రాజని రాఘవే. 22

సమారుహ్య విమానాగ్ర్యం రాఘవః సీతయా సహ,
వానరైర్భ్రాతృభిః సార్ధం సంచచారావనిం ప్రభుః. 23

అమానుషాణి కార్యాణి చకార బహుశో భువి,
బ్రాహ్మణస్య సుతం దృష్ట్వా బాలం మృతమకాలతః. 24

శోచంతం బ్రాహ్మణం చాపి
జ్ఞాత్వా రామో మహామతిః,
తపస్యంతం వనే శూద్రం
హత్వా బ్రాహ్మణబాలకమ్. 25

జీవయామాస శూద్రస్య దదౌ స్వర్గమనుత్తమమ్,
లోకానాముపదేశార్థం పరమాత్మా రఘూత్తమః. 26

కోటిశః స్థాపయామాస శివలింగాని సర్వశః,
సీతాం చ రమయామాస సర్వభోగైరమానుషైః. 27

శశాస రామో ధర్మేణ రాజ్యం పరమధర్మవిత్,
కథాం సంస్థాపయామాస సర్వలోకమలాపహామ్. 28

దశవర్షసహస్రాణి మాయామానుషవిగ్రహః,
చకార రాజ్యం విధివల్లోకవంద్యపదాంబుజః. 29

ఏకపత్నీవ్రతో రామో రాజర్షిః సర్వదా శుచిః,
గృహమేధీయమఖిలమాచరన్ శిక్షయన్ జనాన్. 30

సీతా ప్రేమ్ణానువృత్త్యా చ ప్రశ్రయేణ దమేన చ,
భర్తుర్మనోహరా సాధ్వీ భావజ్ఞా సా హ్రియా భియా.
31

స్త్రీలు పతిభక్తిపరులు. రాఘవుడు రాజుగానుండగా ఎవరూ పుత్రమరణము చూడలేదు (22). రాముడు పుష్పకము నెక్కి, సీతతో, వానరవీరులతో, సోదరులతో అపుడపుడు భూసంచారము చేసెడివాడు (23). ఎన్నో అతి మానుష కార్యము లాచరించెను. ఒకసారి అకాలముగా బ్రాహ్మణ బాలుడు మరణించుట చూచి, బ్రాహ్మణుని దుఃఖమును ఎరిగి, రాముడు వనమున తపమాచరించు శూద్రుని చంపి బ్రాహ్మణబాలకుని భువికి, శూద్రుని దివికి చేర్చెను. లోకమునందలివారికి ఉపదేశమీయ నుద్యోగించి పరమాత్మయగు రఘూత్తముడు (24-26) కోటి శివలింగములు అంతట స్థాపించెను. సర్వఅమానుష భోగములతో సీతను అలరింపచేసెను (27). పరమ ధర్మాత్ముడై ధర్మయుతముగా రాముడు రాజ్యమును శాసించెను. సర్వలోకముల పాపములను తొలగించెడి రామకథను భూమియందు స్థాపించెను (28). లోకము లన్నింటిచేత వందనీయమగు పాదాంబుజములు కల పరమాత్మ మాయామానుష విగ్రహుడై పదివేల సంవత్సరములు రాజ్యము చేసెను (29). రాజర్షియై సర్వదా నిస్స్వార్థపరుడై రాముడు ఏకపత్నీవ్రతుడై, గృహస్థాశ్రమనియమములు పాటించుచు, జనులకు మార్గదర్శకమయ్యెను (30). సీతాసాధ్వియు అతని హృదయమెరిగి వర్తించెడిది. ఆమె తన ప్రేమచేత ఆజ్ఞ పాలనచేత నమ్రత చేత, ఇంద్రియసంయమము చేత లజ్జా, భీరుత్వములచేత రాముని హృదయమును చూరగొనెను (31).

ఏకదా తు క్రీడవిపినే సర్వభోగసమన్వితే,
ఏకాంతే దివ్యభవనే సుఖాసీనం రఘూత్తమమ్. 32

నీలమాణిక్యసంకాశం దివ్యాభరణభూషితమ్,
ప్రసన్నవదనం శాంతం విద్యుత్పుంజనిభాంబరమ్. 33

ఒకనాడు సర్వభోగసమన్వితమగు క్రీడావనమున దివ్యభవనమున ఏకాంతమందు సుఖాసీనుడగు రఘూత్తముని నీలమణివర్ణుని, దివ్యాభరణభూషితుని, ప్రసన్నవదనుని, శాంతుని, పీతాంబరధారిని (32-33),

సీతా కమలపత్రాక్షీ సర్వాభరణభూషితా,
రామమాహ కరాభ్యాం సా లాలయంతీ పదాంబుజే. 34

దేవదేవ జగన్నాథ పరమాత్మన్ సనాతన,
చిదానందాదిమధ్యాంతరహితాశేషకారణ. 35

దేవ దేవాః సమాసాద్య మామేకాంతేఽబ్రువన్వచః,
బహుశోఽర్థయమానాస్తే వైకుంఠాగమనం ప్రతి. 36

త్వయా సమేతశ్చిచ్ఛక్త్యా రామస్తిష్ఠతి భూతలే,
విసృజ్యాస్మాన్ స్వకం ధామ వైకుంఠం చ సనాతనమ్.
37

ఆస్తే త్వయా జగద్ధాత్రి రామః కమలలోచనః,
అగ్రతో యాహి వైకుంఠం త్వం తథా చేద్రఘూత్తమః.
38

ఆగమిష్యతి వైకుంఠం సనాథాన్నః కరిష్యతి,
ఇతి విజ్ఞాపితాఽహం తైర్మయా విజ్ఞాపితో భవాన్. 39

యదుక్తం తత్కురుష్వాద్య
నాహమాజ్ఞాపయే ప్రభో,
సీతాయాస్తద్వచః శ్రుత్వా
రామో ధ్యాత్వాఽబ్రవీత్క్షణమ్. 40

దేవి జానామి సకలం తత్రోపాయం వదామి తే,
కల్పయిత్వా మిషం దేవి లోకవాదం త్వదాశ్రయమ్. 41

త్యజామి త్వాం వనే లోకవాదాద్భీత ఇవాపరః,
భవిష్యతః కుమారౌ ద్వౌ వాల్మీకేరాశ్రమాంతికే. 42

ఇదానీం దృశ్యతే గర్భః పునరాగత్య మేఽంతికమ్,
లోకానాం ప్రత్యయార్థం త్వం కృత్వా శపథమాదరాత్.
43

భూమేర్వివరమాత్రేణ వైకుంఠం యాస్యసి ద్రుతమ్,
పశ్చాదహం గమిష్యామి ఏష ఏవ సునిశ్చయః. 44

ఇత్యుక్త్వా తాం విసృజ్యాథ రామో జ్ఞానైకలక్షణః,
మంత్రిభిర్మంత్రతత్త్వజ్ఞైర్బలముఖ్యైశ్చ సంవృతః. 45

సర్వాభరణభూషితయై కమలనేత్రియగు సీత, రామ పాదాంబుజములు తన చేతులతో సంవాహము చేయుచు ఇట్లనెను (34)- ''దేవదేవా! జగన్నాథా! పరమాత్మా! సనాతనా! చిదానందా! ఆదిమధ్యాంతరహితా! అశేష కారణా! (35) దేవా! దేవతలు నన్ను ఏకాంతమున చేరవచ్చి మీరు తిరిగి వైకుంఠమునకు మరలి వెళ్ళేయవలసిన విషయము గురించి పలువిధముల ప్రార్థించిన మాటలివి (36) - ''అమ్మా! మమ్ములను అందర వదలి, సనాతనమగు వైకుంఠధామము వదలి చిచ్ఛక్తివగు నీతోడ కలసియుండి రాముడు భూతలము నందే నిలచియున్నాడు (37). జగద్ధాత్రీ! కమలలోచను డగు రాముడు సదా నీతోడనే యుండును. కావున ముందుగా నీవు వైకుంఠమునకు రమ్ము. ఆ తరువాత అదేవిధముగా రాఘవుడు వైకుంఠము చేరగలడు. అపుడు మమ్ముల నందర సనాథులుగా చేయును''. వారిచేత ఈ విధముగా విజ్ఞాపన చేయబడితిని. నీకు విన్నవించుకొంటిని (38-39).

''మీరు ఏది యుక్తమనుకొందురో అట్లే చేయుడు. ప్రభూ! నేను మిమ్ములను ఆజ్ఞాపించను''. సీత మాటలు విని రాముడు కొంతసేపు ధ్యానించి ఇట్లు చెప్పెను (40) - ''దేవి! నేను అంతయు తెలిసికొనియున్నాను. ఇందులకు ఒక ఉపాయము తెలిపెదను. నీకు సంబంధించి ఒక లోక అపవాదము కల్పించెదను (41). సాధారణుని వలె లోకఅపవాదమునకు వెరచినట్లు నిన్ను వనములో విడిచెదను. వాల్మీకాశ్రమము కడ నీకు ఇద్దరు కుమారు లుదయింతురు (42). ఇప్పటికి నీయందు గర్భచిహ్నములు కన్పించుచున్నవి. పిమ్మట తిరిగి నా కడకు చేరి, లోకమునకు విశ్వాసము కలుగుటకై గౌరవముతో ఒక శపథము చేసి భూమిని చీల్చుకొని, తద్వారా వైకుంఠమునకు పోయెదవు గాక! నీ వెనుకనే నేనును వచ్చెదను. ఇదియే నిశ్చయము (43-44)''. ఇట్లు చెప్పి సీతను పంపించివేసెను.

విజ్ఞానమూర్తియగు నాతడు మంత్రులతో, మంత్రాంగవేత్తలతో, సేనాపతి ముఖ్యులతో నుండి (45)

తత్రోపవిష్టం శ్రీరామం సుహృదః పర్యుపాసత,
హాస్యప్రౌఢకథాసుజ్ఞా హాసయంతః స్థితా హరిమ్. 46

కథాప్రసంగాత్పప్రచ్ఛ రామో విజయనామకమ్,
పౌరా జానపదా మే కిం వదంతీహ శుభాశుభమ్. 47

సీతాం వా మాతరం వా మే భ్రాతౄన్వా కైకయీమథ,
న భేతవ్యం త్వయా బ్రూహి శాపితోఽసి మమోపరి.
48

ఇత్యుక్తః ప్రాహ విజయో దేవ సర్వే వదంతి తే,
కృతం సుదుష్కరం సర్వం రామేణ విదితాత్మనా. 49

కింతు హత్వా దశగ్రీవం సీతామాహృత్య రాఘవః,
అమర్షం పృష్ఠతః కృత్వా స్వం వేశ్మ ప్రత్యపాదయత్. 50

కీదృశం హృదయే తస్య సీతాసంభోగజం సుఖమ్,
యా హృతా విజనేఽరణ్యే రావణేన దురాత్మనా. 51

అస్మాకమపి దుష్కర్మ యోషితాం మర్షణం భవేత్,
యాదృగ్భవతి వై రాజా తాదృశ్యోనియతం ప్రజాః. 52

శ్రుత్వా తద్వచనం రామః స్వజనాన్పర్యపృచ్ఛత,
తేఽపి నత్వాఽబ్రువన్ రామమేవమేతన్న సంశయః.
53

తతో విసృజ్య సచివాన్విజయం సుహృదస్తథా,
ఆహూయ లక్ష్మణం రామో వచనం చేదమబ్రవీత్. 54

లోకాపవాదస్తు మహాన్ సీతామాశ్రిత్య మేఽభవత్,
సీతాం ప్రాతః సమానీయ వాల్మీకేరాశ్రమాంతికే. 55

త్యక్త్వా శీఘ్రం రథేన త్వం పునరాయాహి లక్ష్మణ,
వక్ష్యసే యది వా కించిత్తదా మాం హతవానసి. 56

ఇత్యుక్తో లక్ష్మణో భీత్యా ప్రాతరుత్థాయ జానకీమ్,
సుమంత్రేణ రథే కృత్వా జగామ సహసా వనమ్. 57

యున్నవేళల సుహృదులు హాస్యప్రౌఢకథానిపుణులు హరిని, రాముని ఆనందింపచేయుచుండిరి (46). సందర్భవశమున విజయుడను వానిని రాముడిట్లడిగెను - ''పౌరులు, జానపదులు నన్ను గురించి చెప్పెడి మంచి చెడులు ఏవి? సీత గురించిగాని, రాజమాతల గురించి గాని, కైక గురించిగాని, సోదరుల గురించిగాని ఏమనుకొను చున్నారు? భయపడవలదు. నాపై ఒట్టుపెట్టి శాసించు చున్నాను. చెప్పుము'' (47-48).

విజయుడు ఇట్లు చెప్పెను - ''దేవా! అందరు చెప్పెడి మాటలివి. విఖ్యాతుడగు రామునిచే అత్యంత దుష్కరమగు పని చేయబడినది. కాని దశగ్రీవుని చంపి, సీతను మరల తెచ్చుకొని, అనుమానమును వెనుకపెట్టి ఆమెను తన యింట నిలిపి యుంచికొనెను (49-50). నిర్జనమగు అరణ్యములో దుర్మార్గుడగు రావణునిచేత అపహరింపబడిన సీతతో ఆనందించుటలో అతనికి ఎట్టి ఆనందము కలుగునో తెలియదు (51). ఇంక మనము కూడ మన స్త్రీల దుశ్చరితమును సహింపవలసినవారము అయ్యెదము. ఏలయన రాజెట్టివాడగునో, ప్రజలు నిస్సందేహముగా అట్టివారే యగుదురు'' (52). అతని మాటలు విని రాముడు మిగిలిన వారిని కూడ అడిగెను. వారును వినయముగా రామునకిది నిస్సంశయముగా ఇదే మాట యని తెలిపిరి. (53). అంతట రాముడు విజయుని, సచివులను సుహృత్తులను పంపించివేసి, లక్ష్మణుని పిలిపించి రాముడీ మాట చెప్పెను (54).

''సోదరా! నాపై సీతాసంబంధమగు పెద్ద అపవాదు వచ్చిపడినది. అందువలన సీతను తీసికొని, ఉదయమే వాల్మీకి ఆశ్రమ సమీపమున (55) వదలిపెట్టి వెంటనే రథముపై శీఘ్రముగా తిరిగిరమ్ము. నీవు ఏదైనను వ్యతిరేకముగా చెప్పితివా! నన్ను చంపినట్టివాడ వగుదువు!'' (56).

ఇట్లు చెప్పబడి లక్ష్మణుడు భీతితో, ఉదయముననే లేచి సుమంత్రునిచే రథము సిద్ధము చేయించి జానకిని తీసికొని వేగమే వనమునకు కదలెను (57).

వాల్మీకేరాశ్రమస్యాంతే
త్యక్త్వా సీతామువాచ సః।
లోకాపవాదభీత్యా త్వాం
త్యక్తవాన్ రాఘవో వనే. 58

దోషో న కశ్చిన్మే మాతర్గచ్ఛాశ్రమపదం మునేః।
ఇత్యుక్త్వా లక్ష్మణః శీఘ్రం గతవాన్ రామసన్నిధిమ్. 59

సీతాపి దుఃఖసంతప్తా విలలాపాతిముగ్ధవత్।
శిష్యైః శ్రుత్వా చ వాల్మీకిః సీతాం జ్ఞాత్వా స దివ్యదృక్. 60

అర్ఘ్యాదిభిః పూజయిత్వా
సమాశ్వాస్య చ జానకీమ్।
జ్ఞాత్వా భవిష్యం సకల
మార్పయన్మునియోషితామ్. 61

తాస్తాం సమ్పూజయంతి స్మ సీతాం భక్త్యా దినే దినే।
జ్ఞాత్వా పరాత్మనో లక్ష్మీం మునివాక్యేన యోషితః।
సేవాం చక్రుః సదా తస్యా వినయాదిభిరాదరాత్. 62

రామోఽపి సీతారహితః పరాత్మా
విజ్ఞానదృక్కేవల ఆదిదేవః
సంత్యజ్య భోగానఖిలాన్విరక్తో
మునివ్రతోఽభూన్మునిసేవితాంఘ్రిః. 63

వాల్మీకి ఆశ్రమప్రాంతములో వదలి, సీతకు ఇట్లు చెప్పెను - ''అమ్మా! నిన్ను లోకాపవాదభీతికై రాముడు వనములో వదలెను (58). అమ్మా! నావలన దోషమేమియును లేదు. ఇక మున్యాశ్రమమునకు పొమ్ము!''. ఇట్లు చెప్పి లక్ష్మణుడు రాముని సన్నిధికి చేరినవాడాయెను (59). సీత దుఃఖవివశయై మూఢవత్తుగా విలపింపసాగెను. శిష్యులవలన విని వాల్మీకి దివ్యదృష్టిచే అతడు సీతను తెలిసికొని (60), అర్ఘ్యాదులతో పూజించి, జానకిని ఆశ్వాసించి భవిష్యత్తునంతయు తెలిసికొని మునిపత్నులకు అప్పగించెను (61).

వారుకూడ మునిమాటలచే సీతను పరమాత్మ భార్య లక్ష్మిగా ఎరిగి దినదినము పూజించుచుండిరి. వినయ, ఆదరములతో ఆమె సేవలు చేయసాగిరి (62).

తాను పరమాత్మ, విజ్ఞానమూర్తి, కేవలుడు, ఆదిదేవుడైనను, రాముడు భోగములన్నియు త్యజించి అఖిలములందు విరక్తుడై మునులచే సేవింపబడు పాదాంబుజములు కలవాడై, ముని వరివ్రతుడై యుండెను (63).

ఇది శ్రీమదధ్యాత్మరామాయణాంతర్గత ఉమామహేశ్వరసంవాదములో ఉత్తరకాండ చతుర్థ సర్గము ॥4॥

---- ★★★★ ----

ॐ

# పంచమ సర్గము

## శ్రీరామగీత

శ్రీమహాదేవ ఉవాచ

తతో జగన్మంగలమంగలాత్మనా
విధాయ రామాయణకీర్తిముత్తమామ్,
చచార పూర్వాచరితం రఘూత్తమో
రాజర్షివర్యైరభిసేవితం యథా. 1

సౌమిత్రిణా పృష్ట ఉదారబుద్ధినా
రామః కథాః ప్రాహ పురాతనీః శుభాః,
రాజ్ఞః ప్రమత్తస్య నృగస్య శాపతో
ద్విజస్య తిర్యక్త్వమథాహ రాఘవః. 2

కదాచిదేకాన్త ఉపస్థితం ప్రభుం
రామం రమాలాలితపాదపంకజమ్,
సౌమిత్రిరాసాదితశుద్ధభావనః
ప్రణమ్య భక్త్యా వినయాన్వితోఽబ్రవీత్. 3

త్వం శుద్ధబోధోఽసి హి సర్వదేహినా-
మాత్మాస్యధీశోఽసి నిరాకృతిః స్వయమ్
ప్రతీయసే జ్ఞానదృశాం మహామతే
పాదాబ్జ భృంగాహితసంగసంగినామ్. 4

అహం ప్రపన్నోఽస్మి పదామ్బుజం ప్రభో
భవాపవర్గం తవ యోగిభావితమ్
యథాంజసాజ్ఞానమపారవారిధిం
సుఖం తరిష్యామి తథానుశాధి మామ్. 5

శ్రుత్వాథ సౌమిత్రివచోఽఖిలం తదా
ప్రాహ ప్రపన్నార్తిహరః ప్రసన్నధీః,
విజ్ఞానమజ్ఞానతమః ప్రశాంతయే
శ్రుతిప్రపన్నం క్షితిపాలభూషణః. 6

శ్రీమహాదేవుడు ఇట్లనెను - ''పార్వతీ! అనంతరము రఘువంశశ్రేష్ఠుడగు రామచంద్ర భగవానుడు లోకకల్యాణార్థము తాను ధరించిన దివ్యమంగళ విగ్రహముతో శ్రీమద్రామాయణరూపమున అత్యుత్తమ మగు కీర్తిని స్థాపించి, పూర్వపు రాజర్షులు ఆచరించిన రీతిలో తానును అట్లే ఆచరించసాగెను (1). ఉదారబుద్ధి యగు లక్ష్మణుడు అడిగినపుడు అతనికి ప్రాచీనములగు ఉత్తమగాథలు వినిపించెడివాడు. ఇట్లు ప్రసంగించు సందర్భమున రఘునాథచక్రవర్తి నృగమహారాజు పొరబాటున ఋషిశాప కారణమున ఊసరవెల్లిగా మారిన వృత్తాంతమునుకూడా వినిపించెను (2). సాక్షాత్తు రమాలాలితపాదపంకజుడు రాముడు ఒకనాడు ఏకాంతమున ఉండెను. ఆ సమయమున పరిశుద్ధ అంతఃకరణుడైన లక్ష్మణుడు, అతని కడకేగి, భక్తి పూర్వకముగా నమస్కరించి అత్యంతము వినయముతో ఇట్లనెను - (3) ''మహానుభావా! నీవు శుద్ధజ్ఞాన స్వరూపుడవు. సమస్త దేహధారులకు ఆత్మ యగుదువు. అందరకు స్వామివి. నిరాకారుడవు. నీ పాదపద్మములపై పరిభ్రమించు భక్తులనెడు భ్రమరముల సహవాసము తెలిసినవారికి జ్ఞానదృష్టికలవారికి మాత్రమే నీవు అగుపడెదవు (4). ప్రభూ! యోగిజనులచే నిరంతరము ధ్యానించబడెడి, సంసారబంధములను తొలగించెడి, చరణ కమలములకు శరణు వేడుచున్నాను. సుగమముగా అజ్ఞాన రూపమగు ఈ అగాధ సంసారసముద్రము దాటుటకు అనువగు సదుపదేశము అనుగ్రహింపుడు (5)''.

సౌమిత్రి మాటలు విని ప్రపన్నార్తిహరుడు, ప్రసన్నమనస్కుడు, క్షితిపాలుర శిరోరత్నము అగు రాముడు, వేదవిహితము, అజ్ఞానాంధకారము తొలగించెడిది యగు విజ్ఞానమును చెప్పసాగెను (6).

ఆదౌ స్వవర్ణాశ్రమవర్ణితాః క్రియాః
కృత్వా సమాసాదితశుద్ధమానసః,
సమాప్య తత్పూర్వముపాత్తసాధనః
సమాశ్రయేత్సద్గురుమాత్మలబ్ధయే. 7

"మానవుడు మొదట తమ తమ వర్ణాశ్రమములకు సంబంధించిన శాస్త్రచోదితమైన క్రియలను యథావిధి ఆచరించి చిత్తశుద్ధి కలిగిన పిమ్మట వాటిని వదలి, ఆ తరువాత శమదమాది సాధనములు కలవాడై, ఆత్మ జ్ఞానప్రాప్తికొరకు సద్గురువును ఆశ్రయించవలెను (7).

క్రియా శరీరోద్భవహేతురాదృతా
ప్రియాప్రియౌ తౌ భవతః సురాగిణః,
ధర్మేతరౌ తత్ర పునః శరీరకం
పునః క్రియా చక్రవదీర్యతే భవః. 8

"మనము చేయు కర్మలు మరల దేహాంతరప్రాప్తి కేనని పెద్దలు చెప్పుదురు. వానియందు ప్రీతిగల పురుషుల వలన, ఇష్టానిష్టములను రెండు క్రియలు జరుగును. తదుపరి ధర్మ అధర్మములు ప్రాప్తించును. దానివలన మరల శరీర ప్రాప్తి మరల కర్మాచరణము ఇట్లు సంసారచక్రము పరిభ్రమించును (8).

అజ్ఞానమేవాస్య హి మూలకారణం
తద్ధానమేవాత్ర విధౌ విధీయతే,
విద్యైవ తన్నాశవిధౌ పటీయసీ
న కర్మ తజ్జం సవిరోధమీరితమ్. 9

"సంసారమునకు అజ్ఞానమే మూలకారణము. అజ్ఞానము వీడుటే ముక్తికి కారణమని తెలుపబడినది. విజ్ఞానమే అజ్ఞానమును నాశనము చేయుటకు సమర్థము. కాని సకామకర్మ మాత్రము కాదు. ఏలయన దానివలన ఉత్పన్నమగు కర్మ తన జనకమును నశింపచేయజాలదు" (9).

నాజ్ఞానహానిర్న చ రాగసంక్షయో
భవేత్తతః కర్మ సదోషముద్భవేత్,
తతః పునః సంసృతిరప్యవారితా
తస్మాద్బుధో జ్ఞానవిచారవాన్భవేత్. 10

"సకామకర్మలవలన అజ్ఞాననాశము జరుగదు. రాగక్షయము జరుగదు. పైగా దానివలన దోషపూరితమగు ఇతరకర్మ ఉత్పన్నమగును. దానివలన మరల సంసార చక్రమున బడుట తప్పనిసరి! కాన బుద్ధిమంతుడు జ్ఞానవిచారమందు తత్పరుడై యుండవలెను (10)".

నను క్రియా వేదముఖేన చోదితా
తథైవ విద్యా పురుషార్థసాధనమ్.
కర్తవ్యతా ప్రాణభృతః ప్రచోదితా
విద్యాసహాయత్వముపైతి సా పునః. 11

"కొందరు ఇట్లు చెప్పుదురు–జ్ఞానము పురుషార్థ సాధకమగునట్లు కర్మకూడా పురుషార్థసాధనమే! అని వేదము చెప్పుచున్నది. కావున ప్రతిప్రాణి తప్పక కర్మను ఆచరించవలయును. అట్లు ఆచరించిన కర్మలు జ్ఞానమునకు సహాయకములగును. కర్మను ఆచరించకుండుట దోషమని కూడా శ్రుతి చెప్పుచున్నది. కావున మోక్షము కోరువాడు కూడా ఎల్లపుడు కర్మను ఆచరించుచుండవలెను. ఇందులో మరియొక శంకకూడా కలుగవచ్చును. జ్ఞానము స్వతంత్ర సాధనమైనది. తప్పక ఫలము నిచ్చునది. మనసులోకూడ మరియొక సాధనమును సహాయకముగా ఆపేక్షించనిది అని అనుటకూడా సరికాదు. వేదవిహితములగు యజ్ఞాది కర్మలు సత్కర్మ లగుటవలన జ్ఞానముగా గ్రహించబడినవి. అవికూడ హోత,

కర్మాకృతౌ దోషమపి శ్రుతిర్జగౌ
తస్మాత్సదా కార్యమిదం ముముక్షుణా,
నను స్వతంత్రా ధ్రువకార్యకారిణీ
విద్యా న కించిన్మనసాఽప్యపేక్షతే. 12

న సత్యకార్యోఽపి హి యద్వదధ్వరః
ప్రకాంక్షతేఽన్యానపి కారకాదికాన్,
తథైవ విద్యా విధితః ప్రకాశితై-
ర్విశిష్యతే కర్మభిరేవ ముక్తయే. 13

కేచిద్వదన్తీతి వితర్కవాదిన-
స్తదప్యసద్దృష్ట విరోధకారణాత్
దేహాభిమానాదభివర్ధతే క్రియా
విద్యా గతాహంకృతితః ప్రసిద్ధ్యతి. 14

ఉద్గాత, అధ్వర్యు, స్రుక్కు, స్రువములు మొదలగు అంగభూతములైన ఉపకరణములను అపేక్షించుచునేయుండును. కావున విధిపూర్వకముగా చేయకుండిన ఫలితమును సాధించజాలవు. కావున విధిపూర్వకముగా కర్మలను ఆచరించినను ముక్తిని సాధించవచ్చును. అందువలన కర్మపరిత్యాగము యుక్తము కాదు (14).

విశుద్ధవిజ్ఞానవిరోచనాంచితా
విద్యాత్మవృత్తిశ్చరమేతి భణ్యతే
ఉదేతి కర్మాఖిలకారకాదిభి-
ర్నిహన్తి విద్యాఖిలకారకాదికమ్. 15

''కొందరు వితర్కవాదులు ఇట్లు అనవచ్చును, కాని దీనిలో ప్రత్యక్షవిరోధము ఉండుటవలన ఔచిత్యము కనిపించుట లేదు. కర్మ దేహాభిమానపూర్వకము చేయునది. జ్ఞానము అహంకారము నశించిన పిదప లభించునది. విశుద్ధ విజ్ఞానము కలిగించు వేదాంతవాక్యములు పరిశీలించుట వలన లభించిన చివరి ఆత్మవృత్తి అనగా 'బ్రహ్మాకార అంతఃకరణవృత్తి' విద్య అనబడును. కర్మ సకల ఉపకరణములతో కూడియున్నపుడే ఫలితము నిచ్చును. కాని విద్య అన్ని ఉపకరణములను నిరాకరించును (14-15).

తస్మాత్త్యజేత్కార్యమశేషతః సుధీ-
ర్విద్యావిరోధాన్న సముచ్చయో భవేత్
ఆత్మానుసన్ధానపరాయణః సదా
నివృత్తసర్వేన్ద్రియవృత్తిగోచరః 16

''కాబట్టి ఇంద్రియవిషయములనన్నిటి నుండియు నివృత్తుడై నిరంతరము ఆత్మసంధానమున నిమగ్నుడైయున్న బుద్ధిమంతుడైన పురుషుడు సమస్త కర్మలను సర్వథా త్యజించవలయును. ఏలయనగా విద్యకు (జ్ఞానమునకు) విరోధియగుటచే కర్మకు దానితో పొత్తు కుదరదు (16).

యావచ్ఛరీరాదిషు మాయయాత్మధీ-
స్తావద్విధేయో విధివాదకర్మణామ్
నేతీతి వాక్యైరఖిలం నిషిధ్య త-
జ్జ్ఞాత్వా పరాత్మానమథ త్యజేత్క్రియాః 17

''మాయామోహితుడైయున్న కారణమున శరీరాదులయందు ఆత్మభావము కలిగియుండునంత వరకు వైదిక కర్మానుష్ఠానము చేయుచునే యుండవలెను. 'నేతి' 'నేతి' (ఆత్మ ఇది కాదు ఇదియును కాదు) అను వాక్యములతో సంపూర్ణముగా అనాత్మ వస్తువులను నిషేధించుకొనుచుపోయి, పరమాత్మతత్త్వము నెరిగిన తరువాత అతడు సమస్తకర్మలను త్యజించివేయవలయును (17). ఎపుడు ఆత్మపరమాత్మల భేదము తొలగించునట్టి ప్రకాశమయ విజ్ఞానము అంతఃకరణమునందు స్పష్టముగా భాసించునో అపుడే ఆత్మకు సంసారమును ప్రాప్తింపజేయు మాయ అనాయాసముగా కారకాదులతో గూడ లీనమై పోవును (18).

యదా పరాత్మాత్మవిభేదభేదకం
విజ్ఞానమాత్మన్యవభాతి భాస్వరమ్
తదైవ మాయా ప్రవిలీయతేఽఞ్జసా
సకారకా కారణమాత్మసంసృతేః 18

శ్రుతిప్రమాణాభివినాశితా చ సా
కథం భవిష్యత్యపి కార్యకారిణీ
విజ్ఞానమాత్రాదమలాద్వితీయత-
స్తస్మాదవిద్యా న పునర్భవిష్యతి. 19

"శ్రుతి ప్రమాణములచే నశింపచేయబడిన మీదట అది మరల ఎట్లు మోహింపచేయగలుగును? ఏలయనగా పరమార్థతత్త్వము ఏకమాత్రమగు జ్ఞానస్వరూపము నిర్మలము, అద్వితీయమైనది. కావున బోధ కలిగిన పిదప మరల అవిద్య ఉత్పన్నము కానేరదు (19).

యది స్మ నష్టా న పునః ప్రసూయతే
కర్తాహమస్యేతి మతిః కథం భవేత్.
తస్మాత్స్వతంత్రా న కిమప్యపేక్షతే
విద్యా విమోక్షాయ విభాతి కేవలా. 20

"ఒకపరి నాశనమైన వెనుక అవిద్య మరల పుట్టదు అనునప్పుడు నేను ఈ కార్యమునకు కర్తను అన్న బుద్ధి ఎటుల కలుగును? కావున జ్ఞానము స్వతంత్రమైనది. అది ఇతరకర్మల నపేక్షింపదు. జీవులకు మోక్షము నిచ్చుటకు అది ఒక్కటే ప్రకాశించును. అనగా అది ఒకటే సమర్థమైనది (20).

సా తైత్తిరీయశ్రుతిరాహ సాదరం
న్యాసం ప్రశస్తాఖిలకర్మణాం స్ఫుటమ్.
ఏతావదిత్యాహ చ వాజినాం శ్రుతి -
ర్జ్ఞానం విమోక్షాయ న కర్మ సాధనమ్. 21

అదియునుగాక తైత్తిరీయశాఖయొక్క ప్రసిద్ధ శ్రుతివాక్యమునందు (నకర్మణా న ప్రజయా ధనేన త్యాగేనైకే అమృతత్వ మానశుః) కూడ సమస్త కర్మలను త్యజించుటయే మంచిదని వక్కాణించబడినది. అటులే వాజసనేయ శ్రుతి (ఏతావదరే ఖల్వమృతత్వమ్) కూడ మోక్షమునకు జ్ఞానమే తప్ప కర్మసాధనము కాదని చెప్పుచున్నది (21).

విద్యాసమత్వేన తు దర్శితస్త్వయా
క్రతుర్న దృష్టాంత ఉదాహృతః సమః.
ఫలైః పృథక్త్వాద్బహుకారకైః క్రతుః
సంసాధ్యతే జ్ఞానమతో విపర్యయమ్. 22

"నీవు జ్ఞానముతో సమానమైనదని యజ్ఞాదుల దృష్టాంతము నిచ్చితివి, అది సరికాదు. ఏలయన రెండిటి ఫలములు భిన్నభిన్నములు. యజ్ఞము (హోత, ఋత్విజుడు, ఉద్గాత, యజమాని మొదలగు) బహుళ కారకములతో సిద్ధించునది. జ్ఞానము ఇందులకు భిన్నము. కారకాదుల అపేక్షలేనిది (22).

సప్రత్యవాయో హ్యహమిత్యనాత్మధీ-
రజ్ఞప్రసిద్ధా న తు తత్త్వదర్శినః.
తస్మాద్బుధైస్త్యాజ్యమవిక్రియాత్మభి-
ర్విధానతః కర్మ విధిప్రకాశితమ్. 23

"కర్మత్యాగము చేసిన నేను ప్రాయశ్చిత్తము చేసికొనవలెను అన్న అనాత్మబుద్ధి అజ్ఞానులకు మాత్రమే కలుగును. తత్త్వజ్ఞానులను కలుగదు. ఈ విధముగ వికారరహితమగు చిత్తము కలిగి బోధము నందియున్న పురుషుడు విహితకర్మల సైతము విధి పూర్వకముగా పరిత్యజించవలెను (23).

శ్రద్ధాన్వితస్తత్త్వమసీతి వాక్యతో
గురోః ప్రసాదాదపి శుద్ధమానసః.
విజ్ఞాయ చైకాత్మ్యమథాత్మజీవయోః
సుఖీ భవేన్మేరురివాప్రకమ్పనః. 24

"పిమ్మట శుద్ధచిత్తుడై శ్రద్ధాపూర్వకముగా గురుని కృపవలన 'తత్త్వమసి' వాక్యానుసారము ఆత్మ పరమాత్మల ఏకత్వము గ్రహించి మేరుపర్వతమువలె నిశ్చలుడై సుఖవంతుడు కావలెను (24).

ఆదౌ పదార్థావగతిర్హి కారణం
వాక్యార్థవిజ్ఞానవిధౌ విధానతః,
తత్త్వమ్పదార్థౌ పరమాత్మజీవకా-
వసీతి చైకాత్మ్యమథానయోర్భవేత్. 25

ప్రత్యక్పరోక్షాదివిరోధమాత్మనో-
ర్విహాయ సంగృహ్య తయోశ్చిదాత్మతామ్,
సంశోధితాం లక్షణయా చ లక్షితాం
జ్ఞాత్వా స్వమాత్మానమథాద్వయో భవేత్. 26

ఏకాత్మకత్వాజ్జహతీ న సమ్భవే
త్తథాజహల్లక్షణతా విరోధతః.
సోఽయమ్పదార్థావివ భాగలక్షణా
యుజ్యేత తత్త్వమ్పదయోరదోషతః. 27

ఇందు ప్రతి వాక్యము యొక్క అర్థము తెలియుటలో తొలుత అందలి పదముల అర్థజ్ఞానమే కారణమగుట తొలి నియమము. 'తత్' 'త్వమ్' పదములు వరుసగా పరమాత్ముడు ఆత్మకు వాచకములు. రెంటిలో ఆత్మ ప్రత్యక్ (అంతఃకరణ సాక్షి) పరమాత్మ పరోక్ష (ఇంద్రియాతీత)ము. ఈ విరోధమును వదలిపెట్టి సంశోధితమగు లక్షణావృత్తిచే లక్షితమైన శుద్ధ చేతనత్వమును గ్రహించి తన స్వస్వరూపము నెరింగి ఏకీభావమును పొందవలయును (26). ఈ 'తత్' 'త్వమ్' అను రెండింటిలో చేతనత్వమున ఏకరూపమైన కారణమున 'జహతీ లక్షణావృత్తి' సంభవము కాదు. పరస్పరముగా ప్రత్యక, పరోక్షమనెడు వైరుధ్యము కారణముగా అజహల్లక్షణా వృత్తి కూడ కాజాలదు. కావున 'సోఽయమ్' (ఇది అదియే) లోని రెండు పదముల అర్థమువలె 'తత్' 'త్వమ్' పదములందుకూడ భాగత్యాగలక్షణావృత్తి నిర్దుష్టముగా సిద్ధమగును (27).

రసాదిపంచీకృతభూతసమ్భవం
భోగాలయం దుఃఖసుఖాదికర్మణామ్,
శరీరమాద్యన్తవదాదికర్మజం
మాయామయం స్థూలముపాధిమాత్మనః 28

సూక్ష్మం మనోబుద్ధిదశేన్ద్రియైర్యుతం
ప్రాణైరపంచీకృతభూతసమ్భవమ్
భోక్తుః సుఖాదేరనుసాధనం భవే-
చ్ఛరీరమన్యద్విదురాత్మనో బుధాః. 29

అనాద్యనిర్వాచ్యమపీహ కారణం
మాయాప్రధానం తు పరం శరీరకమ్,
ఉపాధిభేదాత్తు యతః పృథక్ స్థితం
స్వాత్మానమాత్మన్యవధారయేత్క్రమాత్. 30

''పృథివ్యాది పంచీకృత భూతములవలన ఉత్పన్నమై సుఖదుఃఖాది కర్మభోగములకు ఆశ్రయ స్థానమై పూర్వోపార్జితములైన కర్మలఫలముగా ప్రాప్తించునదై మాయామయము, ఆద్యంతమును అగు ఈ శరీరమును విజ్ఞులు ఆత్మయొక్క స్థూలమైన ఉపాధి అని చెప్పుదురు. మనస్సు, బుద్ధి, దశేంద్రియములు, పంచ ప్రాణములు అను (పదునేడు అంగములు) ఈ అపంచీకృత భూతముల వలన ఉత్పన్నమైన భోక్తకు సుఖదుఃఖాదులను అనుభవించుటకు సాధనముగా నుండు సూక్ష్మ శరీరమును ఆత్మయొక్క రెండవదేహముగా భావింతురు (28-29). అనాదియై, అనిర్వాచ్యమై మాయామయమైన కారణ శరీరమొకటి యున్నది. అది జీవునకు మూడవ దేహము. ఈ విధముగా ఉపాధి భేదములకంటె సర్వథా భిన్నముగా నుండు ఆత్మ స్వరూపమును క్రమముగా హృదయములో నిశ్చియము గావించుకొనవలెను (30).

కోశేష్వయం తేషు తు తత్తదాకృతి-
ర్విభాతి సంగాత్స్ఫటికోపలో యథా.
అసంగరూపోఽయమజో యతోఽద్వయో
విజ్ఞాయతేఽస్మిన్పరితో విచారితే. 31

స్ఫటికమువలె ఆత్మకూడా అన్నమయాది కోశములందు వాని సంపర్కమువలన తదాకారముగా కనవచ్చుచుండును. కావున దీనిని గురించి చక్కగా విచారము చేసిన, ఇది అద్వితీయమైన కారణమున సంగరహితము, జన్మరహితమైనదని నిశ్చితమగును (31).

బుద్ధేస్త్రిధా వృత్తిరపీహ దృశ్యతే
స్వప్నాదిభేదేన గుణత్రయాత్మనః.
అన్యోన్యతోఽస్మిన్వ్యభిచారతో మృషా
నిత్యే పరే బ్రహ్మణి కేవలే శివే. 32

దేహేంద్రియప్రాణమనశ్చిదాత్మనాం
సంఘాదజస్రం పరివర్తతే ధియః.
వృత్తిస్తమోమూలతయాఽజ్ఞలక్షణా
యావద్భవేత్తావదసౌ భవోద్భవః 33

''త్రిగుణాత్మకమైన బుద్ధికి స్వప్న, జాగ్రత్, సుషుప్తులనబడు మూడువిధముల వృత్తులు కనిపించుచున్నవి. కాని ఈ మూడువృత్తులయందు ప్రతియొకటి రెండవదానియందు కలియు కారణమున ఈ మూడును నిస్సంగుడు, కల్యాణరూపుడు, నిత్యుడుఅగు పరబ్రహ్మమునందు మిథ్యయైయున్నవి (32). బుద్ధియొక్క వృత్తియే దేహము, ఇంద్రియములు ప్రాణములు మనస్సు చేతనమైన ఆత్మ వీని సమూహరూపమున నిరంతరము పరివర్తితమగుచుండును. ఈ వృత్తి తమోగుణమువలన ఉత్పన్నమగు అజ్ఞానరూపమగునది. ఇది ఎంతవరకు ఉండునో అంతవరకే ఈ లోకములో జన్మ ప్రాప్తించును (33).

నేతిప్రమాణేన నిరాకృతాఖిలో
హృదా సమాస్వాదితచిద్ఘనామృతః.
త్యజేదశేషం జగదాత్తసద్రసం
పీత్వా యథాంభః ప్రజహాతి తత్ఫలమ్. 34

''నేతినేతి' మొదలగు శ్రుతివాక్యములవలన సమస్త సంసారము త్రోసివుచ్చి హృదయమున చిద్ఘనామృతమునాస్వాదించుచు సమస్త జగత్తును దాని సారరూపమగు 'సత్'ను గ్రహించి, ఇతరమును త్యజించి వేయవలెను. కొబ్బరి బొండమములోని నీరంత్రాగి దానిని వదలివేయువిధముగా విడచిపెట్టవలెను. ఆత్మ ఎన్నడు మరణింపదు. జన్మింపదు. క్షీణింపదు. వృద్ధి చెందదు. పురాతనము, సమస్త దేహేంద్రియాదులకన్న అతిశయము, ఉత్కృష్టము, సుఖస్వరూపము, స్వయంప్రకాశకము, సర్వగతము అద్వితీయము (35).

కదాచిదాత్మా న మృతో న జాయతే
న క్షీయతే నాపి వివర్ధతేఽనవః.
నిరస్తసర్వాతిశయః సుఖాత్మకః
స్వయంప్రభః సర్వగతోఽయమద్వయః. 35

ఏవంవిధే జ్ఞానమయే సుఖాత్మకే
కథం భవో దుఃఖమయః ప్రతీయతే.
అజ్ఞానతోఽధ్యాసవశాత్ప్రకాశతే
జ్ఞానే విలీయేత విరోధతః క్షణాత్. 36

''జ్ఞానమయము, సుఖస్వరూపమగు దానియందు ఈ దుఃఖమయమగు సంసారము ఎటుల కనవచ్చును? ఇది అధ్యాసము కారణముగా అజ్ఞానము వలననే కానవచ్చుచున్నది. జ్ఞానమువలన ఇది క్షణములో లీనమైపోవును. ఏలయన జ్ఞానమునకు అవిద్యకు విరోధమున్నది కదా! (36).

యదన్యదన్యత్ర విభావ్యతే భ్రమా-
దధ్యాసమిత్యాహురముం విపశ్చితః,
అసర్పభూతేఽహివిభావనం యథా
రజ్జ్వాదికే తద్వదపీశ్వరే జగత్. 37

విశల్పమాయారహితే చిదాత్మకే-
ఽహంకార ఏష ప్రథమః ప్రకల్పితః,
అధ్యాస ఏవాత్మని సర్వకారణే
నిరామయే బ్రహ్మణి కేవలే పరే. 38

ఇచ్ఛాదిరాగాదిసుఖాదిధర్మికాః
సదా ధియః సంసృతిహేతవః పరే,
యస్మాత్ప్రసుప్తౌ తదభావతః పరః
సుఖస్వరూపేణ విభావ్యతే హి నః. 39

అనాద్యవిద్యోద్భవబుద్ధిబిమ్బితో
జీవః ప్రకాశోఽయమితీర్యతే చితః,
ఆత్మాధియః సాక్షితయా పృథక్స్థితో
బుద్ధ్యాఽపరిచ్ఛిన్నపరః స ఏవ హి. 40

చిద్బిమ్బసాక్ష్యాత్మధియాం ప్రసంగత-
స్త్వేకత్ర వాసాదనలాక్తలోహవత్,
అన్యోన్యమధ్యాసవశాత్ప్రతీయతే
జడాఽజడత్వం చ చిదాత్మచేతసోః. 41

గురోః సకాశాదపి వేదవాక్యతః
సంజాతవిద్యానుభవో నిరీక్ష్య తమ్,
స్వాత్మానమాత్మస్థముపాధివర్జితం
త్యజేదశేషం జడమాత్మగోచరమ్. 42

ప్రకాశరూపోఽహమజోఽహమద్వయో -
ఽసకృద్విభాతోఽహమతీవ నిర్మలః,
విశుద్ధవిజ్ఞానఘనో నిరామయః
సమ్పూర్ణ ఆనన్దమయోఽహమక్రియః. 43

భ్రాంతివశమున ఒకదాని యందు మరొకటి గోచరించుట వలన విద్వాంసులు అధ్యాసము (ఆరోపణ) చెప్పిరి. త్రాటియందు సర్పము తోచునట్లు ఈశ్వరునియందు సంసారము తోచును (37). వికల్ప రహితము, మాయావిరహితము, సర్వకారణ భూతము, నిరామయము, అద్వితీయము, చిత్స్వరూపము నగు పరమాత్మ పరబ్రహ్మమునందు తొలుత ఈ అహంకార రూపమగు అధ్యాసమే కల్పితమగును. సర్వసాక్షియగు ఆత్మయందు ఇచ్ఛ, అనిచ్ఛ, రాగద్వేషములు, సుఖ దుఃఖములు మొదలగునవి బుద్ధివృత్తులు. ఇవియే జననమరణ రూప సంసారమునకు కారణము. ఏలయనగా సుషుప్తియందు వీని అభావదశ వలన ఆత్మ సుఖస్వరూపము తెలియుచున్నది కదా! (39).

''అనాదియగు అవిద్యవలన ఉత్పన్నమైన బుద్ధి యందు ప్రతిబింబించిన ఈ చేతనయొక్క ప్రకాశమే 'జీవుడు' నబడుచున్నది. బుద్ధికి సాక్షి అయిన ఆత్మ దానికన్న భిన్నమైనది. ఆ పరమాత్మ బుద్ధిచేత అపరిచ్ఛిన్నము, పరము (40). అగ్నిచేత తప్తమైన లోహమువలె చిదాభాసము. సాక్షి, ఆత్మ (శరీరము) బుద్ధి ఒకేచోట ఉన్న కారణమున అన్యోన్య అధ్యాసవశక్రమమున బుద్ధిలోని జడత్వము ఆత్మలో, ఆత్మలోని చైతన్యము బుద్ధియందు ప్రతీతమగును. అనగా అగ్నితప్తమైన ఇనుపగుండు, అగ్ని, లోహము, తాదాత్మ్యము చెందియుండుటచే లోహముయొక్క ఆకారము అగ్నిలో, అగ్నియొక్క ఉష్ణత లోహములో అగుపించును. ఆ విధముగనే బుద్ధి ఆత్మల తాదాత్మ్యము కారణముగా ఆత్మయొక్క చేతనత్వము బుద్ధి యందు, బుద్ధి యొక్క జడత్వము ఆత్మయందు కనిపించును. కావున అధ్యాసవశమున బుద్ధి మొదలు శరీరము వరకు, అనాత్మ వస్తువులనే ఆత్మయని భావించుట జరుగుచున్నది (41). ఆచార్యునివద్దనుండి వేదవాక్యములచే ఆత్మజ్ఞాన అనుభవము పొందినమీదట, హృదయస్థమైన ఉపాధిరహిత మైన, ఆత్మను సాక్షాత్కరించుకొని, ఆత్మరూపమున ప్రతీత మగు దేహాది సమస్త జడ పదార్థములను పరిత్యజించి వేయవలయును (42).

సదైవ ముక్తోఽహమచిన్త్యశక్తిమా-
నతీన్ద్రియజ్ఞానమవిక్రియాత్మకః.
అనన్తపారోఽహమహర్నిశం బుధై-
ర్విభావితోఽహం హృది వేదవాదిభిః. 44

నేను ప్రకాశ స్వరూపుడను, అజన్ముడను, అద్వితీయుడను, స్వయం ప్రకాశుడను, అత్యంత నిర్మలుడను, విశుద్ధ విజ్ఞానఘనుడను, నిరామయుడను, దేశకాలాది అపరిఛిన్నుడను, ఆనంద స్వరూపుడను, కర్తృత్వాభిమాన రహితుడను, ముక్తుడను, అచింత్యశక్తిశాలిని, అతీంద్రియుడను, జ్ఞానస్వరూపిని, అవికారిని, అనంతపారుడను అని వేదవిదులు అహర్నిశము నన్ను హృదయమున చింతింతురు (44). ఈ విధముగా సర్వథా ఆత్మనుగూర్చి అఖండ వృత్తితో చింతించువాని అంతఃకరణములో ఉన్న విశుద్ధ భావన, నియమ పూర్వకముగా సేవించిన ఔషధము రోగమును వలె, వెంటనే కారకాదులతో అవిద్యనెల్ల నశింపచేయును (45).

ఏవం సదాత్మానమఖండితాత్మనా
విచారమాణస్య విశుద్ధభావనా.
హన్యాదవిద్యామచిరేణ కారకై
రసాయనం యద్వదుపాసితం రుజః. 45

వివిక్త ఆసీన ఉపారతేన్ద్రియో
వినిర్జితాత్మా విమలాంతరాశయః.
విభావయేదేకమనన్యసాధనో
విజ్ఞానదృక్కేవల ఆత్మసంస్థితః. 46

''ఆత్మచింతన చేయువాడు ఏకాంతమున ఇంద్రియములను వాని వ్యాపారములనుండి మరలించి, అంతఃకరణమును అధీనము గావించి కూర్చుండి ఆత్మలో స్థితుడై, నిర్వికల్పసమాధిలో కేవలము జ్ఞానదృష్టిలో ఒక్క ఆత్మనే భావన చేయవలయును (46). ఈ విశ్వము పరమాత్మరూపమని భావించుకొని దీనిని ఈ సర్వకారణరూపమైన ఆత్మలో లీనము గావింప వలెను. ఈ విధముగా పూర్ణ చిదానంద స్వరూపావస్థితి నందినవానికి బాహ్యవస్తు పరిజ్ఞానము కాని, ఆంతరిక వస్తు పరిజ్ఞానము కాని ఉండనేరదు (47). సమాధిస్థితి (బ్రహ్మాకారకవృత్తి) ప్రాప్తించుటకు పూర్వము ఈ సమస్త చరాచర జగత్తును కేవలము ఓంకారమాత్రమైయున్నది అని భావింప వలయును. ఈ లోకము వాచ్యము, ఓంకారము వాచకము అనునది – అజ్ఞాన కారణముననే ప్రతీతమగును. జ్ఞానము కలిగిన పిదప ఇదేదియు ఉండదు (48). ఓంకారమునందలి 'అ' కారము విశ్వమునకు ('జాగ్రత్' అభిమానికి) వాచకము 'ఉ' కారము తైజస (స్వప్నమునకు అభిమాని) వాచకము, 'మ' కారము ప్రాజ్ఞ (సుషుప్తి అభిమాని) వాచకమని చెప్పబడినది. ఈ స్థితి సమాధిని పొందుటకు పూర్వస్థితి. తత్త్వదృష్టితో చూచిన ఈ భేదము ఏదియు లేదు (49).

విశ్వం యదేతత్పరమాత్మదర్శనం
విలాపయేదాత్మని సర్వకారణే.
పూర్ణశ్చిదానందమయోఽవతిష్ఠతే
న వేద బాహ్యం న చ కించిదాన్తరమ్. 47

పూర్వం సమాధేరఖిలం విచింతయే-
దోంకారమాత్రం సచరాచరం జగత్.
తదేవ వాచ్యం ప్రణవో హి వాచకో
విభావ్యతేఽజ్ఞానవశాన్న బోధతః. 48

అకారసంజ్ఞః పురుషో హి విశ్వకో
హ్యుకారకస్తైజస ఈర్యతే క్రమాత్.
ప్రాజ్ఞో మకారః పరిపఠ్యతేఽఖిలైః
సమాధిపూర్వం న తు తత్త్వతో భవేత్. 49

విశ్వం త్వకారం పురుషం విలాపయే-
దుకారమధ్యే బహుధా వ్యవస్థితమ్,
తతో మకారే ప్రవిలాప్య తైజసం
ద్వితీయవర్ణం ప్రణవస్య చాంతిమే. 50

మకారమప్యాత్మని చిద్ఘనే పరే
విలాపయేత్ప్రాజ్ఞమపీహ కారణమ్,
సోఽహం పరం బ్రహ్మ సదా విముక్తిమ-
ద్విజ్ఞానదృఙ్ముక్త ఉపాధితోఽమలః. 51

నానావిధములుగా ఉన్న 'అ'కార రూప విశ్వరూపుని 'ఉ' కార మందు లీనము గావింపవలెను. ఉకారమును అంతిమవర్ణమగు మకార మందు లీనము గావింపవలెను (50). కారణాత్మ ప్రాజ్ఞరూప మకారమును చిద్ఘనరూప పరమాత్మయందు లీనము గావింపవలెను. అంతేగాక నిత్యముక్తుడు, విజ్ఞాన స్వరూపుడు, ఉపాధి రహితుడు, నిర్మలుడు అగు పరబ్రహ్మము నేనే యని తలపవలయును (51).

ఏవం సదా జాతపరాత్మభావనః
స్వానందతుష్టః పరివిస్మృతాఖిలః,
ఆస్తే స నిత్యాత్మసుఖప్రకాశకః
సాక్షాద్విముక్తోఽచలవారిసింధువత్. 52

ఏవం సదాభ్యస్తసమాధియోగినో
నివృత్తసర్వేంద్రియగోచరస్య హి,
వినిర్జితాశేషరిపోరహం సదా
దృశ్యో భవేయం జితషడ్గుణాత్మనః. 53

ధ్యాత్వైవమాత్మానమహర్నిశం ముని-
స్తిష్ఠేత్సదా ముక్తసమస్తబంధనః,
ప్రారబ్ధమశ్నన్నభిమానవర్జితో
మయ్యేవ సాక్షాత్ప్రవిలీయతే తతః. 54

''ఈ విధముగా నిరంతరముగా పరమాత్మ భావన చేయుచు కొనసాగగా, ఆత్మానందమగ్నుడై సమస్త దృశ్య ప్రపంచమును విస్మరించునట్టి స్థితికి చేరి నిత్యమైన ఆత్మానందానుభవమును పొందునట్టి జీవన్ముక్తుడైన యోగి తరంగములు లేని సముద్రమువలె సాక్షాత్తు ముక్త స్వరూపుడు అగుచున్నాడు (52). ఈ విధముగా నిరంతరము సమాధియోగము నభ్యసించువానికి, సంపూర్ణముగా ఇంద్రియ గోచర విషయములు నివృత్తము లయినచో కామక్రోధాది సమస్త శత్రువులను జయించెడి వానికి, షడింద్రియముల నియమించగలిగినవానికి, నా సాక్షాత్కారము నిరంతరము ప్రాప్తించుచునేయుండును (53). ఈ విధముగా అహర్నిశము ఆత్మచింతనమే చేయుచుండువాడు సర్వదా సమస్తబంధములు బాసి యుండవలయును. కర్తృత్వ భోక్తృత్వ అభిమానమును విడిచి, ప్రారబ్ధకర్మఫలమును అనుభవించవలెను. అంతమున సాక్షాత్తు నాయందే లీనమగును (54).

ఆదౌ చ మధ్యే చ తథైవ చాంతతో
భవం విదిత్వా భయశోకకారణమ్,
హిత్వా సమస్తం విధివాదచోదితం
భజేత్స్వమాత్మానమథాఖిలాత్మనామ్. 55

ఆత్మన్యభేదేన విభావయన్నిదం
భవత్యభేదేన మయాత్మనా తదా,
యథా జలం వారినిధౌ యథా పయః
క్షీరే వియద్వ్యోమ్న్యనిలే యథానిలః. 56

''సంసారమునకు మొదలు, మధ్య, తుదలందు సకల విధములగు భయశోకములకు కారణమని తెలిసి సమస్త వేదవిదిత కామ్యకర్మలను త్యజించవలెను. సమస్త ప్రాణుల అంతరాత్మరూపమగు తన ఆత్మనే భజించ వలెను (55). సముద్రములో జలము, పాలలో పాలు, మహాకాశములో ఆకాశము, వాయువులో వాయువు కలసి ఏకమైపోవు విధముగా ఈ సమస్త ప్రపంచమును తన ఆత్మతోడి అభిన్నరూపముగా చింతించునట్టి జీవుడు పరమాత్మనగు నాతోడ అభిన్నభావముతో నిలచియుండును (56).

ఇత్థం యదీక్షేత హి లోకసంస్థితో
జగన్మృషైవేతి విభావయన్మునిః.
నిరాకృతత్వాచ్ఛ్రుతియుక్తిమానతో
యథేందుభేదో దిశి దిగ్భ్రమాదయః. 57

ఈ జగత్తు అంతయు శ్రుతిచే, యుక్తులచే ప్రమాణములచే ఆత్మకాదని త్రోసివుచ్చబడిన కారణమున ఒక్క చంద్రునియందు ఇద్దరు చంద్రుల భ్రాంతి, ఒక దిక్కునందు మరియొకదిక్కు అనెడి భ్రాంతివలె మిథ్యయే యగును. ఇట్టి భావనతోనే సాధకుడు లోకవ్యవహారమందుండి లోకమును చూడవలెను (57).

యావన్న పశ్యేదఖిలం మదాత్మకం
తావన్మదారాధనతత్పరో భవేత్.
శ్రద్ధాలురత్యూర్జితభక్తిలక్షణో
యస్తస్య దృశ్యోఽహమహర్నిశం హృది. 58

లోకమంతయు నా రూపముగా కానలేనంతవరకు పురుషుడు సర్వదా నన్ను ఆరాధించవలెను. శ్రద్ధాళువు, అత్యుత్తమభక్తి గలవాడగు వానికి తన హృదయములో సర్వదా నా సాక్షాత్కారము కలుగుచునేయుండును (58).

రహస్యమేతచ్ఛ్రుతిసారసంగ్రహం
మయా వినిశ్చిత్య తవోదితం ప్రియ.
యస్త్వేతదాలోచయతీహ బుద్ధిమాన్
స ముచ్యతే పాతకరాశిభిః క్షణాత్. 59

"ప్రియుతముడా! సమస్త శ్రుతులసారమగు ఈ రహస్యమును నేను నిశ్చయించి తెలిపితిని. దీనిని మననము గావించునతడు తత్క్షణమే సమస్త పాపముల నుండి ముక్తుడగును (59). సోదరా! కానవచ్చు జగత్తు మాయ. దీనిని చిత్తమునుండి తొలగించుకొని, నా భావనతో శుద్ధచిత్తుడై, సుఖియై, ఆనందపూర్ణుడవై, క్లేశశూన్యుడవగుము" (60).

భ్రాతర్యదీదం పరిదృశ్యతే జగ-
న్మాయైవ సర్వం పరిహృత్య చేతసా.
మద్భావనాభావితశుద్ధమానసః
సుఖీ భవానందమయో నిరామయః. 60

యః సేవతే మామగుణం గుణాత్పరం
హృదా కదా వా యది వా గుణాత్మకం,
సోఽహం స్వపాదాంచితరేణుభిః స్పృశన్
పునాతి లోకత్రితయం యథా రవిః. 61

"తన చిత్తమున గుణాతీతమగు నిర్గుణ రూపమును గాని, సగుణ రూపమును గాని సేవించునట్టి పురుషుడు నా రూపమే యగును. అతడు తన చరణ రజ స్పర్శచే సూర్యునివలె సర్వలోకములను పవిత్రము చేయును (61). సాటిలేని యీ జ్ఞానము సమస్త శ్రుతుల సారము. వేదాంతవేద్యములగు పాదాంబుజములుగల నాచే ఉటంకించబడినది. శుద్ధ భక్తి సంపన్నుడై ఎవరు దీనిని శ్రద్ధాపూర్వకముగా పఠించునో, అతనికి నా మాటల యందు ప్రీతి జనించిన యెడల అతడు నా రూపమునే పొందును" (62).

విజ్ఞానమేతదఖిలం శ్రుతిసారమేకం
వేదాంతవేద్యచరణేన మయైవ గీతమ్.
యః శ్రద్ధయా పరిపఠేద్ గురుభక్తియుక్తో
మద్రూపమేతి యది మద్వచనేషు భక్తిః. 62

ఇది శ్రీమదధ్యాత్మరామాయణాంతర్గత ఉమామహేశ్వరసంవాదములో ఉత్తరకాండ పంచమ సర్గము ॥5॥

---- ★★★★ ----

ఓం

# షష్ఠ సర్గము

## లవణాసుర వధ - శ్రీరామ అశ్వమేధము - కుశలవ సమాగమము

శ్రీమహాదేవ ఉవాచ

ఏకదా మునయః సర్వే యమునాతీరవాసినః,
ఆజగ్ము రాఘవం ద్రష్టుం భయాల్లవణరక్షసః. 1

కృత్వాగ్రే తు మునిశ్రేష్ఠం భార్గవం చ్యవనం ద్విజాః,
అసంఖ్యాతాః సమాయాతా రామాదభయకాంక్షిణః. 2

తాన్పూజయిత్వా పరయా భక్త్యా రఘుకులోత్తమః,
ఉవాచ మధురం వాక్యం హర్షయన్మునిమండలమ్. 3

కరవాణి మునిశ్రేష్ఠాః కిమాగమనకారణమ్,
ధన్యోఽస్మి యది యూయం మాం ప్రీత్యా
ద్రష్టుమిహాగతాః. 4

దుష్కరంచాపి యత్కార్యం భవతాంతత్కరోమ్యహమ్,
ఆజ్ఞాపయన్తు మాం భృత్యం బ్రాహ్మణాదైవతం హి మే.
5

తచ్ఛ్రుత్వా సహసా హృష్టశ్చ్యవనో వాక్యమబ్రవీత్,
మధునామా మహాదైత్యః పురా కృతయుగే ప్రభో. 6

ఆసీదతీవ ధర్మాత్మా దేవబ్రాహ్మణపూజకః,
తస్య తుష్టో మహాదేవో దదౌ శూలమనుత్తమమ్. 7

ప్రాహ చానేన యం హంసి స తు భస్మీభవిష్యతి,
రావణస్యానుజా భార్యా తస్య కుంభీనసీ శ్రుతా. 8

తస్యాం తు లవణో నామ రాక్షసో భీమవిక్రమః,
ఆసీద్దురాత్మా దుర్ధర్షో దేవబ్రాహ్మణహింసకః. 9

పీడితాస్తేన రాజేంద్ర వయం త్వాం శరణం గతాః,
తచ్ఛ్రుత్వా రాఘవోఽప్యాహ మా
భీర్వో మునిపుంగవాః. 10

శ్రీ మహాదేవుడు ఇట్లు పలికెను - ''ఓ పార్వతీ! ఒకనాడు యమునాతటమందు ఉండెడి మునిజనులు అందరు లవణాసుర భయముచే రాఘవుని శరణు వేడిరి (1). తమకు భార్గవుడగు చ్యవనుని, మునిశ్రేష్ఠుని ముందిడుకొని, అసంఖ్యాకులగు ఆ బ్రాహ్మణులు రాముని నుండి అభయమును కాంక్షించుచు వచ్చి చేరిరి (2). రఘుకులోత్తముడు వారినందరను భక్తితో పూజించి, ముని మండలమును ఆనందపరచుచు ఈ మధురమగు మాట చెప్పెను (3) -''మునిశ్రేష్ఠులారా! నేను చేయవలసినది ఏమి! మీ ఆగమన కారణమేమి! నన్ను ప్రేమతో చూచుటకు తాము వచ్చిన నేను ధన్యుడను గదా! (4) మీకొరకై ఏ పని చేయవలెనన్నను దుష్కరమైనను నేను చేయుదును. ఈ భృత్యుని నన్ను ఆజ్ఞాపించుడు. బ్రాహ్మణులే కదా నాకు దైవతములు (5)''.

అది విని సంతోషించి వెంటనే చ్యవనుడీ మాట చెప్పెను - ''ప్రభో! గత కృతయుగమునుండి మధువు పేరిట గొప్పరాక్షసుడు జీవించియున్నాడు. అతడు ధర్మాత్ముడు. దేవ బ్రాహ్మణ పూజానిరతుడు. అతని తపమునకు మెచ్చి మహాదేవుడు అతనికి ఉత్తమమగు శూలము నిచ్చెను (6-7).

'వత్సా! నీవు ఎవరిపై ప్రయోగించిన వారు భస్మ మగుదురని' అతనికి మాట చెప్పెను. అతని భార్య రావణుని చెల్లెలు కుంభీనసి యను పేరు గలది (8). వారికి లవణాసురుడను భీమవిక్రముడగు రాక్షసుడు సంతానముగా కలిగెను. వాడు దురాత్ముడు దుర్ధర్షుడు, దేవబ్రాహ్మణ హింసకుడు (9). వానిచేత పీడింపబడి, రాజేంద్రా! మేము నిన్ను శరణు కోరితిమి'. ఈ మాట విని రాముడు ఇట్లనెను ''మునిపుంగవులారా! భయము వీడుడు! లవణుని నాశనము చేయుదును. భయము శోకము వీడి వెడలుడు''. ఇట్లు చెప్పి సోదరులను ఇట్లడిగెను - ''ఎవరు మీయందు

లవణం నాశయిష్యామి గచ్ఛంతు విగతజ్వరాః,
ఇత్యుక్త్వా ప్రాహ రామోఽపి భ్రాతౄన్ కో వా హనిష్యతి. 11

లవణం రాక్షసం దద్యాద్బ్రాహ్మణేభ్యోఽభయం మహత్,
తచ్ఛ్రుత్వా ప్రాంజలిః ప్రాహ భరతో రాఘవాయ వై. 12

అహమేవ హనిష్యామి దేవాజ్ఞాపయ మాం ప్రభో,
తతో రామం నమస్కృత్య శత్రుఘ్నో వాక్యమబ్రవీత్. 13

లక్ష్మణేన మహత్కార్యం కృతం రాఘవ సంయుగే,
నందిగ్రామే మహాబుద్ధిర్భరతో దుఃఖమన్వభూత్. 14

అహమేవ గమిష్యామి లవణస్య వధాయ చ,
త్వత్ప్రసాదాద్రఘుశ్రేష్ఠ హన్మ్యాం తం రాక్షసం యుధి. 15

తచ్ఛ్రుత్వా స్వాంకమారోప్య శత్రుఘ్నంశత్రుసూదనః,
ప్రాహాద్యైవాభిషేక్ష్యామి మధురారాజ్యకారణాత్. 16

ఆనాయ్య చ సుసమ్భారాన్ లక్ష్మణేనాభిషేచనే,
అనిచ్ఛంతమపి స్నేహాదభిషేకమకారయత్. 17

దత్త్వా తస్మై శరం దివ్యం రామః శత్రుఘ్నమబ్రవీత్,
అనేన జహి బాణేన లవణం లోకకంటకమ్. 18

స తు సమ్పూజ్య తచ్ఛూలం గేహే గచ్ఛతి కాననమ్,
భక్షణార్థం తు జంతూనాం నానాప్రాణివధాయ చ. 19

స తు నాయాతి సదనం యావద్వనచరో భవేత్,
తావదేవ పురద్వారి తిష్ఠత్వం ధృతకార్ముకః. 20

లవణాసురుని వధించి యీ బ్రాహ్మణులకు అభయము నీయుదురు?'' అది విని భరతుడు అంజలించి యిట్లు చెప్పెను (10-12)- ''ప్రభో! దేవా! వానిని నేను సంహరించెదను, నన్ను ఆజ్ఞాపింపుడు''. అంతట శత్రుఘ్నుడు రామునికి నమస్కరించి యీ మాట చెప్పెను - ''రాఘవా! లక్ష్మణునిచేత అహవరంగమున అమోఘము అగు కార్యములు సాధింపబడెను. మహాబుద్ధిమంతుడగు భరతుడు నందిగ్రామమున దుఃఖమే యనుభవించెను (13-14).

రఘుశ్రేష్ఠా! లవణాసురవధకై నేనే వెడలుదును. నీ యనుగ్రహమున యుద్ధమందు ఆ రాక్షసుని వధించివైచెదను (15)''. అదివిని శత్రుసూదనుడగు రాముడు శత్రుఘ్నుని ఒడిలో కూర్చుండబెట్టుకొని ఇట్లనెను - ''ఇపుడే ఇతనికి మధురారాజ్యాభిషేకము చేయుదును'' (16). లక్ష్మణునిచే సర్వసంభారములు తెప్పించి శత్రుఘ్నునకు ఇచ్ఛ లేకున్నను, పరమప్రీతితో అభిషేకించెను (17).

రాముడంత దివ్యమగు శరమును యిచ్చి శత్రుఘ్నునితో యిట్లు చెప్పెను - ''లోకకంటకు డగు లవణాసురుని ఈ బాణముతో చంపుము'' (18).

అతడు (లవణుడు) అతని శూలమును ఇంటిలో పూజించి ( ఉంచి), జంతువులను భక్షించుటకు నానాప్రాణుల వధకు అడవికి పోవుచుండును (19).

వాడు వనసంచారము పూర్తిచేసి గాని యింటికి మరలిరాడు. అందువలన ఈ లోపలనే ధృతకార్ముకుడవై ద్వారమునందే కాచియుండుము (20).

యోత్స్యతే స త్వయా క్రుద్ధస్తదా వధ్యో భవిష్యతి,
తం హత్వా లవణం క్రూరం తద్వనం మధుసంజ్ఞితమ్. 21

నివేశ్య నగరం తత్ర తిష్ఠత్వం మేఽనుశాసనాత్,
అశ్వానాం పంచసాహస్రం రథానాం చ తదర్ధకమ్. 22

గజానాం షట్శతానీహ పత్తీనామయుతత్రయమ్,
ఆగమిష్యతి పశ్చాత్త్వమగ్రే సాధయ రాక్షసమ్. 23

వాడు క్రుద్ధుడై నీతో యుద్ధము చేయును. అతడు నీచేత వధింపబడి తీరును. క్రూరుడగు లవణుని వధించి, ఆ వనమునకు మధునామమును నగరము స్థాపించి నా ఆనతితో నీవు అక్కడ నివసింపుము. అయిదువేల గుఱ్ఱములు, రెండువేల ఆయిదువందల రథములు, ఆరువందల ఏనుగులు, ముప్పది వేల పదాతులు నీవెంట రాగలరు. నీవు ముందు నడచి రాక్షసుని సాధింపుము (21-23)".

ఇత్యుక్త్వామూర్ధ్న్యవఘ్రాయ ప్రేషయామాస రాఘవః,
శత్రుఘ్నం మునిభిః సార్ధమాశీర్భిరభినన్ద్య చ. 24

ఇట్లు చెప్పి మూర్ధమును మూర్కొని రాముడు శత్రుఘ్నుని మునులతో, ఆశీర్వాదములతో, అభినందనలతో పంపెను (24).

శత్రుఘ్నోఽపి తథా చక్రే యథా రామేణ చోదితః,
హత్వా మధుసుతంయుద్ధేమధురామకరోత్పురీమ్. 25

స్ఫీతాం జనపదాం చక్రే మధురాం దానమానతః,
సీతాపి సుషువే పుత్రౌ ద్వౌ వాల్మీకేరథాశ్రమే. 26

మునిస్తయోర్నామ చక్రే కుశో జ్యేష్ఠోఽనుజో లవః,
క్రమేణ విద్యాసంపన్నౌ సీతాపుత్రౌ బభూవతుః. 27

ఉపనీతౌ చ మునినా వేదాధ్యయనతత్పరౌ,
కృత్స్నం రామాయణం ప్రాహ కావ్యం
బాలకయోర్మునిః. 28

రాఘవుడు చెప్పినట్లే శత్రుఘ్నుడు చేసెను. మధుసుతుని లవణాసురుని వధించి మధురాపురి స్థాపించెను (25). దానములతో, మానములతో మధురా నగరమును సర్వసమృద్ధవంతమగు నగరముగా తీర్చిదిద్దెను. అట సీతయు వాల్మీకి ఆశ్రమములో ఇద్దరు పుత్రులను ప్రసవించెను (26). ముని జ్యేష్ఠునికి కుశుడని, కనిష్ఠునికి లవుడని నామకరణము చేసెను. సీతాపుత్రులు క్రమముగా విద్యా సంపన్నులైరి (27). మునిచే ఉపనీతులై వేదాధ్యయన తత్పరులైరి. ఆ బాలకులకు మునీంద్రుడు రామాయణ కావ్యమంతయు సంపూర్తిగా అభ్యసింపచేసెను (28)".

శంకరేణ పురా ప్రోక్తం పార్వత్యై పురహారిణా,
వేదోపబృంహణార్థాయ తావగ్రాహయత ప్రభుః 29

కుమారౌ స్వరసమ్పన్నౌ సుందరావశ్వినావివ,
తంత్రీతాలసమాయుక్తౌ గాయన్తౌ చేరతుర్వనే. 30

పూర్వము త్రిపురాసురవైరియగు శంకరుడు పార్వతికై చెప్పినగాథను, వేదములోని తాత్పర్యార్థము వివరించుటకై వాల్మీకి వారిచేత వల్లె వేయించెను (29). కవలలు, స్వరజ్ఞానము కలవారు, అశ్వినుల వలె సుందరులు, తంత్రీలయయుతముగా గానము చేయుచు వారు ఆశ్రమముల తిరిగెడివారు (30).

తత్ర తత్ర మునీనాం తౌ సమాజే సురరూపిణౌ,
గాయంతావథితో దృష్ట్వా విస్మితా
మునయోఽబ్రువన్. 31

గంధర్వేష్వివ కిన్నరేషు భువి వా దేవేషు దేవాలయే
పాతాలేష్వథవా చతుర్ముఖగృహే లోకేషు సర్వేషు చ,
అస్మాభిశ్చిరజీవిభిశ్చిరతరం దృష్ట్వా దిశః సర్వతో
నాజ్ఞాయీదృశగీతవాద్యగరిమా నాదర్శి నాశ్రావి చ. 32

ఏవం స్తువద్భిరఖిలైర్మునిభిః ప్రతివాసరమ్,
ఆసాతే సుఖమేకాన్తే వాల్మీకేరాశ్రమే చిరమ్. 33

అథ రామోఽశ్వమేధాదీంశ్చకార బహుదక్షిణాన్,
యజ్ఞాన్ స్వర్ణమయీం సీతాం విధాయ విపులద్యుతిః.
34

తస్మిన్వితానే ఋషయః సర్వే రాజర్షయస్తథా,
బ్రాహ్మణాః క్షత్రియా వైశ్యాః సమాజగ్ముర్దిదృక్షవః. 35

వాల్మీకిరపి సంగృహ్య గాయంతౌ తౌ కుశీలవౌ,
జగామ ఋషివాటస్య సమీపం మునిపుంగవః. 36

తత్రైకాంతే స్థితం శాంతం సమాధివిరమే మునిమ్,
కుశః పప్రచ్ఛ వాల్మీకిం జ్ఞానశాస్త్రం కథాంతరే. 37

భగవన్ శ్రోతుమిచ్ఛామి సంక్షేపాద్భవతోఽఖిలమ్,
దేహినః సంసృతేర్బంధః కథముత్పద్యతే దృఢః. 38

కథం విముచ్యతే దేహీ దృఢబంధాద్భవాభిధాత్,
వక్తుమర్హసి సర్వజ్ఞ మహ్యం శిష్యాయ తే మునే. 39

వాల్మీకి రువాచ

శృణు వక్ష్యామి తే సర్వం సంక్షేపాద్బంధమోక్షయోః,
స్వరూపం సాధనం చాపి మత్తః శ్రుత్వా యథోదితమ్.
40

అచ్చటచ్చట మునీంద్రుల సమూహములందు దివ్యరూపులగు వారిద్దరు ఈ గాథను గానము చేయుచుండగా విని చూచి, ఆశ్చర్యముతో మునులు ఇట్లనిరి (31)– ''దీర్ఘాయులమగు మేము ఎన్నియో ప్రదేశములు చూచియుంటిమి. భూలోకములందు, గంధర్వ కిన్నరులయందు, స్వర్గమునందలి దేవతాదులందు, పాతాళమునందు, అన్ని లోకములందు, సత్యలోకమునందు, ప్రత్యక్షముగా, పరోక్షముగా అన్నిచోట్ల కర్ణాకర్ణిగా కూడా ఈ విధమైనట్టి గీత వాద్యగరిమ ఎరిగియుండలేదు, చూచి యుండలేదు, వినియుండలేదు కూడా!'' (32).

ఈ విధముగా మునులచే అనుదినము అభినందించబడుచు, ఏకాంతమగు వాల్మీకి ఆశ్రమమున వారు చాలకాలము సుఖముగా నుండిరి (33). ఇక్కడ పరమ తేజస్వంతుడగు రాముడు స్వర్ణమయమగు సీతాప్రతిమను నిలిపి, బహు దక్షిణలతో, అశ్వమేధ యాగములు ఎన్నింటినో చేసెను (34). ఆ యజ్ఞశాలలో అందరు ఋషులు, రాజర్షులు, బ్రాహ్మణ క్షత్రియ వైశ్యాదులు యజ్ఞము చూడవచ్చిరి (35).

వాల్మీకి కూడా గానవిద్య నెరిగిన వారిద్దరిని కుశలవులను తీసికొని అటకు వచ్చి, ఋషులుండు వాటికా ప్రాంతమున విడిసియుండెను (36). అచ్చట ఏకాంతమందు శాంతుడై, సమాధి (ధ్యాన) దశ చాలించి, విశ్రాంతి యందున్న (కథాగానము మధ్య) వాల్మీకిని కుశుడు జ్ఞాన శాస్త్రమును గురించి ఇట్లు అడిగెను (37).

''భగవన్! జీవునికి సంసారముతో సుదృఢమగు బంధనము ఎటుల ఏర్పడును? ఈ భవమను పేరు గల దృఢబంధమునుండి ఎటుల విడివడగలడు? ఇదంతయు సంక్షేపముగా మీనుండి వినదలచితిని. సర్వజ్ఞా! తెలియజెప్పుడు. మునీశ్వరా! మీ శిష్యుడనగు నన్ను అనుగ్రహింపుడు'' (38–39).

వాల్మీకి ఇట్లు చెప్పెను – ''వినుము! సంక్షేపముగా బంధమోక్షముల స్వరూపమును, సాధనములను నీకు చెప్పెదను. అవి నా వద్దనుండి విని, చెప్పిన రీతిలో (40),

తథైవాచర భద్రం తే జీవన్ముక్తో భవిష్యసి,
దేహ ఏవ మహాగేహమదేహస్య చిదాత్మనః. 41

తస్యాహంకార ఏవాస్మిన్మంత్రీ తేనైవ కల్పితః,
దేహగేహాభిమానం స్వం సమారోప్య చిదాత్మని. 42

తేన తాదాత్మ్యమాపన్నః స్వచేష్టితమశేషతః,
విదధాతి చిదానందే తద్వాసితవపుః స్వయమ్. 43

తేన సంకల్పితో దేహీ సంకల్పనిగడావృతః,
పుత్రదారగృహాదీని సంకల్పయతి చానిశమ్. 44

సంకల్పయన్స్వయం దేహీ పరిశోచతి సర్వదా,
త్రయస్తస్యాహమో దేహ అధమోత్తమమధ్యమాః 45

తమః సత్త్వరజ స్సంజ్ఞా జగతః కారణం స్థితేః,
తమోరూపార్థి సంకల్పాన్నిత్యం తామసచేష్టయా. 46

అత్యంతం తామసో భూత్వా కృమికీటత్వమాప్నుయాత్
సత్త్వరూపో హి సంకల్పో ధర్మజ్ఞానపరాయణః. 47

అదూరమోక్షసామ్రాజ్యః సుఖరూపో హి తిష్ఠతి,
రజోరూపో హి సంకల్పో లోకే స వ్యవహారవాన్. 48

పరితిష్ఠతి సంసారే పుత్రదారానురంజితః,
త్రివిధం తు పరిత్యజ్య రూపమేతన్మహామతే. 49

సంకల్పం పరమాప్నోతి పదమాత్మపరిక్షయే,
దృష్టీః సర్వాః పరిత్యజ్య నియమ్య మనసా మనః 50

సబాహ్యాభ్యంతరార్థస్య సంకల్పస్య క్షయం కురు,
యది వర్షసహస్రాణి తపశ్చరసి దారుణమ్. 51

పాతాలస్థస్య భూస్థస్య స్వర్గస్థస్యాపి తేఽనఘ,
నాన్యః కశ్చిదుపాయోఽస్తి సంకల్పోపశమాదృతే. 52

అనాబాధేఽవికారే స్వే సుఖే పరమపావనే.
సంకల్పోపశమే యత్నం పౌరుషేణ పరం కురు. 53

అట్లే ఆచరింపుము! నీకు మంగళమగుగాక! జీవన్ముక్తుడవు కాగలవు! దేహమన్నదే లేని చిదాత్మకు ఈ దేహమే పెద్ద యిల్లు. వానిచేతనే కల్పించుకొనబడిన మంత్రి వాని అహంకారము. ఈ మంత్రి తన దేహ గేహాభిమానమును చిదాత్మయందు ఆరోపించుకొని, దానితో తాదాత్మ్యత చెంది, తన చేష్టలను చిదానందరూపమగు ఆత్మయందు ఆరోపించుచున్నారు. దానివలన సంకల్పించబడి, దేహి యగువాడు సంకల్పములను సంకెళ్లలో బంధింపబడు చున్నాడు. నిరంతరము పుత్ర దార గృహాదులు సంకల్పించు కొనుచున్నాడు (41-44). దేహి యగువాడు స్వయముగా సంకల్పించి సర్వదా శోకించును. అహంకారము మూడు రకములు – అధమము, ఉత్తమము, మధ్యమము. ఇవి తమస్, సత్త్వ, రజములని గుర్తించినవి. ఇవియే సంసారమునకు కారణములు. తమోరూప సంకల్పముల వలన తామసచేష్ట చేసి, అత్యంతతామసుడై క్రమముగా క్రిమికీటకాది రూపములు పొందును. సత్త్వరూప సంకల్పుడు ధర్మజ్ఞాన పరాయణుడై, మోక్షసామ్రాజ్యము నకు అతి చేరువగానై, సుఖరూపుడుగా నిలచును. రజోరూపసంకల్పము కలిగినవాడు లోకమునందు వ్యవహారములు నడిపించువాడై పుత్ర దారాదుల చేత ఆనందింపబడును, సంసారమునందే మునిగిపోవును. అందువలన ఓ బుద్ధిమంతుడా! ఈ మూడురకముల సంకల్పములను పూర్తిగా వదలినవాడు చిత్తము లయమై పోగా పరమపదము పొందుచున్నాడు. అన్నిరకముల ఆలోచనలు వదలిపెట్టి మనస్సుతో మనస్సును నియంత్రించి (45-50), బాహ్య అభ్యంతరములందున్న సంకల్పములు క్షయము చేయుము. వేలాదిసంవత్సరములు పాతాళ మందుగాని, భూతలమందు గాని, స్వర్గమునందు గాని, అనఘుడా! దారుణమగు తపస్సు చేసినను, సంకల్ప ఉపశమనముతప్ప వేరు ఉపాయము కానరాదు (51-52). కావున నాయనా! దుఃఖరహితము, అవికారము, సర్వ సుఖదాయకము, పరమపావనము అగు సంకల్పశాంతి కొరకే అత్యంత జాగరూకుడవై, సాహసివై ప్రయత్నించుము. సకలభావములు (దేహేంద్రియములు) వానియొక్క

సంకల్పతంతౌ నిఖిలా భావాః ప్రోతాః కిలానఘ,
భిన్నే తంతౌ న జానీమః క్వయాంతి విభవాః పరాః. 54

సంబంధిత పదార్థములు (విషయములు) సంకల్పమను అంతస్సూత్రముతో గ్రుచ్చబడియున్నవి. అట్టి తంతువు త్రెళ్లిపోయినపుడు భౌతిక వైభవముల (భావముల) గతి ఏమగునో ఎవరెరుగుదురు! (53-54).

నిః సంకల్పో యథాప్రాప్త
వ్యవహారపరో భవ,
క్షయే సంకల్పజాలస్య
జీవో బ్రహ్మత్వమాప్నుయాత్. 55

సంకల్పరహితుడవై యథాప్రాప్తమగు కార్యముల వ్యవహరింపుము! సంకల్పముల జాలము (వల, సమూహము) క్షీణించగా జీవుడు బ్రహ్మత్వమును పొందును (55).

అధిగతపరమార్థతాముపేత్య
ప్రసభమపాస్య వికల్పజాలముచ్చైః
అధిగమయ పదం తదద్వితీయం
వితతసుఖాయ సుషుప్తచిత్తవృత్తిః. 56

"పరమార్థజ్ఞానమును అధికరించి, మనమున నిలిపి, వికల్పములను అన్నింటిని పూర్తిగా తొలగించుకొని, చిత్తవృత్తిని లయమొందించి విస్తరమగు అఖండ సుఖము కొరకై (బ్రహ్మానందానుభూతికై) ఆ అద్వితీయ పదమును పొందుము (56)"

ఇది శ్రీమదధ్యాత్మరామాయణాంతర్గత ఉమామహేశ్వరసంవాదములో ఉత్తరకాండ షష్ఠ సర్గము ||6||

---- ★★★★ ----

ఓం

# సప్తమ సర్గము

## కుశలవుల రామాయణ గానము - సీతా భూ ప్రవేశము, శ్రీరాముని ఉపదేశము

శ్రీమహాదేవ ఉవాచ

వాల్మీకినా బోధితోఽసౌ కుశః సద్యో గతభ్రమః,
అన్తర్ముక్తో బహిః సర్వమనుకుర్వంశ్చచార సః. 1

వాల్మీకిరపి తౌ ప్రాహ సీతాపుత్రౌ మహాధియౌ,
తత్ర తత్ర చ గాయంతౌ పురే వీథిషు సర్వతః. 2

రామస్యాగ్రే ప్రగాయేతాం శుశ్రూషుర్యది రాఘవః,
న గ్రాహ్యం వై యువాభ్యాం తద్యది కించిత్ప్రదాస్యతి. 3

ఇతి తౌ చోదితౌ తత్ర గాయమానౌ విచేరతుః,
యథోక్తమృషిణా పూర్వం తత్ర తత్రాభ్యగాయతామ్. 4

తాం స శుశ్రావ కాకుత్స్థః పూర్వచర్యాం తతస్తతః,
అపూర్వపాఠజాతిం చ గేయేన సమభిప్లుతామ్. 5

బాలయో రాఘవః శ్రుత్వా కౌతూహలముపేయివాన్,
అథ కర్మాంతరే రాజా సమాహూయ మహామునీన్. 6

రాజ్ఞశ్చైవ నరవ్యాఘ్రః పణ్డితాంశ్చైవ నైగమాన్,
పౌరాణికాన్ శబ్దవిదో యే చ వృద్ధా ద్విజాతయః. 7

ఏతాన్సర్వాన్సమాహూయ గాయకౌ సమవేశయత్,
తే సర్వే హృష్టమనసో రాజానో బ్రాహ్మణాదయః. 8

రామం తౌ దారకౌ దృష్ట్వా విస్మితా హ్యనిమేషణాః,
అవోచన్ సర్వ ఏవైతే పరస్పరమథాగతాః. 9

ఇమౌ రామస్య సదృశౌ బింబాద్బింబమివోదితౌ,
జటిలౌ యది న స్యాతాం న చ వల్కలధారిణౌ. 10

విశేషం నాధిగచ్ఛామో రాఘవస్యానయోస్తదా,
ఏవం సంవదతాం తేషాం విస్మితానాం పరస్పరమ్. 11

శ్రీ మహాదేవుడు ఇట్లనెను - ''ఓ పార్వతీ! వాల్మీకి చేత అట్లు వివరింపబడిన కుశుడు వెంటనే భ్రమనంతయు తొలగించుకొని, అంతఃకరణ (సంకల్ప) ముక్తుడై బాహ్యముగా (యథాప్రాప్తములగు) వ్యవహారములు ఆచరింపసాగెను (1). ధీశాలురగు సీతకుమారులకిద్దరకు వాల్మీకి యిట్లు చెప్పెను - ''ఈ నగరమున వాడల వీధుల అందందు గానము చేయుచు, క్రమముగా రాముని సన్నిధి యందు కూడా రాముడు మీ సేవలు అంగీకరించు అవకాశ మున్న, గానము చేయుదురు గాక! అతడు ఏదైనను యివ్వబోయినచో తీసికొనవలదు! (2-3)''

ఈ విధముగా చెప్పబడి, వారిరువురు అచ్చటచ్చట గానము చేయుచు పురమున తిరుగాడిరి. వాల్మీకి ఎచ్చటెచ్చట గానము చేయుడనెనో అచ్చటచ్చట గానము చేసిరి (4). వారిద్దరు తన పూర్వచర్యను (చరిత్రమును) అపూర్వమగు పదబంధరీతితో, తంత్రీలయ సమన్వితము గానము చేయుచున్నారని రాముడు వినెను (5). అతడు ఆ పిల్లల విషయమునందు కుతూహలము కలవాడయ్యెను. అంతట యజ్ఞకర్మావకాశమున వాల్మీకి మహామునిని ప్రత్యేకముగా ఆహ్వానించెను. యజ్ఞము చూడవచ్చిన రాజులను, పండితులను, వైదికులను, పౌరాణికులను సారస్వత వేత్తలను, వృద్ధులను, ద్విజులను అందరిని రాముడు ఆహ్వానించి, గాయకులను ప్రవేశపెట్టించెను. రాజసమూహము, బ్రాహ్మణాదులు ప్రహృష్టమనస్కులై, రాముని, కవలలను చూచి ఆశ్చర్యపడి, రెప్పలు పడక దృష్టినిలిపి, పరస్పరము అందరు ఇటుల మాటలాడు (గుసగుసలాడు) కొనసాగిరి - ''వీరు జడలు ధరింపక వల్కలములు ధరింపక యుండిన శ్రీరామునితోడి సౌందర్యరాశులు. రామబింబమునకు వీరు ప్రతిబింబములు. రాఘవునికి వీరికి భేదము తెలియుట లేదు''. ఇటుల వారు విస్మితులై జనాంతికముగా మాటలాడుచుండగానే మునిబాలకులిద్దరు గానమునకు ఉపక్రమించిరి.



శ్రీరామచంద్రుని ముందు కుశలవులు రామగాథను వినిపించుట

ఉపచక్రమతుర్గాతుం తావుభౌ మునిదారకౌ,
తతః ప్రవృత్తం మధురం గాంధర్వమతిమానుషమ్. 12

శ్రుత్వా తన్మధురం గీతమపరాహ్ణే రఘూత్తమః,
ఉవాచ భరతం చాభ్యాం దీయతామయుతం వసు. 13

దీయమానం సువర్ణం తు న తజ్జగృహతుస్తదా,
కిమనేన సువర్ణేన రాజన్నౌ వన్యభోజినౌ. 14

ఇతి సంత్యజ్య సందత్తం జగ్మతుర్మునిసన్నిధిమ్,
ఏవం శ్రుత్వా తు చరితం రామః స్వస్యైవ విస్మితః. 15

అంతట మధురము అతి మానుషమగు గాంధర్వ గానము యజ్ఞవాటికయందు వినిపించుట కొనసాగగా, ప్రొద్దువాలిన వేళవరకు రఘూత్తముడు మాధుర్యము నాలించి భరతునితో ''వీరికి పదివేల సువర్ణముద్ర లీయబడు గాక!'' అని పలికెను (7-13). ఇచ్చెడి సువర్ణమును వారు పరిగ్రహించలేదు. ''రాజా! వన్యభోజనుల మగు మాకు సువర్ణములతో పని యేమి?'' అని ధనమును అచ్చటనే వదలిపెట్టి వారు మునిసన్నిధికి వెడలిరి. రాముడు తన చరిత్రమువిని తానే ఆశ్చర్యపడెను (14-15).

జ్ఞాత్వా సీతాకుమారౌ తౌ శత్రుఘ్నం చేదమబ్రవీత్,
హనూమన్తం సుషేణం చ విభీషణమథాంగదమ్. 16

భగవంతం మహాత్మానం వాల్మీకిం మునిసత్తమమ్,
ఆనయధ్వం మునివరం ససీతం దేవసమ్మితమ్. 17

అస్యాస్తు పర్షదో మధ్యే ప్రత్యయం జనకాత్మజా,
కరోతు శపథం సర్వే జానంతు గతకల్మషామ్. 18

సీతాం తద్వచనం శ్రుత్వా గతాః సర్వేఽతివిస్మితాః,
ఊచుర్యథోక్తం రామేణ వాల్మీకిం రామపార్షదాః. 19

వారిద్దరు సీత కుమారులని తెలిసి రాముడు శత్రుఘ్న, హనుమ, సుషేణ, విభీషణ, అంగద ప్రముఖులతో ఇట్లు చెప్పెను (16) - ''మహాత్ముడు, మునీంద్రుడు వాల్మీకి భగవానుని దేవతాస్తుతిపాత్ర యందు సీతను తోడుకొని రప్పింపుడు! (17). ఈ పారిషదుల మధ్య విశ్వాసము కల్పించుటకే జానకి శపథము చేయుగాక! అందరు సీత కళంకము లేనిదిగా తెలియ గలరు!''. ఈ మాట వినగానే అందరు ఆశ్చర్యచకితు లైరి. రాముడన్న మాటలను పార్షదులు (సుగ్రీవాదులు) వాల్మీకికి చెప్పిరి (19).

రామస్య హృద్గతం సర్వం జ్ఞాత్వా వాల్మీకిరబ్రవీత్,
శ్వః కరిష్యతి వై సీతా శపథం జనసంసది. 20

యోషితాం పరమం దైవం పతిరేవ న సంశయః,
తచ్ఛ్రుత్వా సహసా గత్వా సర్వే ప్రోచుర్మునేర్వచః. 21

రాఘవస్యాపి రామోఽపి శ్రుత్వా మునివచస్తథా,
రాజానో మునయః సర్వే శృణుధ్వమితి చాబ్రవీత్. 22

సీతాయాః శపథం లోకా విజానంతుశుభాశుభమ్,
ఇత్యుక్తా రాఘవేణాథ లోకాః సర్వే దిదృక్షవః. 23

బ్రాహ్మణాః క్షత్రియా వైశ్యాః శూద్రాశ్చైవ మహర్షయః
వానరాశ్చ సమాజగ్ముః కౌతూహలసమన్వితాః. 24

రాముని హృదయము పూర్తిగా తెలిసిన వాల్మీకి ఇట్లు చెప్పెను - ''జనులు అందరు చూచుచుండగా సీత శపథమును రేపు చేయగలదు (20). నిస్సంశయముగా స్త్రీలకు పతియేకదా పరమదైవతము!''. అదివిని వేగమే పోయి అందరు మునిచెప్పిన మాటలు రామునకు చెప్పిరి (21). రఘువంశసంజాతుడై యుండినను (సీత హృదయమునందు) రమించు దివ్యతత్త్వము కలవాడై యుండియు, రాముడు మునిమాట విని రాజులను మునులను ''అందరు వినుడు'' అనుచు ఈ మాట చెప్పెను (22) - ''సీతా శపథమును విని, లోకములన్నియు శుభాశుభములు తెలియుదురు గాక!''. ఇట్లు చెప్పబడిన రాఘవుని మాటలకు అందరు చూడ నిశ్చయించి బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్రులు, మహర్షులు, వానరులు, లోకులందరు కుతూహలముతో వచ్చి చేరిరి (24).

తతో మునివరస్తూర్ణం ససీతః సముపాగమత్,
అగ్రతస్తమృషిం కృత్వా యాంతీ కించిదవాఙ్ముఖీ. 25

కృతాంజలిర్బాష్పకణ్ఠా సీతా యజ్ఞం వివేశ తమ్,
దృష్ట్వాలక్ష్మీమివాయాంతీం బ్రహ్మాణమనుయాయినీమ్ 26

వాల్మీకేః పృష్ఠతః సీతాం సాధువాదో మహానభూత్,
తదా మధ్యే జనౌఘస్య ప్రవిశ్య మునిపుంగవః. 27

సీతాసహాయో వాల్మీకిరితి ప్రాహ చ రాఘవమ్,
ఇయం దాశరథే సీతా సువ్రతా ధర్మచారిణీ. 28

అపాపా తే పురా త్యక్తా మమాశ్రమసమీపతః,
లోకాపవాదభీతేన త్వయా రామ మహావనే. 29

ప్రత్యయం దాస్యతే సీతా తదనుజ్ఞాతుమర్హసి,
ఇమౌ తు సీతాతనయావిమౌ యమలజాతకౌ. 30

సుతౌ తు తవ దుర్ధర్షౌ తథ్యమేతద్బ్రవీమి తే,
ప్రచేతసోఽహం దశమః పుత్రో రఘుకులోద్వహ. 31

అనృతం న స్మరామ్యుక్తం తథేమౌ తవ పుత్రకౌ,
బహూన్వర్షగణాన్ సమ్యక్తపశ్చర్యా మయా కృతా. 32

నోపశ్నీయాం ఫలం తస్యా దుష్టేయం యది మైథిలీ,
వాల్మీకినైవముక్తస్తు రాఘవః ప్రత్యభాషత. 33

ఏవమేతన్మహాప్రాజ్ఞ యథా వదసి సువ్రత,
ప్రత్యయో జనితో మహ్యం తవ వాక్యైరకిల్బిషైః. 34

లంకాయామపి దత్తో మే వైదేహ్యా ప్రత్యయో మహాన్
దేవానాం పురతస్తేన మందిరే సంప్రవేశితా. 35

సేయం లోకభయాద్బ్రహ్మన్నపాపాపి సతీ పురా,
సీతా మయా పరిత్యక్తా భవాంస్తత్ క్షంతుమర్హతి. 36

మమైవ జాతౌ జానామి పుత్రావేతౌ కుశీలవౌ,
శుద్ధాయాం జగతీమధ్యే సీతాయాం ప్రీతిరస్తు మే. 37

అంతట మునివరుడు సీతను తోడ్కొని వచ్చెను. ముందుగా వాల్మీకి నడువ, వెనుక తలవాల్చికొని కన్నుల నీరునిండ, కృతాంజలియై సీత యజ్ఞవాటికకు చేరిన అపుడు, బ్రహ్మ వెనుక నడచివచ్చు లక్ష్మివలె వాల్మీకిని అనుసరించు సీతను చూచి, సాధువాదముల నాదము చెలరేగెను. ఆ జనసముద్రము మధ్య వాల్మీకి ప్రవేశించెను (25-27).

సీతకు సహాయుడగు వాల్మీకి రాఘవునితో ఇట్లనెను - ''దాశరథీ! ఈమె సీత. సువ్రత. ధర్మచారిణి. రామా! ఈమె ఒకపుడు గొప్ప అడవిలో నా ఆశ్రమసమీపములో నీచేత, లోకాపవాదభీతితో, విడువ బడినది (28-29). నీకు నమ్మకము కలిగింప నెంచు చున్నది. అనుజ్ఞ యిత్తువుగాక! వీరిరువురు సీతాతనయులు. వీరిద్దరు కవలలు. దుర్ధర్షుడవగు నీ సంతానమే వీరిరువురు. ఇది తథ్యము. నేను చెప్పుచున్నాను. రఘువంశతిలకా! ప్రచేతస వంశమున నేను పదియవ వాడను. నేను అబద్ధము చెప్పినట్లుగా జ్ఞప్తి లేదు. వీరు నీ పుత్రులే. చాలా సంవత్సర సమూహముల కాలము నాచే తపస్సు జరుపబడినది. మైథిలియందు ఏ దోషమున్నను ఆ తపస్సుల ఫలము నాకు కలుగకుండుగాక!''. వాల్మీకి చేత ఇట్లు చెప్పబడిన రాముడు తిరిగి సమాధానమిచ్చెను (30-33).

''మహాప్రాజ్ఞా! సువ్రతా! మీరు పలికినది యుక్తము. దోషరహితములగు మీ పలుకుల వలన నమ్మకము నాకు కలిగినది (34). లంకానగరములో కూడ సకలదేవతల ముందు వైదేహి ఇంతకన్నను ఘోరమగు రీతి పరీక్షింపబడి, నమ్మించినది. అందువలననే అయోధ్య రాజమందిరమున ప్రవేశింపచేయబడినది. బ్రహ్మర్షీ! ఈమె సతి అయినను, నిష్కలంక అయినను, ఈ సీత లోకాపవాదభయముననే నాచేత విడువబడినది. అందులకు మీరు నన్ను క్షమింపగలరు! గానకళాభిజ్ఞులగు ఈ పుత్రులు నాకు జన్మించినవారే యని ఎరుగుదును. ఈ సభలో పరిశుద్ధురాలయిన సీతయందు నాకు ప్రీతి యున్నదని తెలియుదురు గాక!'' (35-37).

దేవాః సర్వే పరిజ్ఞాయ రామాభిప్రాయముత్సుకాః
బ్రహ్మాణమగ్రతః కృత్వా సమాజగ్ముః సహస్రశః. 38

ప్రజాః సమాగమన్ హృష్టాః సీతా కౌశేయవాసినీ,
ఉదఙ్ముఖీ హ్యధోదృష్టిః ప్రాంజలిర్వాక్యమబ్రవీత్.
39

రామాదన్యం యథాహం వై మనసాపి న చింతయే.
తథా మే ధరణీ దేవీ వివరం దాతుమర్హతి. 40

తథా శపంత్యాః సీతాయాః ప్రాదురాసీన్మహాద్భుతమ్.
భూతలాద్దివ్యమత్యర్థం సింహాసనమనుత్తమమ్. 41

నాగేంద్రైర్ధ్రియమాణం చ దివ్యదేహై రవిప్రభం.
భూదేవీ జానకీం దోర్భ్యాం గృహీత్వా
స్నేహసంయుతా. 42

స్వాగతం తామువాచైనామాసనే సంన్యవేశయత్.
సింహాసనస్థాం వైదేహీం ప్రవిశంతీం రసాతలమ్. 43

నిరంతరా పుష్పవృష్టిర్దివ్యా సీతామవాకిరత్.
సాధువాదశ్చ సుమహాన్ దేవానాం పరమాద్భుతః. 44

ఊచుశ్చ బహుధా వాచో హ్యంతరిక్షగతాః సురాః.
అంతరిక్షే చ భూమౌ చ సర్వే స్థావరజంగమాః. 45

వానరాశ్చ మహాకాయాః సీతాశపథకారణాత్.
కేచిచ్చింతాపరాస్తస్థు కేచిద్ధ్యానపరాయణాః. 46

కేచిద్రామం నిరీక్షంతః కేచిత్సీతామచేతసః.
ముహూర్తమాత్రం తత్సర్వం తూష్ణీంభూతమచేతనమ్.
47

సీతాప్రవేశనం దృష్ట్వా సర్వం సమ్మోహితం జగత్,
రామస్తు సర్వం జ్ఞాత్వైవ భవిష్యత్కార్యగౌరవమ్. 48

అజానన్నివ దుఃఖేన శుశోచ జనకాత్మజామ్.
బ్రహ్మణా ఋషిభిః సార్ధం బోధితో రఘునందనః. 49

ప్రతిబుద్ధ ఇవ స్వప్నాచ్చకారానన్తరాః క్రియాః.
విససర్జ ఋషీన్ సర్వానృత్విజో యే సమాగతాః. 50

దేవతలందరు రామాభిప్రాయమును తెలిసికొని ఉత్సుకులై, బ్రహ్మను ముందిడుకొని వేలాదిగా తరలివచ్చిరి (38). ప్రజలందరు ఆనందముతో అచ్చట గుమికూడిరి. *పట్టుకౌశేయాంబరధారిణియై ఉత్తరదిక్కునకు తిరిగి, అధోముఖియై అంజలించుచు ఇట్లు చెప్పెను (39) - "ఓ భూమాతా! రాముని దక్క వేరొకరిని నేను మనసుతోనైన తలచియుండనిదాననైన, అమ్మా! నాకు మార్గమీయ తగుదువు!" (40). ఇట్లు సీత శపథము చేయుచుండగనే అద్భుతము సంభవించెను. భూతలము నుండి దివ్యము, అద్భుతము, దివ్యదేహులగు నాగరాజులచే మోయబడుచు, అంతటా రవిప్రభలు వెలుగ, ఒక ఉత్తమ సింహాసనము వెలువడెను. భూదేవి చేతులతో జానకిని ప్రేమపూర్వకముగా గ్రహించి ఆమెకు స్వాగతము పలికి, సింహాసనముపై కూర్చుండబెట్టు కొనెను. సింహాసనమున నున్న, సీత రసాతలము ప్రవేశించుచుండగా ఆమెపై నిరంతరాయముగా దివ్యపు పుష్పవృష్టి కురిసెను. పరమాద్భుతముగా దేవతల సాధువాదములు రేగినవి (41-44).

అంతరిక్షమున సురలు ఆశ్చర్యమున ఏవేవో మాటలాడసాగిరి. అంతరిక్షమున భూమియందు స్థావర జంగమములు మహాకాయులగు వానరులు, అందరు సీత శపథముమగురించి కొందరు చింతించుచుండగా, కొందరు చింతనలో మునిగిరి. కొందరు రాముని వంక, కొందరు సీత (వెడలగా మిగిలిన శూన్యము) వంక చేష్టలుడిగి నిరీక్షింపసాగిరి. ముహూర్తమాత్రములో అంతట స్తబ్ధమగు స్థితి ఏర్పడినది (45-47). సీత భూప్రవేశము చూచి, జగత్తు అంతయు దిగ్భ్రాంతి చెందినది. రాముడు భవిష్యత్కార్యగరిమ సర్వము ఎరిగియు, ఎరుగనివానివలె, దుఃఖముతో సీత గురించి విలపించెను. రఘునందనుడు అంత ఋషులతో బ్రహ్మతో అశ్వాసించబడి, స్వప్నము నుండి మేలుకొన్నవానివలె యజ్ఞమున మిగిలిన ప్రక్రియలు పూర్తిచేసెను. ఋషులను అందరు ఋత్విక్కులను, యజ్ఞమునకు వచ్చినవారిని వీడుకొలిపెను (48-50).

తాన్ సర్వాన్ ధనరత్నాద్యైస్తోషయామాస భూరిశః,
ఉపాదాయ కుమారౌ తావయోధ్యామగమత్ప్రభుః. 51

వారందరను (ఋత్విక్కులను) విస్తృతముగా ధన రత్నాదులతో సంతోషింపచేసెను. తన కుమారులను తీసికొని అయోధ్య చేరుకొనెను (51).

తదాది నిస్పృహో రామః సర్వభోగేషు సర్వదా,
ఆత్మచింతాపరో నిత్యమేకాంతే సముపస్థితః. 52

ఏకాంతే ధ్యాననిరతే ఏకదా రాఘవే సతి,
జ్ఞాత్వా నారాయణం సాక్షాత్కౌసల్యా ప్రియవాదినీ. 53

భక్త్యాఽఽగత్య ప్రసన్నం తం ప్రణతా ప్రాహ హృష్టధీః,
రామ త్వం జగతామాదిరాదిమధ్యాంతవర్జితః. 54

పరమాత్మా పరానందః పూర్ణః పురుష ఈశ్వరః,
జాతోఽసి మే గర్భగృహే మమ పుణ్యాతిరేకతః. 55

అవసానే మమాప్యద్య సమయోఽభూద్రఘూత్తమ,
నాద్యాప్యబోధజః కృత్స్నో భవబంధో నివర్తతే. 56

ఇదానీమపి మే జ్ఞానం భవబంధనివర్తకమ్,
యథా సంక్షేపతో భూయాత్తథా బోధయ మాం విభో.
57

నాటినుండి రాముడు ఎల్లవేళలా ఏకాకిగా నుండుట, సర్వభోగములందు నిస్పృహుడగుట, ఆత్మ చింతాపరుడగుట సంభవమయ్యెను (52). ఏకాంతమందు ధ్యాననిరతుడై రాఘవుడుండగా ఒకనాడు ప్రియవాదిని యగు కౌసల్య, అతనిని నారాయణునిగా తెలిసి (53), భక్తితో వచ్చి ప్రసన్నుడగు అతనికి నమస్కరించి తృప్తమతి యగు నామె - ''రామా! నీవు జగత్తునకు మూలకారణుడవు. ఆది మధ్యాంతరహితుడవు (54). పరమాత్మవు. పరమానందుడవు. పూర్ణుడవు. పురుషుడవు. నియామకుడవు. నా పుణ్యవిశేషముచే నా గర్భమందు జనించినావు (55). నాకు జీవితమున అవసానదశలో సమయము ప్రాప్తించినదయ్యా రఘూత్తమా! ఇపుడైనను బోధింపబడినట్లయిన భవబంధములు పూర్తిగా వదలునా? అందువలన ఇపుడైనను భవబంధ నివర్తకమగు జ్ఞానమును సంక్షేపముగా ఎంత వీలుండునో అంతవరకైనను తెలుపుము ప్రభూ!'' అనెను (56-57).

నిర్వేదవాదినీమేవం
మాతరం మాతృవత్సలః,
దయాలుః ప్రాహ ధర్మాత్మా
జరాజర్జరితాం శుభామ్. 58

వృద్ధురాలు, శుభలక్షణురాలు, నిర్వేదముతో మాటలాడు తన తల్లిని చూచి మాతృవత్సలుడు, దయాలుడు, ధర్మాత్ముడు రాముడు ఇట్లు పలికెను (58).

మార్గాస్త్రయో మయా ప్రోక్తాః
పురా మోక్షాప్తిసాధకాః,
కర్మయోగో జ్ఞానయోగో
భక్తియోగశ్చ శాశ్వతః. 59

''అమ్మా! నావలన పూర్వము మోక్షప్రాప్తికి మూడు సనాతనమార్గములు ఉపదేశించబడినవి. అవి కర్మ, జ్ఞాన, భక్తి యోగములు (59).

భక్తిర్విభిద్యతే మాతస్త్రివిధా గుణభేదతః,
స్వభావో యస్య యస్తేన తస్య భక్తిర్విభిద్యతే. 60

''అమ్మా! గుణభేదమును ననుసరించి భక్తి మూడు విధములు. ఎవరి స్వభావ, గుణములెట్లుండునో, వారికి ఆవిధమగు భక్తి కలుగును (60).

యస్తు హింసాం సముద్దిశ్య దంభం మాత్సర్యమేవ వా,
భేదదృష్టిశ్చ సంరంభీ భక్తో మే తామసః స్మృతః. 61

''హింస, దంభము, మాత్సర్యములను పురస్కరించుకొని క్రోధపూర్వకముగ భేదదృష్టినుంచు వానిని తామసభక్తుడని అందురు. సలాభిసంధి కలవాడు, భోగముల కోరువాడు, ధన, యశఃకాముడు,

ఫలాభిసంధిర్భోగార్థీ ధనకామో యశస్తథా.
అర్చాదౌ భేదబుద్ధ్యా మాం పూజయేత్స తు రాజసః. 62

పరస్మిన్నర్పితం యస్తు కర్మ నిర్హరణాయ వా.
కర్తవ్యమితి వా కుర్యాద్భేదబుద్ధ్యా స సాత్త్వికః. 63

మద్గుణాశ్రయణాదేవ మయ్యనంతగుణాలయే.
అవిచ్ఛిన్నా మనోవృత్తిర్యథా గంగాంబునోఽంబుధౌ. 64

తదేవ భక్తియోగస్య లక్షణం నిర్గుణస్య హి.
అహైతుక్యవ్యవహితా యా భక్తిర్మయి జాయతే. 65

సా మే సాలోక్యసామీప్యసార్ష్టిసాయుజ్యమేవ వా.
దదాత్యపి న గృహ్ణంతి భక్తా మత్సేవనం వినా. 66

స ఏవాత్యంతికో యోగో భక్తిమార్గస్య భామిని.
మద్భావం ప్రాప్నుయాత్తేన అతిక్రమ్య గుణత్రయమ్. 67

మహతా కామహీనేన స్వధర్మాచరణేన చ.
కర్మయోగేన శస్తేన వర్జితేన విహింసనాత్. 68

మద్దర్శనస్తుతిమహాపూజాభిః స్మృతివందనైః.
భూతేషు మద్భావనయా సంగేనాసత్యవర్జనైః. 69

బహుమానేన మహతాం దుఃఖినామనుకంపయా.
స్వసమానేషు మైత్ర్యా చ యమాదీనాం నిషేవయా. 70

వేదాంతవాక్యశ్రవణాన్మమ నామానుకీర్తనాత్.
సత్సంగేనార్జవేనైవ హ్యహమః పరివర్జనాత్. 71

కాంక్షయా మమ ధర్మస్య పరిశుద్ధాంతరో జనః.
మద్గుణశ్రవణాదేవ యాతి మామఞ్జసా జనః. 72

యథావాయువశాద్గంధః స్వాశ్రయాద్ఘ్రాణమావిశేత్.
యోగాభ్యాసరతం చిత్తమేవమాత్మానమావిశేత్. 73

అర్చామూర్తులయందు భేదబుద్ధితో పూజించెడివానిని రాజస భక్తుడందురు. సర్వము పరమాత్మయందే అర్పించు మనసు కలిగిగాని, కర్మలు పాపక్షయములని గాని కర్తవ్యమని గాని ఈ విధమగు భేదబుద్ధితో కర్మ సాగించెడివాడు సాత్త్వికుడు (61-63). గంగ సముద్రమువంక ఎటుల పరుగిడునో, అదేరీతి నా గుణములనే ఆశ్రయించుటచేత, నా అనంత కల్యాణ గుణగణములందు నిరంతరాయముగ మనో వ్యాపారములు కలిగియుండుట, నిర్గుణ భక్తియోగమునకు ఉద్దిష్టమగు లక్షణము. నాయందు ఎవనికి అవ్యాజముగా (కారణ రహితముగా) అవ్యవహితముగా (అఖండమగు) భక్తి కలుగునో, అతనికి సాలోక్య, సామీప్య, సార్ష్టి, సాయుజ్యములు ఏదైన ప్రసాదించినను, అతడు నా సేవ తక్క మరొకటి కోరుకొనడు (64-66). దీనినే ఆత్యంతిక భక్తియోగమందురు. దీనివలన భక్తుడు గుణత్రయము దాటి నన్ను పొందును (67).

''సాధకుడు కోరికలను పూర్తిగా త్యజించుట వలన, స్వధర్మములు ఆచరించుటవలన, హింసావిదూరుడై ఉత్తమ కర్మయోగముద్వారా నా దర్శన, స్తుతి, పూజన, స్మరణ, వందన విధానముల వలన, సకల భూతము లందు నా భావన చేయుటవలన, నిస్సంగమువలన, అసత్యము వదలిపెట్టుటవలన, పెద్దలను గౌరవించుట, దుఃఖితులయెడ దయ జూపుట వలన, తనతో సమానులగువారితో మైత్రి చేయుటవలన, శమదమాదులు పాటించుట వలన, వేదాంతవాక్య శ్రవణము, నామ సంకీర్తనము, సత్సంగ, ఆర్జవ, నిరహంకార లక్షణముల వలన, భాగవత ధర్మములయందు కోర్కె కలిగియుండుట అను ఈ సాధనముల వలన ఎవని చిత్తము శుద్ధమైపోవునో ఆ పురుషుడు మద్గుణ శ్రవణము చేసినంతనే నన్ను సుకరముగా పొందగలడు (68-72).

''వాయువువలన ఆశ్రయమగు స్థానమునుండి గంధము నాసికయందు ప్రవేశించునట్లు, యోగాభ్యాస రతుని చిత్తము ఆత్మయందు ప్రవేశించును (73).

సర్వేషు ప్రాణిజాతేషు హ్యహమాత్మా వ్యవస్థితః,
తమజ్ఞాత్వా విమూఢాత్మా కురుతే కేవలం బహిః. 74

సమస్త ప్రాణులలో నేను ఆత్మరూపమున స్థితుడనైయున్నాను. మూఢులైనవారు అది తెలియక కేవలము బాహిర భావము కలిగియుందురు (74).

క్రియోత్పన్నైరనైకభేదైర్ద్రవ్యైర్మే నాంబ తోషణమ్,
భూతావమానినార్చాయామర్చితోఽహం న పూజితః. 75

తావన్మామర్చయేద్దేవం ప్రతిమాదౌ స్వకర్మభిః,
యావత్సర్వేషు భూతేషు స్థితం చాత్మని న స్మరేత్. 76

అమ్మా! అన్యులను తిరస్కరించువాడు, అనేకములగు క్రియలవలన, ద్రవ్యములవలన నన్ను అర్చించినప్పటికినీ అతని ద్వారా నేను అర్చింపబడను (75). సర్వభూతములయందు ఆత్మభావము కలుగనంత వరకు స్వకర్మానుష్ఠాన అనుసారముగా ప్రతిమాదులయందు నన్ను అర్చింపవలెను (76).

యస్తు భేదం ప్రకురుతే స్వాత్మనశ్చ పరస్య చ,
భిన్నదృష్టేర్భయం మృత్యుస్తస్య కుర్యాన్న సంశయః. 77

''ఆత్మ, పరమాత్మలందు ఎవడు భేదమును చూచునో, అట్టి భిన్నదృష్టివలన అతనికి మృత్యు భయము కలుగును. నిస్సందేహము (77).

మామతః సర్వభూతేషు పరిచ్ఛిన్నేషు సంస్థితమ్,
ఏకం జ్ఞానేన మానేన మైత్ర్యా చార్చేదభిన్నధీః. 78

చేతసైవానిశం సర్వభూతాని ప్రణమేత్సుధీః,
జ్ఞాత్వా మాం చేతనం శుద్ధం జీవరూపేణసంస్థితమ్. 79

తస్మాత్కదాచిన్నేక్షేత భేదమీశ్వరజీవయోః,
భక్తియోగో జ్ఞానయోగో మయా మాతరుదీరితః. 80

''కావున భిన్నభిన్నములుగా కన్పట్టు సకల ప్రాణులయందు పరమాత్మనగు నేనొక్కడనే ఉన్నానని తెలిసి అందరిని ఆదర భావముతో, మైత్రీభావముతో పూజించవలెను (78). శుద్ధచేతనుడనగు నేను జీవరూపమున నున్నానని తెలిసి, ధీమంతుడు సకల ప్రాణులకును మానసికముగా ప్రణమిల్లవలెను (79). కావున జీవేశ్వరులకు భేదమున్నదని తలపవలదు. మాతా! ఈ విధముగా భక్తి జ్ఞాన యోగములు నాచే చెప్పబడినవి (80).

ఆలంబ్యైకతరం వాపి పురుషః శుభమృచ్ఛతి,
తతోమాం భక్తియోగేన మాతః సర్వహృది స్థితమ్. 81

పుత్రరూపేణ వా నిత్యం స్మృత్వా శాంతిమవాప్స్యసి,
శ్రుత్వా రామస్య వచనం కౌసల్యానందసంయుతా. 82

రామం సదా హృది ధ్యాత్వా ఛిత్వా సంసారబంధనమ్,
అతిక్రమ్య గతిస్తిస్రోఽప్యవాప పరమాం గతిమ్. 83

''అమ్మా! వీనియందు ఒక్కదానిని అవలంబించి నను పురుషుడు శ్రేయస్సును పొందుచున్నాడు. అందువలన తల్లీ! నన్ను భక్తియోగముతో సర్వహృదయ నివాసుడనని గాని, పుత్రుడనని గాని, నిత్యము స్మరించి శాంతిని పొందుము''. రాముని ఈ మాటలు విని కౌసల్య ఆనందము పొంది (81-82), రామునే హృదయమున సదా స్మరించుచు సంసార బంధము ఛేదించుకొని మూడుమార్గములు అధిగమించి పరమగతి పొందినది (83).

కైకేయీ చాపి యోగం రఘుపతిగదితం
పూర్వమేవాధిగమ్య,
శ్రద్ధా భక్తిప్రశాంతా హృది రఘుతిలకం
భావయంతీ గతాసుః,
గత్వా స్వర్గం స్ఫురంతీ దశరథసహితా
మోదమానాఽవతస్థే.
మాతా శ్రీలక్ష్మణస్యాప్యతివిమలమతిః.
ప్రాప భర్తుః సమీపమ్. 84

కైకేయికూడా పూర్వము రఘుకులతిలకుడు తెలిపిన యోగవిధిని పాటించి, శ్రద్ధతో, భక్తితో, ప్రశాంత హృదయముతో, రఘుకుల తిలకుని భావించుచు, ప్రాణములు వదలి, ప్రకాశ వంతురాలై స్వర్గమున కేగి దశరథునితో ఆనందించుచు నిలిచెను. శ్రీయుతుడగు లక్ష్మణుని తల్లియగు సుమిత్రకూడ అతి విమలమతి యగుటచే భర్త సామీప్యమును పొందెను (84).

ఇది శ్రీమదధ్యాత్మరామాయణాంతర్గత ఉమామహేశ్వరసంవాదములో ఉత్తరకాండ సప్తమ సర్గము ॥7॥

---- ★★★★ ----

ఓమ్

# అష్టమ సర్గము

కాలునిరాక, లక్ష్మణ పరిత్యాగము మరియు ఆతడు స్వర్గమున కేగుట.

శ్రీమహాదేవ ఉవాచ

అథ కాలే గతే కస్మిన్ భరతో భీమవిక్రమః,
యుధాజితా మాతులేన వ్యాహూతోఽగాత్ససైనికః. 1

రామాజ్ఞయా గతస్తత్ర హత్వా గంధర్వనాయకాన్,
తిస్రః కోటీః పురే ద్వే తు నివేశ్య రఘునందన. 2

పుష్కరం పుష్కరావత్యాం తక్షం తక్షశిలాహ్వయే,
అభిషిచ్య సుతౌ తత్ర ధనధాన్యసుహృద్వృతౌ. 3

పునరాగత్య భరతో రామసేవాపరోఽభవత్,
తతఃప్రీతో రఘుశ్రేష్ఠో లక్ష్మణం ప్రాహ సాదరమ్. 4

ఉభౌ కుమారౌ సౌమిత్రే గృహీత్వా పశ్చిమాం దిశమ్,
తత్ర భిల్లాన్వినిర్జిత్య దుష్టాన్ సర్వాపకారిణః. 5

అంగదశ్చిత్రకేతుశ్చ మహాసత్త్వపరాక్రమౌ,
ద్వయోర్ద్వే నగరే కృత్వా గజాశ్వధనరత్నకైః. 6

అభిషిచ్య సుతౌ తత్ర శీఘ్రమాగచ్ఛ మాం పునః,
రామస్యాజ్ఞాం పురస్కృత్య గజాశ్వబలవాహనః. 7

గత్వా హత్వా రిపూన్ సర్వాన్ స్థాపయిత్వా కుమారకౌ,
సౌమిత్రిః పునరాగత్య రామసేవాపరోఽభవత్. 8

తతస్తు కాలే మహతి ప్రయాతే
రామం సదా ధర్మపథే స్థితం హరిమ్,
ద్రష్టుం సమాగాదృషివేషధారీ
కాలస్తతో లక్ష్మణమిత్యువాచ. 9

నివేదయస్వాతిబలస్య దూతం
మాం ద్రష్టుకామం పురుషోత్తమాయ,
రామాయ విజ్ఞాపనమస్తి తస్య
మహర్షిముఖ్యస్య చిరాయ ధీమన్. 10

శ్రీ మహాదేవుడు ఇట్లనెను - ''ఓ పార్వతీ! కొంత కాలము గడచిన పిమ్మట ఉగ్రవిక్రముడగు భరతుడు మేనమామ యుధాజిత్తు పిలువనంపగా, రాముని ఆనతితో ససైన్యముగా వెళ్లెను. అచట మూడుకోట్ల గంధర్వ నాయకులను హతమార్చి రెండుపురములు నిర్మించి తన కుమారులగు పుష్కరుని పుష్కరవతియందు, తక్షుని తక్షశిలయందు రాజులనుగా అభిషేకించి, ధనధాన్యములతో మిత్రబృందముతో వారిని సుసంపన్నము చేసి, తిరిగి వచ్చి రామునిసేవలో నిమగ్నుడాయెను. అంత రఘుకుల తిలకుడు లక్ష్మణుని పిలిచి సాదరముగా యిట్లు చెప్పెను (1-4) - ''సౌమిత్రీ! నీవు నీ కుమారులను ఇరువురను తోడ్కొని పశ్చిమదిశకు వెడలి దుష్టులు, అపకారశీలురగు అచటి భిల్లనాయకులను వధించి, రెండు నగరములలో అంగద చిత్రకేతువులను అభిషేకించి, ఆ రెండు నగరములను గజాశ్వ ధన రత్న పూర్ణములుగా చేసి, తిరిగి నా వద్దకు రమ్ము''. రామాజ్ఞ పురస్కరించుకొని గజాశ్వ బల వాహనములతో (5-7) వెడలి, శత్రువులను జయించి, ఇద్దరు కుమారులను స్థాపించి, సౌమిత్రి తిరిగివచ్చి, రాముని సేవలో నిమగ్నుడయ్యెను (8).

చాలాకాలము గడచిన పిదప ధర్మపథస్థితుడైన రామచంద్రుని రూపమున నున్న హరిని చూడ కాలుడు ఋషివేషధారియై వచ్చి లక్ష్మణునితో యిట్లనెను (9)–

''పురుషోత్తముని దర్శింప వచ్చిన అతిబలుని దూతను. ఆ మహర్షి విజ్ఞాపనను చాల సమయము రామునికి విజ్ఞాపన చేయవలసియున్నది. ధీమంతుడా! ఇది రామునికి తెలుపుము (10)''

తస్య తద్వచనం శ్రుత్వా సౌమిత్రిస్త్వరయాఽన్వితః,
ఆచచక్షేఽథ రామాయ స సంప్రాప్తం తపోధనమ్. 11

ఏవం బ్రువంతం ప్రోవాచ లక్ష్మణం రాఘవో వచః,
శీఘ్రం ప్రవేశ్యతాం తాత మునిః సత్కారపూర్వకమ్. 12

లక్ష్మణస్తు తథేత్యుక్త్వా ప్రావేశయత తాపసమ్,
స్వతేజసా జ్వలంతం తం ఘృతసిక్తం యథానలమ్. 13

సోఽభిగమ్య రఘుశ్రేష్ఠం దీప్యమానః స్వతేజసా,
మునిర్మధురవాక్యేన వర్ధస్వేత్యాహ రాఘవమ్. 14

తస్మై సమునయే రామః పూజాం కృత్వా యథావిధి,
పృష్ట్వాఽనామయమవ్యగ్రో రామః పృష్టోఽథ తేన సః.
15

దివ్యాసనే సమాసీనో రామః ప్రోవాచ తాపసమ్,
యదర్థమాగతోఽసి త్వమిహ తత్ర్పాపయస్వ మే. 16

వాక్యేన చోదితస్తేన రామేణాహ మునిర్వచః,
ద్వంద్వమేవ ప్రయోక్తవ్యమనాలక్ష్యం తు తద్వచః. 17

నాన్యేన చైతచ్ఛ్రోతవ్యం నాఖ్యాతవ్యం చ కస్యచిత్,
శృణుయాద్వా నిరీక్షేద్వా యః స వధ్యస్త్వయా ప్రభో.18

తథేతి చ ప్రతిజ్ఞాయ రామో లక్ష్మణమబ్రవీత్,
తిష్ఠం త్వం ద్వారి సౌమిత్రే నాయాత్వత్ర జనోరహః.19

యథాగచ్ఛతి తో వాపి స వధ్యో మే న సంశయః,
తతః ప్రాహ మునిం రామో యేన వా త్వం విసర్జితః.20

యత్తే మనీషితం వాక్యం. తద్వదస్వ మమాగ్రతః,
తతః ప్రాహ మునిర్వాక్యం శృణు రామ యథాతథమ్.21

బ్రహ్మణా ప్రేషితోఽస్మిత కార్యార్థే తేఽంతికం ప్రభో.
అహం హి పూర్వజో దేవ తవ పుత్రః పరంతప. 22

ఆ మాటలు విని లక్ష్మణుడు వేగమే రామునికి 'ఆ తపోధనుడు చేరవచ్చెను' అని నివేదించెను (11). ఇట్లు చెప్పుచున్న లక్ష్మణునితో రాముడిట్లనెను - ''నాయనా! మునీశ్వరుని సత్కారపూర్వకముగా వెంటనే లోనికి ప్రవేశపెట్టుము'' (12). 'అట్లే' యని నేతితో తడుపబడు అగ్నివలె తన తేజస్సుతో జ్వలించు ఆ తపస్విని లక్ష్మణుడు ప్రవేశపెట్టెను (13).

ఆ మునీశ్వరుడు స్వకీయమగు తేజస్సుతో వెలుగొందుచు రఘుశ్రేష్ఠుని చేరవచ్చి మధురవాక్యముతో 'అభ్యుదయమగు గాక' అనుచు పలికెను (14). రాముడా మునిని విధివిధానమున పూజించి ప్రశాంతహృదయమున ఆతని ఆరోగ్యమును గురించి అడిగి ఆతనిచేత గూడ అడుగబడెను (15).

దివ్యమగు ఆసనమున కూర్చుండి రాముడు తాపసుని అడిగెను - ''నీవు ఏ ప్రయోజనమునకై చేరవచ్చితివో అది నాకు అందింపగలవు!''(16). ఈ మాటతో ప్రేరితుడై ముని యీమాట చెప్పెను - ''ఇది మనమిద్దరము మాత్రమే నడపించుకొనవలసినది. ఈ మాటలు అన్యులెవ్వరు వినరాదు. ఎవరితోను చెప్పరాదు. అట్లు వినినవాడుగాని, చూచినవాడుగాని నీద్వారా వధింపబడవలెను!'' (17-18). రాముడు అట్లే యని ప్రతిజ్ఞచేసి లక్ష్మణునితో యిట్లు చెప్పెను - ''సౌమిత్రీ! నీవు ద్వారమునందు నిలిచియుండుము. ఈ రహస్య మంతనము నడచునంతవరకు ఇచటికి ఎవరును రావలదు (19). ఎవరైనను అటుల చేరవచ్చినచో ఆతడు వధ్యుడు''. ఇట్లని రాముడు మునితో యిట్లనెను - 'స్వామీ! మీరు ఎవరు పంపగా వచ్చితిరి? (20) మీ మనసులోని మాట నా ఎదురుగా తెలుపుడు''. అంతట ముని యిట్లనెను - ''రామా! యథాతథముగా విషయము వినుము. నన్ను బ్రహ్మ పంపగా వచ్చితిని. కార్యార్థినై నీ సన్నిధికి వచ్చితిని. దేవా! శత్రుదమనా! నేను నీ జ్యేష్ఠ పుత్రుడను (22).

మాయాసంగమతో వీర కాలః సర్వహరః స్మృతః,
బ్రహ్మా త్వామాహ భగవాన్ సర్వదేవర్షిపూజితః. 23

రక్షితుం స్వర్గలోకస్య సమయస్తే మహామతే,
పురా త్వమేక ఏవాసీర్లోకాన్ సంహృత్య మాయయా.
24

భార్యయా సహితస్త్వం మామాదౌ పుత్రమజీజనః,
తథా భోగవతం నాగమనంతముదకేశయమ్. 25

మాయయా జనయిత్వా త్వం ద్వౌ ససత్త్వౌ మహాబలౌ,
మధుకైటభకౌ దైత్యౌ హత్వా మేదోఽస్థిసంచయమ్.
26

ఇమాం పర్వతసంబద్ధాం మేదినీం పురుషర్షభ,
పద్మే దివ్యార్కసంకాశే నాభ్యాముత్పాద్య మామపి. 27

మాం విధాయ ప్రజాధ్యక్షం మయి సర్వం న్యవేదయత్,
సోఽహం సంయుక్తసంభారస్త్వామవోచం జగత్పతే.28

రక్షాం విధత్స్వ భూతేభ్యో యే మే వీర్యాపహారిణః,
తతస్త్వం కశ్యపాజ్జాతో విష్ణుర్వామనరూపధృక్. 29

హృతవానసి భూభారం వధాద్రక్షోగణస్య చ,
సర్వాసూత్సార్యమాణాసు ప్రజాసు ధరణీధర. 30

రావణస్య వధాకాంక్షీ మర్త్యలోకముపాగతః,
దశవర్షసహస్రాణి దశవర్షశతాని చ. 31

కృత్వా వాసస్య సమయం త్రిదశేష్వాత్మనః పురా,
స తే మనోరథః పూర్ణః పూర్ణే చాయుషి తే నృప. 32

కాలస్తాపసరూపేణ త్వత్సమీపముపాగమత్,
తతో భూయశ్చ తే బుద్ధిర్యది రాజ్యముపాసితుమ్. 33

నీవు మాయతో సంగమించినవేళ జననమొందితిని. నేను కాలుడను. నన్ను సర్వమును హరించువానిగా ఎరుగుదురు. సమస్తదేవతలచే పూజింపబడు బ్రహ్మ మీకు తెలుపమన్నది - ''మహామతీ! స్వర్గలోకము రక్షింపవలసిన సమయమిది. ఒకపుడు సమస్త లోకములను లయింపచేసి నీ ఒక్కడవే ఉంటివి. మాయారూపిణియను భార్యతో సహితుడవై నన్ను పుత్రునిగా బడసితివి. తరువాత జలమునందు నివసించువానిని అనంతుని భోగములు కల నాగమును సృజించుకొంటివి (23-25). మాయతో యీ విధముగా మమ్ము సృజించిన నీవు మహాబలులు, వీరులు మధుకైటభులను సంహరించి వారి మేధోస్థి సమూహములతో పర్వతాదులతో నిండియున్న యీ భూమిని పురుషర్షభా! దివ్యసూర్యసంకాశమగు పద్మమును నాభినుండి, అందుండి నన్ను సృష్టించితివి (26-27). నన్ను ప్రజాధ్యక్షునిగా నియమించి సర్వభారము నాపై ఉంచితివి. జగత్పతీ! ఇట్లు భారము గ్రహించువేళ నేను నీతో యిట్లంటిని - 'నా వలన ఉత్పన్నమగు సకల భూతములను రక్షించుచుండవలెను'. అంతట నీవు కశ్యపప్రజాపతి ఇంట అవతరించి, వామనరూపమును ధరించితివి (28-29). రాక్షసగణముల వధించితివి. భూభారము తొలగించితివి. ధరణీధరా! ప్రజలందరు ఈ సమయమున బాధలు పొందుచుండగా రావణ వధార్థమై మానవలోకమునకు కదలివచ్చితిరి. నాడు దేవతలందరిముందు పదునొకండు వేల సంవత్సరములు భూలోకవాసముగా నిర్ణయించు కొంటిరి. ఈ మానవ లోకమున నిలుచుటకు నిర్ణయించిన కాలము ముగిసినది. మీ సంకల్పము నెరవేరినది (30-32). ఇపుడు తాపస రూపమున కాలుడు మీకడకు వచ్చినాడు. ఇంకను కొంత కాలము భూపాలన చేయవలయునని భావన యున్నచో అట్లే అగుగాక! మీకు క్షేమమగుగాక' అని బ్రహ్మ తెలుపమని యన్నాడు (33).

తత్తథా భవ భద్రం తే ఏవమాహ పితామహః,
యది తే గమనే బుద్ధిర్దేవలోకం జితేంద్రియ. 34

సనాథా విష్ణునా దేవా భవంతు విగతజ్వరాః,
చతుర్ముఖస్య తద్వాక్యం శ్రుత్వా కాలేన భాషితమ్. 35

హసన్ రామస్తదా వాక్యం కృత్స్నస్యాంతకమబ్రవీత్,
శ్రుతం తవ వచో మేఽద్య మమాపీష్టతరం తు తత్. 36

సంతోషః పరమో జ్ఞేయస్త్వదాగమనకారణాత్,
త్రయాణామపి లోకానాం కార్యార్థం మమ సంభవః.37

భద్రం తేఽస్త్వాగమిష్యామి యత ఏవాహమాగతః,
మనోరథస్తు సంప్రాప్తో న మేఽత్రాస్తి విచారణా. 38

మత్సేవకానాం దేవానాం సర్వకార్యేషు వై మయా,
స్థాతవ్యం మాయయా పుత్ర యథా చాహ ప్రజాపతిః. 39

ఏవం తయోః కథయతోర్దుర్వాసా మునిరభ్యగాత్,
రాజద్వారం రాఘవస్య దర్శనాపేక్షయా ద్రుతమ్. 40

మునిర్లక్ష్మణమాసాద్య
దుర్వాసా వాక్యమబ్రవీత్,
శీఘ్రం దర్శయ రామం మే
కార్యం మేఽత్యంతమాహితమ్. 41

తచ్ఛ్రుత్వా ప్రాహ సౌమిత్రిర్మునిం జ్వలనతేజసమ్.
రామేణ కార్యం కిం తేఽద్య కిం తేఽభీష్టం కరోమ్యహమ్. 42

రాజా కార్యాంతరే వ్యగ్రో ముహూర్తం సంప్రతీక్ష్యతామ్
తచ్ఛ్రుత్వా క్రోధసంతప్తో మునిః సౌమిత్రిమబ్రవీత్. 43

అస్మిన్ క్షణే తు సౌమిత్రే న దర్శయసి చేద్విభుమ్,
రామం సవిషయం వంశం భస్మీకుర్యాం న సంశయః. 44

శ్రుత్వా తద్వచనం ఘోరమృషేర్దుర్వాససో భృశమ్,
స్వరూపం తస్య వాక్యస్య చింతయిత్వా స లక్ష్మణః. 45

సర్వనాశాద్వరం మేఽద్య నాశో హ్యేకస్య కారణాత్,
నిశ్చిత్యైవం తతో గత్వా రామాయ ప్రాహ లక్ష్మణః. 46

జితేంద్రియా! అటుగాక! దేవలోకమునకు తిరిగి వచ్చు ఆలోచన యుండెనేని, దేవతలందరు విష్ణువుద్వారా తిరిగి సనాథులై నిశ్చింతగా ఉండెదరు''. చతుర్ముఖుని మాటలుగా కాలునిచే చెప్పబడినవి విని (34-35), నవ్వుచు రాముడు వెంటనే కృతాంతకునితో ఇట్లనెను - ''నీ మాటలు వింటిని. అవి అన్నియు నాకు అత్యంతము ప్రీతికరము. నీ ఆగమనకారణము తెలిసి పరమ సంతోషము పొందితిని. నా ఆవిర్భావము మూడులోకముల కార్యార్థమే! (36-37) నీకు శుభమగుగాక! ఎటనుండి ఇటకు వచ్చితినో మరలి అటువెళ్లి చేరెదను గాక! నా మనోరథము సంప్రాప్తించినది. ఇంక విచారింప పనిలేదు. ఓ పుత్రా! దేవగణము నాకు సేవకులు; నాతో బ్రహ్మ చెప్పిన విధముగా మాయచేత అతని సమస్తకర్మలయందును నేను అవశ్యముగా తత్పరత వహించెదను'' (38-39).

వీరిరువురు యిటుల మాటలాడుచుండగా రాజద్వారమునకు శ్రీరామసందర్శనమునకై వడివడిగా దూర్వాసుడు వచ్చెను (40). దూర్వాసముని లక్ష్మణుని చేరి ఈ మాట చెప్పెను - ''శీఘ్రముగా నాకు రాముని చూపుము. అత్యవసరమగు కార్యము వచ్చిపడినది'' (41). అది విని సౌమిత్రి జ్వలించు తేజస్సుగల మునితో యిట్లనెను - ''రామునితోడ మీకేమి అవసరము! నీ అభీష్టమేమి! ఇపుడే నేను సాధించెదను'' అతడు రాజకార్యాంతరవ్యగ్రుడై యున్నాడు. ముహూర్తకాలము ప్రతీక్షింతురు గాక!''. ఇది వినగానే మునీశ్వరుడు క్రోధోద్రిక్తుడై లక్ష్మణునితో ఇట్లనెను (42-43) - ''లక్ష్మణా! ఈ సమయమున ఈక్షణమున స్వామిని నాకు దర్శింపచేయనిచో రాముని రాజ్యమును వంశముతో సహా భస్మము చేయుదును. నిస్సంశయము (44).

దూర్వాసుని ఘోరమగు ఆ మాటలువిని, ఆ వాక్యముయొక్క స్వరూపము (విపత్కర పరిస్థితులు) సమీక్షించుకొని లక్ష్మణుడు - ''ఒక్కని కారణమున సర్వనాశముకన్న నా నాశమే మిన్న'' అని నిశ్చయించుకొని వెడలి రామునితో లక్ష్మణుడు దూర్వాసుని రాక తెలిపెను (45-46). సౌమిత్రి మాటలు విని రాముడు కాలుని

సౌమిత్రేర్వచనం శ్రుత్వా రామః కాలం వ్యసర్జయత్,
శీఘ్రం నిర్గమ్య రామోఽపి దదర్శాత్రేః సుతం మునిమ్. 47

రామోఽభివాద్య సంప్రీతో మునిం ప్రపచ్ఛ సాదరమ్,
కిం కార్యం తే కరోమీతి మునిమాహ రఘూత్తమః. 48

తచ్ఛ్రుత్వా రామవచనం దుర్వాసా రామమబ్రవీత్,
అద్య వర్ష సహస్రాణాముపవాససమాపనమ్. 49

అతో భోజనమిచ్ఛామి సిద్ధం యత్తే రఘూత్తమ,
రామో మునివచః శ్రుత్వా సంతోషేణ సమన్వితః. 50

స సిద్ధమన్నం మునయే యథావత్సముపాహరత్,
మునిర్భుక్త్వాన్నమమృతం సంతుష్టః పునరభ్యగాత్. 51

స్వమాశ్రమం గతే తస్మిన్ రామః సస్మార భాషితమ్,
కాలేన శోకదుఃఖార్తో విమనాశ్చాతి విహ్వలః. 52

అవాఙ్ముఖో దీనమనా న శశాకాభిభాషితుమ్,
మనసా లక్ష్మణం జ్ఞాత్వా హతప్రాయం రఘూద్వహః.53

అవాఙ్ముఖో బభూవాథ తూష్ణీమేవాఖిలేశ్వరః,
తతో రామం విలోక్యాహ సౌమిత్రిర్దుఃఖసంప్లుతమ్. 54

తూష్ణీంభూతం చింతయంతం గర్హంతం స్నేహబంధనమ్
మత్కృతే త్యజ సంతాపం జహి మాం రఘునందన. 55

గతిః కాలస్య కలితా పూర్వమేవేదృశీ ప్రభో,
త్వయి హీనప్రతిజ్ఞే తు నరకో మే ధ్రువం భవేత్. 56

మయి ప్రీతిర్యది భవే ద్యద్యనుగ్రాహ్యతా తవ,
త్యక్త్వా శంకాం జహి ప్రాజ్ఞ మా మా ధర్మం త్యజ ప్రభో.
57

సౌమిత్రిణోక్తం తచ్ఛ్రుత్వా రామశ్చలితమానసః,
ఆహూయ మంత్రిణః సర్వాన్ వసిష్ఠం చేదమబ్రవీత్.58

మునేరాగమనం యత్తు కాలస్యాపి హి భాషితమ్,
ప్రతిజ్ఞామాత్మనశ్చైవ సర్వమావేదయత్ప్రభుః. 59

శ్రుత్వా రామస్య వచనం మంత్రిణః సపురోహితాః,
ఊచుః ప్రాంజలయః సర్వే రామమక్లిష్టకారిణమ్. 60

పంపించి వైచెను. వెంటనే వెలుపలికి వచ్చి రాముడు అత్రి పుత్రుడైన దూర్వాసుని చూచెను (47). రాముడాతనికి నమస్కరించి సాదరముగా ప్రీతిపూర్వకముగా మునిని ఇట్లు అడిగెను - ''స్వామి! ఏమి సెలవు? ఏమి చేయగల వాడను?'' (48) రాముని వచనము విని దుర్వాసుడు అతనితో ఇట్లు చెప్పెను - ''నేడు నా వేయిసంవత్సరముల ఉపవాసవ్రతము ముగిసినది (49). రఘూత్తమా! నీ యింట సిద్ధముగా నున్న భోజనము కోరుచున్నాను''. రాముడు మునివరుని మాట విని అత్యంత సంతోషముతో సిద్ధముగా నున్న భోజనమును దుర్వాసునికి ఇష్టమగు రీతిగా ఆరగింపచేసెను. ముని అమృతమయమగు అన్నము తిని సంతుష్టితో తిరిగి వెళ్లెను (50-51).

దుర్వాసుడు తన ఆశ్రమమునకు వెడలిన తరువాత, రఘునాథుడు కాలుని మాట స్మరించి, అతడు శోకార్తుడై దుఃఖార్తుడై, కలత చెంది, విహ్వలుడై తలవాల్చికొని దీనుడై ఒక్క పలుకైనను పలుకలేకపోయెను. రఘూద్వహుడు లక్ష్మణుడిక హతప్రాయుడేనని మనమున నెరిగి (52-53), అఖిలేశ్వరుడు రాముడు తలదించుకొని తూష్ణీభావమున నుండెను. రాముని దుఃఖసాగర నిమగ్నునిగా, విరక్తునిగా, చింతితునిగా, స్నేహబంధమును గర్హించువానిగా చూచి లక్ష్మణుడిట్లు అనెను - 'నా గురించిన సంతాపము వదలుము. నన్ను వధింపుము. రఘునందనా! కాలుని గతి యిట్టిదని నేను ముందే ఊహించితిని. నీ ప్రతిజ్ఞాభంగము వలన నాకు నరకము తప్పదు. నాయందు ప్రీతియున్న ఇపుడే నేను అనుగ్రహింపబడుదును గాక! శంక వీడుము. ప్రాజ్ఞుడా! నన్ను వధింపుము. ప్రభూ! ధర్మము మాత్రము వీడవలదు'' (54-57). సౌమిత్రిచే యిట్లు చెప్పబడి రాముడు కలతచెందిన హృదయమున, అందరు మంత్రులను రావించి వశిష్ఠునితో (58), మునిరాక కాలుని మాట తన ప్రతిజ్ఞ అంతయు అతనికి నివేదించెను (59).

రాముని మాటలు విని మంత్రి పురోహితులందరు అంజలించి, అఘటన ఘటనా సమర్థుడగు రామునితో ఆ మాట చెప్పిరి (60).

పూర్వమేవ హి నిర్దిష్టం తవ భూభారహారిణః,
లక్ష్మణేన వియోగస్తే జ్ఞాతో విజ్ఞానచక్షుషా. 61

త్యజాశు లక్ష్మణం రామ మా ప్రతిజ్ఞాం త్యజ ప్రభో.
ప్రతిజ్ఞాతే పరిత్యక్తే ధర్మో భవతి నిష్ఫలః. 62

ధర్మే నష్టేఽఖిలే రామ త్రైలోక్యం నశ్యతి ధ్రువమ్,
త్వం తు సర్వస్య లోకస్య పాలకోఽసి రఘూత్తమ. 63

త్యక్త్వా లక్ష్మణమేవైకం త్రైలోక్యం త్రాతుమర్హసి,
రామో ధర్మార్థసహితం వాక్యం తేషామనిందితమ్. 64

సభామధ్యే సమాశ్రుత్య ప్రాహ సౌమిత్రిమంజసా,
యథేష్టం గచ్ఛ సౌమిత్రే మా భూద్ధర్మస్య సంశయః. 65

పరిత్యాగో వధో వాపి సతామేవోభయం సమమ్,
ఏవముక్తే రఘుశ్రేష్ఠే దుఃఖవ్యాకులితేక్షణః. 66

రామం ప్రణమ్య సౌమిత్రిః శీఘ్రం గృహమగాత్స్వకమ్.
తతోఽగాత్సరయూతీరమాచమ్య స కృతాంజలిః. 67

నవ ద్వారాణి సంయమ్య మూర్ధ్ని ప్రాణమధారయత్,
యదక్షరం పరం బ్రహ్మ వాసుదేవాఖ్యమవ్యయమ్. 68

పదం తత్పరమం ధామ చేతసా సోఽభ్యచింతయత్,
వాయురోధేన సంయుక్తం సర్వే దేవాః సహర్షయః. 69

సాగ్నయో లక్ష్మణం పుష్పైస్తుష్టువుః సమాకిరన్.
అదృశ్యం విబుధైః కైశ్చిత్సశరీరం చ వాసవః. 70

గృహీత్వా లక్ష్మణం శక్రః స్వర్గలోకమథాగమత్.
తతో విష్ణోశ్చతుర్భాగం తం దేవం సురసత్తమాః,
సర్వే దేవర్షయో దృష్ట్వా లక్ష్మణం సమపూజయన్. 71

లక్ష్మణే హి దివమాగతే హరౌ
సిద్ధలోకగతయోగినస్తదా,
బ్రహ్మణా సహ సమాగమన్ముదా
ద్రష్టుమాహితమహాహి రూపకమ్. 72

– ''భూభారమును నివారించిన నీకు పూర్వమే లక్ష్మణునితో వియోగము నిర్దిష్టము అయియున్నది. ఇది మేము జ్ఞానచక్షువులతో తెలిసికొంటిమి. లక్ష్మణుని వెంటనే వదలిపెట్టుడు. ప్రతిజ్ఞ మాత్రము వీడవలదు ప్రభూ! ప్రతిజ్ఞచేసి వెనుతిరిగిన ధర్మము నిష్ఫలమగును. రామా! సకలధర్మము నశించిన త్రిలోకములు నశించును. ఇది ధ్రువము. నీవు రఘూత్తమా! సకల లోకపాలకుడవు. లక్ష్మణుని ఒక్కని విడిచి, మూడు లోకములు రక్షింప తగును''. రాముడు దోషరహితము ధర్మ సహితము అగు వారి మాట విని (61-64), సౌమిత్రిని వెంటనే సభా మధ్యమునకు రావించి ఇట్లు చెప్పెను - ''సౌమిత్రీ! నీ యిచ్ఛ వచ్చిన చోటికి పొమ్ము. ఇట ధర్మసంశయము వలదు. సత్పురుషులకు పరిత్యాగము, వధ రెండును తుల్యమే!'' ఈ విధముగా రఘుశ్రేష్ఠునితో చెప్పబడి, దుఃఖవ్యాకులిత నేత్రుడై (65-66), సౌమిత్రి రామునకు నమస్కరించి తన గృహమునకు శీఘ్రముగా వచ్చెను. అటనుండి సరయూ తీరము చేరెను. ఆచమనము చేసి అంజలించి (67), నవద్వారములు నియమించి, మూర్ధమందు ప్రాణము నిలిపి, అక్షరుని, పరబ్రహ్మను, వాసుదేవాఖ్యుని, అవ్యయుని, ఆతని పరమపదస్థానమును మనసా చింతించి వాయునిరోధ సంయుక్తుడయ్యెను (ప్రాణములు వీడెను). సర్వదేవతలు అగ్నితో కూడిన మహర్షులు (68-69), సంతోషముతో పుష్పములు కురిపించిరి. ఎవరికీ కనరాకుండగా ఆతని శరీరమును (70) గ్రహించి, లక్ష్మణుని ఇంద్రుడు స్వర్గమునకు తీసికొనిపోయెను. అంతట విష్ణువు యొక్క నాల్గవ అంశమగు ఆ దేవుని, లక్ష్మణుని సురలు, దేవర్షులు చూచి, బాగుగా పూజించిరి (71).

లక్ష్మణుడిట్లు తిరిగి స్వర్గధామమునకు రాగా, శివుడు సిద్ధలోకగతులగు యోగులు, బ్రహ్మను ముందిడుకొని ఆ మహాఅహీంద్రుని చూడ నేగుదెంచిరి (72).

ఇది శ్రీమదధ్యాత్మరామాయణాంతర్గత ఉమామహేశ్వరసంవాదములో ఉత్తరకాండ అష్టమ సర్గము ॥8॥

---- ★★★★ ----

ఓమ్

# నవమ సర్గము

## మహాప్రస్థానము

శ్రీమహాదేవ ఉవాచ

లక్ష్మణం తు పరిత్యజ్య రామో దుఃఖసమన్వితః,
మంత్రిణో నైగమాంశ్చైవ వసిష్ఠం చేదమబ్రవీత్. 1

అభిషేక్ష్యామి భరతమధిరాజ్యే మహామతిమ్,
అద్య చాహం గమిష్యామి లక్ష్మణస్య పదానుగః. 2

ఏవముక్తే రఘుశ్రేష్ఠే పౌరజానపదాస్తదా,
ద్రుమా ఇవ ఛిన్నమూలా దుఃఖార్తాః పతితా భువి. 3

మూర్ఛితో భరతో వాపి శ్రుత్వా రామాభిభాషితమ్,
గర్హయామాస రాజ్యం స ప్రాహేదం రామసన్నిధౌ. 4

సత్యేన చ శపే నాహం త్వాం వినా దివి వా భువి,
కాంక్షే రాజ్యం రఘుశ్రేష్ఠ శపే త్వత్పాదయోః ప్రభో. 5

ఇమౌ కుశలవౌ రాజన్నభిషిఞ్చస్వ రాఘవ,
కోశలేషు కుశం వీరముత్తరేషు లవం తథా. 6

గచ్ఛంతు దూతాస్త్వరితం శత్రుఘ్నానయనాయ హి,
అస్మాకమేతద్గమనం స్వర్వాసాయ శృణోతు సః. 7

భరతేనోదితం శ్రుత్వా పతితాస్తాః సమీక్ష్య తమ్,
ప్రజాశ్చ భయసంవిగ్నా రామవిశ్లేషకాతరాః. 8

వసిష్ఠో భగవాన్ రామమువాచ సదయం వచః,
పశ్య తాతాదరాత్సర్వాః పతితా భూతలే ప్రజాః. 9

తాసాం భావానుగం రామ ప్రసాదం కర్తుమర్హసి,
శ్రుత్వా వసిష్ఠవచనం తాః సముత్థాప్య పూజ్య చ. 10

సస్నేహో రఘునాథస్తాః కిం కరోమీతి చాబ్రవీత్,
తతః ప్రాంజలయః ప్రోచుః ప్రజా భక్త్యా రఘూద్వహమ్.

గంతుమిచ్ఛసి యత్ర త్వమనుగచ్ఛామహే వయమ్,
అస్మాకమేషా పరమా ప్రీతిర్ధర్మోఽయమక్షయః. 12

శ్రీ మహాదేవుడు ఇట్లు పలికెను - ''ఓ పార్వతీ! లక్ష్మణుని పరిత్యజించి రాముడు దుఃఖాకులుడై మంత్రులతో వేదవిదులతో వశిష్ఠునితో ఇట్లనెను (1) - ''మహామతియగు భరతుని రాజ్యమునకు అభిషేకించి, నేను కూడా లక్ష్మణుని పదములను అనుసరించెదను''. ఆ మాట వినగానే పౌరులు జానపదులు మొదలునరికిన చెట్లవలె దుఃఖార్తులై కుప్పకూలిరి (2-3). మూర్ఛితుడై తెప్పరిల్లిన భరతుడుకూడా రాముని మాటవిని రాజ్యమును గర్హించెను. రాముని సన్నిధిలో అతడిట్లనెను (4) - ''సత్యముగా నేను ప్రమాణము చేయుచున్నాను. దివి యందుగాని, భువియందు గాని, నీవు లేక నేను రాజ్యమును కోరను. రఘుశ్రేష్ఠా! నీ పాదములపై ప్రమాణము. ప్రభూ! ఈ కుశలవులను రాఘవా! అభిషేకింపుము. కోసలయందు కుశుని, ఉత్తరభాగమందు లవుని అభిషేకింపుము (5-6). శత్రుఘ్నుని త్వరగా గొనివచ్చుటకై దూతలు వేగముగా పోవుదురుగాక! స్వర్గవాసమునకై మన ప్రయాణముగూర్చి అతనికి తెలియపరతురు గాక! (7).

భరతుని మాటలు విని, అతనిని చూచి, రామ వియోగము సహింపలేనివారై, భయము చెంది, ప్రజలందరు దుఃఖమున కుప్పకూలిరి (8). వశిష్ఠభగవానుడు దయా పూరితమగు మాటను రామునకిట్లు చెప్పెను - 'నాయనా! ఆదరముతో నేలపై పడిన ప్రజలను చూడుము. వారి భావానుగుణముగా నీవు దయ చూపుము''. ఈ మాట విని వారిని భూమినుండి లేవనెత్తి సత్కరించి స్నేహ పూర్వకముగా 'ఏమి చేయుమందురు?' అని అడిగెను. వారందరు అంజలించి, పరమభక్తితో రఘూద్వహునితో ''నీవు ఎచటనుందువో అటకు రాదలచితిమి. నిన్ను మేము అనుసరించెదము. మాపై చూపు ఈ దయయే అక్షయ మగు ధర్మము (9-12).

తవానుగమనే రామ హృద్గతా నో దృఢా మతిః,
పుత్రదారాదిభిః సార్థమనుయామోఽద్య సర్వథా. 13

తపోవనం వా స్వర్గం వా పురం వా రఘునందన,
జ్ఞాత్వా తేషాం మనోదార్ఢ్యం కాలస్య వచనం తథా. 14

భక్తం పౌరజనం చైవ బాఢమిత్యాహ రాఘవః,
కృత్వైవం నిశ్చయం రామస్తస్మిన్నేవాహని ప్రభుః. 15

ప్రస్థాపయామాస చ తౌ రామభద్రః కుశీలవౌ,
అష్టౌ రథసహస్రాణి సహస్రం చైవ దంతినామ్. 16

షష్టిం చాశ్వసహస్రాణామేకైకస్మై దదౌ బలమ్,
బహురత్నౌ బహుధనౌ హృష్టపుష్టజనావృతౌ. 17

అభివాద్య గతౌ రామం కృచ్ఛ్రేణ తు కుశీలవౌ,
శత్రుఘ్నానయనే దూతాన్ప్రేషయామాస రాఘవః. 18

తే దూతాస్త్వరితం గత్వా శత్రుఘ్నాయ న్యవేదయన్,
కాలస్యాగమనం పశ్చాదత్రిపుత్రస్య చేష్టితమ్. 19

లక్ష్మణస్య చ నిర్యాణం ప్రతిజ్ఞాం రాఘవస్య చ,
పుత్రాభిషేచనం చైవ సర్వం రామచికీర్షితమ్. 20

శ్రుత్వా తద్దూతవచనం శత్రుఘ్నః కులనాశనమ్,
వ్యథితోఽపి ధృతిం లబ్ధ్వా పుత్రావాహూయ సత్వరః,
అభిషిచ్య సుబాహుం వై మధురాయాం మహాబలః. 21

యూపకేతుం చ విదిశా నగరే శత్రుసూదనః,
అయోధ్యాం త్వరితం ప్రాగాత్స్వయం రామదిదృక్షయా.

దదర్శ చ మహాత్మానం తేజసా జ్వలనప్రభమ్,
దుకూలయుగసంవీతం ఋషిభిశ్శాశ్వతైర్వృతమ్. 23

అభివాద్య రమానాథం శత్రుఘ్నో రఘుపుంగవమ్,
ప్రాంజలిర్ధర్మసహితం వాక్యం ప్రాహ మహామతిః. 24

అభిషిచ్య సుతౌ తత్ర రాజ్యే రాజీవలోచన,
తవానుగమనే రాజన్విద్ధి మాం కృతనిశ్చయమ్. 25

రామా! నిన్ను అనుసరించుట యందే మేము దృఢమనస్కులమై యున్నాము. ఇపుడే అన్నివిధముల పుత్రదారాదులందరితో నిన్ను అనుసరింతుము (13). అది తపోవనమగు గాక! స్వర్గమగుగాక! వేరు నగరముగుగాక!''. వారి మనో ధార్ఢ్యమును కాలుని మాటను స్మరించి (14), పౌరులందరు భక్తులని యెంచి రాఘవుడు 'అట్లే' యనెను. ఇట్లు నిశ్చయించి అదే దినమున (15), రాముడు రామభద్రుడు కుశలవులను వారివారి రాజ్యములకు పంపెను. ఎనిమిదివేల రథములు, వేయి ఏనుగులు, అరువదివేల గుఱ్ఱములు ఒక్కొక్కరికి సైన్యముగా ఇచ్చెను. బహువిధములగు రత్నములతో ధనరాశులతో తుష్టి పుష్టి చెందిన ప్రజలు పరివేష్టించియుండగా (16-17), కుశలవులిద్దరు రామునికి నమస్కరించి అతి కష్టముతో వెడలిరి. శత్రుఘ్నునికి ఈ వార్త చెప్పుటకు దూతలు వేగముగా రామునిచే పంపబడిరి (18).

కాలుని రాక, అత్రిపుత్రుని ఆగడము, లక్ష్మణ నిష్క్రమనిర్యాణములు, రాఘవు ప్రతిజ్ఞ, పుత్రాభిషేకము, రాముని మనోనిశ్చయమును దూతలు శత్రుఘ్నునకు నివేదించిరి (19-20). దూత మాటలు కులనాశనమును అంతయు విని శత్రుఘ్నుడు కులఘాతమునకు వ్యధితుడై ధైర్యము తెచ్చుకొని, పుత్రులను పిలిపించి, సుబాహుని మధురా నగరమునకు, యూపకేతుని విదిశా నగరమునకు అభిషేకించి రాముని చూచు వేగిరపాటుతో వేగముగా అయోధ్య చేరెను (21-22).

మహాత్ముని, తేజోవిరాజితుని, రెండు పట్టు వస్త్రములు ధరించినవానిని, ఋషిమండలమున నున్న వానిని, మహాత్ముడగు రాముని చూచెను (23). రమానాథుడగు రఘునాథునికి శత్రుఘ్నుడు ప్రణమిల్లి అంజలియై ధర్మసహితమగు యీ మాట చెప్పెను (24).

''రాజీవలోచనా! నా సుతులను అభిషేకించి రాజా! నిన్ను అనుగమించవలెననే నేను నిశ్చయించు కొంటిని (25).

త్యక్తుం నార్హసి మాం వీర భక్తిం తవ విశేషతః,
శత్రుఘ్నస్య దృఢాం బుద్ధిం విజ్ఞాయ రఘునందనః. 26

సజ్జీభవతు మధ్యాహ్నే భవానిత్యబ్రవీద్వచః,
అథ క్షణాత్సముత్పేతుర్వానరాః కామరూపిణః. 27

ఋక్షాశ్చ రాక్షసాశ్చైవ గోపుచ్ఛాశ్చ సహస్రశః,
ఋషీణాం దేవతానాం చ పుత్రా రామస్య నిర్గమమ్. 28

శ్రుత్వా ప్రోచూః రఘుశ్రేష్ఠం సర్వే వానరరాక్షసాః,
తవానుగమనే విద్ధి నిశ్చితార్థాన్హి నః ప్రభో. 29

ఏతస్మిన్నంతరే రామం సుగ్రీవోఽపి మహాబలః,
యథావదభివాద్యాహ రాఘవం భక్తవత్సలమ్. 30

అభిషిచ్యాంగదం రాజ్యే ఆగతోఽస్మి మహాబలమ్,
తవానుగమనే రామ విద్ధి మాం కృతనిశ్చయమ్. 31

శ్రుత్వా తేషాం దృఢం వాక్యం ఋక్షవానరరాక్షసామ్,
విభీషణమువాచేదం వచనం మృదు సాదరమ్. 32

ధరిష్యతి ధరా యావత్ప్రజాస్తావత్ప్రశాధి మే,
వచనాద్రాక్షసం రాజ్యం శాపితోఽసి మమోపరి. 33

న కించిదుత్తరం వాచ్యం త్వయా మత్కృతకారణాత్,
ఏవం విభీషణం భూక్త్వా హనూమంతమథాబ్రవీత్. 34

మారుతే త్వం చిరంజీవ మమాజ్ఞాం మా మృషా కృథాః,
జాంబవంతమథ ప్రాహ తిష్ఠ త్వం ద్వాపరాంతరే. 35

మయా సార్ధం భవేద్యుద్ధం యత్కించిత్కారణాంతరే,
తతస్తాన్ రాఘవః ప్రాహ ఋక్షరాక్షసవానరాన్,
సర్వానేవ మయా సార్ధం ప్రయాతేతి దయాన్వితః. 36

తతః ప్రభాతే రఘువంశనాథో
విశాలవక్షాః సితకంజనేత్రః,
పురోధసం ప్రాహ వసిష్ఠమార్యం
యాంత్వగ్నిహోత్రాణి పురో గురో మే. 37

నీ అనన్యభక్తుడనగు నన్ను నీవు వదలిపెట్ట తగదు''. రఘునందనుడు శత్రుఘ్నుని దృఢమగు అధ్యవసాయము గమనించి (26), 'మధ్యాహ్న సమయమునకు నీవు సిద్ధముగా నుండుము' అని చెప్పెను. అంతలో ఋషుల, దేవతల అంశములతో జన్మించిన కామరూపధారులగు భల్లూక, రాక్షస, దీర్ఘ లాంగూల వానరులు వేలాది సంఖ్యలో శ్రీరఘునాథుని నిర్యాణవార్తను విని వచ్చి చేరి ఇట్లనిరి - ''మేమందరము నిన్ను అనుగమించుటయందు నిశ్చయించుకొన్నవారము (27-29).

ఈ సమయములో మహాబలి సుగ్రీవుడుకూడ భక్తవత్సలుడగు రామునికి యథావిధి నమస్కరించి ''మహాబలియగు అంగదునికి రాజ్యము అభిషేకించి వచ్చితిని. నన్ను నీతో వచ్చుటకు నిశ్చయించుకొనినవానిగా తెలిసి కొనుము'' (31) అనెను. భల్లూక వానరాదుల యీ మాటవిని రాముడు మృదువుగా సాదరముగా విభీషణునితో యిట్లనెను (32) - 'నాపై శపథము చేసి చెప్పుచున్నాను. ఈ పృథ్వి నిలచియున్నంతకాలము నీవు రాక్షసరాజ్యమునందలి ప్రజలను పాలించుచుండుము (33). నామాట కారణముగా మరి యింక వేరు మాట చెప్పవలదు'. ఇట్లు విభీషణునికి చెప్పి హనుమతో ఇట్లనెను (34) - ''మారుతీ! నీవు చిరంజీవిగా నుండుము. నా ఆజ్ఞను అబద్ధము చేయవలదు. జాంబవంతా! ద్వాపరము వచ్చునంతవరకు నీవు నిలచియుండుము (35). ఏదో ఒక కారణమున నాతో నీకు యుద్ధము జరుగగలదు''. అంతట దయాన్వితుడై ఋక్షవానర రాక్షసులకు ఇట్లు చెప్పెను - ''మీరు నాతో వచ్చెదరు గాక!''(36).

అంతట ఉదయమే రఘువంశనాథుడు, విశాల వక్షుడు, పుండరీకాక్షుడు, పురోహితుడగు వశిష్ఠునికి యిట్లు చెప్పెను - ''ముందుగా అగ్నులుగొని బయలు దేరుదురు గాక! ఆచార్యా!'' (37).

తతో వసిష్ఠోఽపి చకార సర్వం
ప్రాస్థానికం కర్మ మహద్విధానాత్,
క్షౌమాంబరో దర్భపవిత్రపాణి-
ర్మహాప్రయాణాయ గృహీతబుద్ధిః. 38

నిష్క్రమ్య రామో నగరాత్ప్రభాత-
చ్ఛశీవ యాతః శశికోటికాంతిః,
రామస్య సవ్యే సితపద్మహస్తా
పద్మా గతా పద్మవిశాలనేత్రా. 39

పార్శ్వేఽథ దక్షేఽరుణకంజహస్తా
శ్యామా యయౌ భూరపి దీప్యమానా,
శాస్త్రాణి శస్త్రాణి ధనుశ్చ బాణా
జగ్ముః పురస్తాద్ధృతవిగ్రహాస్తే. 40

వేదాశ్చ సర్వే ధృతవిగ్రహాశ్చ
యయుశ్చ సర్వే మునయశ్చ దివ్యాః,
మాతా శ్రుతీనాం ప్రణవేన సాధ్వీ
యయౌ హరిం వ్యాహృతిభిః సమేతా. 41

గచ్ఛంతమేవానుగతా జనాస్తే
సపుత్రదారాః సహ బంధువర్గైః,
అనావృతద్వారమివాపవర్గం
రామం వ్రజంతం యయురాప్తకామాః,
సాంతఃపురః సానుచరః సభార్యః
శత్రుఘ్నయుక్తో భరతోఽనుయాతః. 42

గచ్ఛంతమాలోక్య రమాసమేతం
శ్రీరాఘవం పౌరజనాః సమస్తాః,
సబాలవృద్ధాశ్చ యయుర్ద్విజాగ్ర్యాః
సామాత్యవర్గాశ్చ సమంత్రిణో యయుః. 43

సర్వే గతాః క్షత్రముఖాః ప్రహృష్టా
వైశ్యాశ్చ శూద్రాశ్చ తథా పరే చ,
సుగ్రీవముఖ్యా హరిపుంగవాశ్చ
స్నాతా విశుద్ధా శుభశబ్దయుక్తాః. 44

అంతట వశిష్ఠుడు విశేష విధితో ప్రాస్థానిక కర్మసర్వమును రూపొందించెను. అంతట పట్టువస్త్రములు ధరించి దర్భపాణియై, మహాప్రయాణమందు మనసు నిలిపి, తెల్లని మేఘముల నుండి చంద్రుడు వెలువడినట్లు, నగరమునుండి కోటి చంద్రకాంతులు విరజిమ్ముచు రాముడు వెడలెను. రామునికి వామభాగమున పద్మవిశాలనేత్రి తెల్లనిపద్మము చేతధరించి లక్ష్మీదేవి నడచెను. దక్షిణపార్శ్వమున ఎఱ్ఱని పద్మము ధరించి శ్యామవర్ణముతో భూదేవి వెలుగుచుండ శాస్త్రములు, శస్త్రములు, విండ్లు, శరములు పురుషరూపముల ధరించి అనుసరింప (38-40), వేదములన్నియు రూపు దిద్దుకొని నడచినవి. దివ్యమునులు, ప్రణవము, వ్యాహృతులతో, వేదమాత గాయత్రి సశరీరముగా రాముని అనుగమించిరి (41).

రాముడు నడచుచుండగనే అయోధ్యానగరజను లందరు పుత్ర దారా బంధు సహితులై సఫల మనోరథులై తెరుబడిన మోక్షద్వారముల వంకకు వలె కదలిరి. శత్రుఘ్నునితో భరతుడు, అంతఃపురజనులతో అనుచరులతో భార్యలతో రాముని అనుసరించెను (42).

రమాసమేతుడై వెడలు శ్రీరామునిచూచి పౌరజనులు అందరు, బాలవృద్ధులతో సహ ద్విజుల ముందిడుకొని, సామాత్యవర్గ, సమంత్రులై వెడలిరి (43).

క్షత్రియ, వైశ్య, శూద్రులు ఇతరులందరు ప్రహృష్టులై నడువ, స్నానము గావించి, విశుద్ధులై, శుభంకర శబ్దముల (శ్రీరామునకు జయమగు గాక!) పలుకుచు సుగ్రీవాది ప్రముఖులు నడిచిరి (44).

న కశ్చిదాసీద్భువదుఃఖయుక్తో
దీనోఽథవా బాహ్యసుఖేషు సక్తః,
ఆనందరూపానుగతా విరక్తా
యయుశ్చ రామం పశుభృత్యవర్గైః. 45

అపట ఎవరును దుఃఖితులు గారు. దీనులు కారు. లౌకిక సుఖాసక్తులు కారు. అందరు ఆనందరూప అనుగతులు, విరక్తులు. పశుభృత్యవర్గములతో అందరు రాముని అనుసరించిరి (45).

భూతాన్యదృశ్యాని చ యాని తత్ర
యే ప్రాణినః స్థావరజంగమాశ్చ,
సాక్షాత్పరాత్మానమనంతశక్తిం
జగ్ముర్విరక్తాః పరమేకమీశమ్. 46

ప్రాణులన్నియు, స్థావర జంగమములనబడునవి, అదృశ్యముగా నున్న భూతములన్నియు, విరక్తి చెంది పరమాత్మను, అనంత శక్తియుతుని, పరమేశుని, అప్రమేయుని, అద్వితీయుని అనుసరించినవి (46).

నాసీదయోధ్యానగరే తు జంతుః
కశ్చిత్తదా రామమనా న యాతః,
శూన్యం బభూవాఖిలమేవ తత్ర
పురం గతే రాజని రామచంద్రే. 47

రాముని అనుసరింపక నిలిచిన జంతువు అయోధ్యానగరమున లేదు. రాజగు రామచంద్రుడు పురమునుండి వెడలగా అంతయు శూన్యముగానే అయినది (47).

తతోఽతిదూరం నగరాత్స గత్వా
దృష్ట్వా నదీం తాం హరినేత్రజాతామ్.
ననంద రామః స్మృతపావనోఽతో
దదర్శ చాశేషమిదం హృదిస్థమ్. 48

నగరమునుండి చాలదూరము వెడలి, విష్ణు నేత్రములందు జన్మించిన సరయూనదిని, స్మరించినంత మాత్రాన పవిత్రముచేయు నదిని చూచి, రాముడానందించెను. సమస్త జగత్తును తన హృదయమున భావించెను (48).

అథాగతస్తత్ర పితామహో మహాన్
దేవాశ్చ సర్వే ఋషయశ్చ సిద్ధాః.
విమానకోటీభిరపారపారం
సమావృతం ఖం సురసేవితాభిః. 49

అంతట అక్కడకు దేవ ముని సిద్ధ గణములు సేవింప ఆకాశమందంతట వ్యాపించిన విమానములలో వచ్చిన దేవతలు పరివేష్టించియుండగా మహాత్ముడగు పితామహుడు కదలివచ్చెను (49). ఆకాశమంతయు సూర్యునివలె ప్రకాశించు ఆ విమానములవలన జ్యోతిర్మయమైనది. శ్రేష్ఠులగు పుణ్యపురుషులు స్వయంప్రకాశము గల మహాత్ముల కాంతి ఆకసమున నిండినది (50).

రవిప్రకాశాభిరభిస్ఫురత్కం
జ్యోతిర్మయం తత్ర నభో బభూవ.
స్వయంప్రకాశైర్మహతాం మహద్భిః
సమావృతం పుణ్యకృతాం వరిష్ఠైః. 50

వవుశ్చ వాతాశ్చ సుగంధవంతో
వవర్ష వృష్టిః కుసుమావలీనామ్.
ఉపస్థితే దేవమృదంగనాదే
గాయత్సు విద్యాధరకిన్నరేషు. 51

సుగంధభరితమై వాయువు వీచెను. విరుల వర్షధారలు కురిసెను. దేవ మృదంగ నాదములు మొరసెను. విద్యాధర కిన్నరుల గానము విరిసెను (51).

రామస్తు పద్భ్యాం సరయూజలం సకృత్
స్పృష్ట్వా పరిక్రామదనంతశక్తిః,
బ్రహ్మా తదా ప్రాహ కృతాంజలిస్తం
రామం పరాత్మన్ పరమేశ్వరస్త్వమ్. 52

విష్ణుః సదానందమయోఽసి పూర్ణో
జానాసి తత్త్వం నిజమైశమేకమ్,
తథాపి దాసస్య మమాఖిలేశ
కృతం వచో భక్తపరోఽసి విద్వన్. 53

త్వం భ్రాతృభిర్విష్ణువమేకమాద్యం
ప్రవిశ్య దేహం పరిపాహి దేవాన్,
యద్వా పరో వా యది రోచతే తం
ప్రవిశ్య దేహం పరిపాహి నస్త్వమ్. 54

త్వమేవ దేవాధిపతిశ్చ విష్ణు -
ర్జానంతి న త్వాం పురుషా వినా మామ్,
సహస్రకృత్వస్తు నమో నమస్తే
ప్రసీద దేవేశ పునర్నమస్తే. 55

పితామహప్రార్థనయా స రామః
పశ్యత్సుదేవేషు మహాప్రకాశః,
ముష్టంశ్చ చక్షూంషి దివౌకసాం తదా
బభూవ చక్రాదియుతశ్చతుర్భుజః. 56

శేషో బభూవేశ్వరతల్పభూతః
సౌమిత్రిరత్యద్భుతభోగధారీ,
బభూవతుశ్చక్రధరౌ చ దివ్యౌ
కైకేయిసూనుర్లవణాంతకశ్చ. 57

సీతా చ లక్ష్మీరభవత్పురేవ
రామో హి విష్ణుః పురుషః పురాణః,
సహానుజః పూర్వశరీరకేణ
బభూవ తేజోమయదివ్యమూర్తిః. 58

విష్ణుం సమాసాద్య సురేంద్రముఖ్యా
దేవాశ్చ సిద్ధా మునయశ్చ దక్షాః,
పితామహాద్యాః పరితః పరేశం
స్తవైర్గృణంతః పరిపూజయంతః. 59

అనంత శక్తియుతుడగు రాముడు ముందుకు నడచి, నాతడు ఆచమించి, ప్రదక్షిణము చేసెను. అంజలి ఘటించి బ్రహ్మ ఇట్లనెను – 'రామా! నీవు పరమాత్మవు. పరుడవు. నియామకుడవు. విశ్వవ్యాపివి. సదానంద మయుడవు. పూర్ణుడవు. సత్యస్వరూపుడవు. ఏకైక నియామకుడవు. అయినను దాసుడనగు నా మాట మన్నించితివి. అఖిలేశా! భక్తపరుడవు కదా! ఇంక నీ సోదరులతో, నీవు అద్వితీయము, ఆది విగ్రహము అగు విష్ణుదేహమునందు ప్రవేశించి దేవతల పాలింపుము. లేదా అన్యదేహమునందు అభిరుచియున్న అందు ప్రవేశించి మమ్ముల అనుగ్రహింపుము (51– 54).

"నీవే దేవాధిపతివి! విశ్వవ్యాపివి! అని నేను తప్ప అన్యపురుషుల ఎవరును ఎరుగరు. దేవా! నీకు సహస్రాధిక నతులు! అనుగ్రహింపుము దేవా! నమస్కారము, మాటి మాటికి నమస్కారము" (55).

రాముడట్లు బ్రహ్మదేవునిచే ప్రార్థింపబడి, అందరు దేవతలు చూచుచుండగా మహాప్రకాశకము చక్రాది ఆయుధ చతుర్భుజముల రూపముతో దేవతల కనులకు మిరుమిట్లు గొలిపెను (56).

సౌమిత్రి అత్యద్భుతములగు పడగలచే ప్రకాశించెడి శేషుడై స్వామికి పాన్పుగా అమరెను. కైకేయీసుతుడు శంఖముగా మారగా, లవణాసురాంతకుడు చక్రముగా మారెను (57).

సీత మరల లక్ష్మిగా మారెను. రాముడు విష్ణువై పురాణపురుషుడై, సహానుజుడై, పూర్వశరీరము ధరించి తేజోమయ దివ్యమూర్తి అయ్యెను (58).

దేవముఖ్యులు, ఇంద్రాదులు దేవ సిద్ధ ముని యక్ష పితృ దేవతాగణములు విష్ణువును చేరి, పరివేష్టించి పరేశుని స్తవములతో కీర్తించుచు, విశేషముగా పూజించిరి (59).

ఆనందసంప్లావితపూర్ణచిత్తా
బభూవిరే ప్రాప్తమనోరథాస్తే,
తదాహ విష్ణుర్ద్రుహిణం మహాత్మా
ఏతే హి భక్తా మయి చానురక్తాః. 60

అందరు ఆనందము పొంగి పొరలు మనసులు కలవారైరి. సఫలీకృత మనోరథులైరి. అంతట బ్రహ్మ నుద్దేశించి విష్ణువు ఇట్లనెను - ''మహాత్మా! వీరందరు నా భక్తులు, నా యందనురక్తులు (60).

యాంతం దివం మామనుయాంతి సర్వే
తిర్యక్శరీరా అపి పుణ్యయుక్తాః.
వైకుంఠసామ్యం పరమం ప్రయాంతు
సమావిశస్వాశు మమాజ్ఞయా త్వమ్. 61

''నేను దివమునకు నడచుచుండగా వీరందరు నన్ను అనుసరింతురు. తిర్యక్ శరీరులైనను పుణ్యశీలురు కనుక వైకుంఠసమమగు పదములు పొందుదురు గాక! నా ఆజ్ఞగా వీరందరను అక్కడ ప్రవేశపెట్టుము'' (6)

శ్రుత్వా హరేర్వాక్యమథాబ్రవీత్కః
సాంతానికాన్యాంతు విచిత్రభోగాన్,
లోకాన్మదీయోపరి దీప్యమానాం -
స్త్వద్భావయుక్తాః కృతపుణ్యపుంజాః. 62

విష్ణువు మాట విని బ్రహ్మ ఇట్లు చెప్పెను - ''నీ భక్తిచే పుణ్యశీలురైన వీరందరు నాలోకము కంటెను అత్యంత ఉజ్జ్వలములగు ఊర్ధ్వలోకముల చిత్రభోగముతో సాంతానిక లోకములు తప్పక పొందగలరు! (62).

యే చాపి తే రామ పవిత్రనామ
గృణంతి మర్త్యా లయకాల ఏవ,
అజ్ఞానతో వాపి భజంతు లోకాం-
స్తానేవ యోగైరపి చాధిగమ్యాన్. 63

''రామా! నీ పవిత్రనామమును మృత్యుకాలము నందు అనుకోకుండగానైనను స్మరించినవారలు యోగులైన వారు పొందగలుగు దివ్యలోకములను పొందగలరు'' (63).

తతోఽతిహృష్టా హరిరాక్షసాద్యాః
స్పృష్ట్వా జలం త్యక్తకలేవరాస్తే,
ప్రపేదిరే ప్రాక్తనమేవ రూపం
యదంశజా ఋక్షహరీశ్వరాస్తే. 64

అంతట అతి సంతోషమున వానర రాక్షసాదులు ఎల్లరు జలము స్పృశించి శరీరములు విడిచి ఏ యే అంశలతో వారిటకు వచ్చిరో ఆ యా పూర్వరూపములు పొందిరి (64).

ప్రభాకరం ప్రాప హరిప్రవీరః
సుగ్రీవ ఆదిత్యజవీర్యవత్త్వాత్.
తతో విమగ్నాః సరయూజలేషు
నరాః పరిత్యజ్య మనుష్యదేహమ్. 65

సుగ్రీవుడు సూర్యవీర్య సముద్భవుడు. కనుక సూర్యునియందు చేరెను. అంతట సరయూజలములో అందరు నరులు మగ్నులై తమ మానుష దేహమును పరిత్యజించి (65), దివ్యాభరణములు అలంకరింపబడిన విమానములు అధిరోహించి సంతాన లోకాదులను పొందిరి. పశుపక్ష్యాదులయందు జనించినను, శ్రీరాము కటాక్షవీక్షణమున జలప్రవేశముతోనే దివప్రవేశము చేయగలిగిరి (66).

ఆరుహ్య దివ్యాభరణా విమానం
ప్రాపుశ్చ తే సాంతనికాఖ్యలోకాన్.
తిర్యక్ప్రజాతా అపి రామదృష్ట్యా
జలం ప్రవిష్టా దివమేవ యాతాః. 66

దిదృక్షవో జానపదాశ్చ లోకా
రామం సమాలోక్య విముక్తసంగాః,
స్మృత్వా హరిం లోకగురుం పరేశం
స్పృష్ట్వా జలం స్వర్గమవాపురంజః. 67

ఈ దృశ్యము చూడవచ్చిన జానపదులు కూడ రాముని దర్శించి ముక్తసంగులై హరిని, లోకగురుని, పరేశుని స్మరించి, జలము స్పృశించి, సునాయాసముగా స్వర్గము చేరిరి'' (67).

ఏతావదేవోత్తరమాహ శంభుః
శ్రీరామచంద్రస్య కథావశేషమ్,
యః పాదమప్యత్ర పఠేత్స పాపా-
ద్విముచ్యతే జన్మసహస్రజాతాత్. 68

శ్రీరామచంద్రుని కథావశేషమును ఇంతవరకే మహాదేవుడు చెప్పెను. ఇందు ఒక్కపాదము చదివినను నరుడు జన్మ సహస్రముల పాపమునుండి విముక్తుడగును (68).

దినే దినే పాపచయం ప్రకుర్వన్
పఠేన్నరః శ్లోకమపీహ భక్త్యా.
విముక్తసర్వాఘచయః ప్రయాతి
రామస్య సాలోక్యమనన్యలభ్యమ్. 69

దినదినము పాపములను ఆచరించువాడైనను ఒక్కశ్లోకమునైనను భక్తితో పఠించిన అన్ని పాపసమూహము నుండి విడివడి అనన్యలభ్యమగు రామ సాలోక్యమును పొందును (69).

ఆఖ్యానమేతద్రఘునాయకస్య
కృతం పురా రాఘవచోదితేన,
మహేశ్వరేణాప్తభవిష్యదర్థం
శ్రుత్వా తు రామః పరితోషమేతి. 70

రాముని ప్రేరణచే మహేశ్వరునిచే ఆప్తులగు భావితరములవారికై చెప్పబడిన రఘునాథుని చరిత్రను ఎవరైన వినిన రాముడు సంతుష్టుడగును (70).

రామాయణం కావ్యమనంతపుణ్యం
శ్రీశంకరేణాభిహితం భవాన్యై.
భక్త్యా పఠేద్యః శృణుయాత్సపాపై-
ర్విముచ్యతే జన్మశతోద్భవైశ్చ. 71

ఈ రామాయణకావ్యము అనంత పుణ్యప్రదము. భవానికొరకై శ్రీశంకరునిచే చెప్పబడినది. ఇది భక్తితో చదివినను, విన్నను, నూరు జన్మముల పాపమునుండి కూడ మానవుడు విడివడును (71).

అధ్యాత్మరామం పఠతశ్చ నిత్యం
శ్రోతుశ్చ భక్త్యా లిఖితుశ్చ రామః,
అతిప్రసన్నశ్చ సదా సమీపే
సీతాసమేతః శ్రియమాతనోతి. 72

నిత్యము అధ్యాత్మ రామాయణము పఠించువాడు, వినువాడు, భక్తితో లిఖించువాడు రాముని ప్రసన్నతకు పాత్రుడగును. సీతాసమేతుడౌ అతి ప్రసన్నుడగు రాముని సమీపమున నుండు భాగ్యము పొందగలడు (72).

రామాయణం జనమనోహరమాదికావ్యం
బ్రహ్మాదిభిః సురవరైరపి సంస్తుతం చ,
శ్రద్ధాన్వితః పఠతి యః శృణుయాత్తు నిత్యం
విష్ణోః ప్రయాతి సదనం స విశుద్ధదేహః. 73

సర్వజన మనోహరమగు ఈ ఆదికావ్యము, బ్రహ్మాదులచే సురవరులచే స్తుతించబడునది యగు ఈ రామాయణమును, శ్రద్ధతో నిత్యము పఠించువాడు వినువాడు, వ్రాయునవాడు, విశుద్ధ దేహుడై, విష్ణుసదనము (పరమపదము) చేరగలడు (73).

ఇది శ్రీమదధ్యాత్మరామాయణాంతర్గత ఉమామహేశ్వరసంవాదములో ఉత్తరకాండ నవమ సర్గము ॥9॥

సమాప్తమిదముత్తరకాండమ్

---- ★★★★ ----

పార్వత్యై పరమేశ్వరేణ గదితే హ్యధ్యాత్మరామాయణే, కాండైః సప్తభిరన్వితేఽతిశుభదే సర్గాశ్చతుష్షష్టికాః।
శ్లోకానాం తు శతద్వయేన సహితాన్యుక్తాని చత్వారి వై, సాహస్రాణి సమాప్తితః శ్రుతిశతాన్యుక్తాని తత్త్వార్థతః॥

సాక్షాత్తు పరమేశ్వరుడగు శ్రీమహాదేవుని ద్వారా పార్వతీదేవికి చెప్పబడి ఏడు కాండములు గల్గిన శుభప్రదమగు ఈ అధ్యాత్మ రామాయణమున అరువదినాల్గు సర్గములున్నవి. దీని సమాప్తి పర్యంతము మొత్తము నాలుగువేల రెండు వందల శ్లోకములు చెప్పబడినవి. తత్త్వార్థ వివేచనము చేయుచు వందలాది శ్రుతులు తెలుపబడినవి.

॥ శ్రీ జానకీవల్లభో విజయతే ॥

# శ్రీనామ - రామాయణమ్

ఓం శ్రీసీతా - లక్ష్మణ- భరత- శత్రుఘ్న హనుమత్- సమేత శ్రీరామచంద్ర పరబ్రహ్మణే నమః

## బాలకాండమ్

1. శుద్ధబ్రహ్మ పరాత్పర రామ
2. కాలాత్మక పరమేశ్వర రామ
3. శేషతల్పసుఖనిద్రిత రామ
4. బ్రహ్మాద్యమరప్రార్థిత రామ
5. చండకిరణకులమండన రామ
6. శ్రీమద్దశరథనందన రామ
7. కౌసల్యాసుఖవర్ధన రామ
8. విశ్వామిత్రప్రియధన రామ
9. ఘోరతాటకాఘాతక రామ
10. మారీచాదినిపాతక రామ
11. కౌశికమఖసంరక్షక రామ
12. శ్రీమదహల్యోద్ధారక రామ
13. గౌతమమునిసంపూజిత రామ
14. సురమునివరగణసంస్తుత రామ
15. నావికధావితమృదుపద రామ
16. మిథిలాపురజనమోహక రామ
17. విదేహమానసరఞ్జక రామ
18. త్ర్యంబకకార్ముకభఞ్జక రామ
19. సీతార్పితవరమాలిక రామ
20. కృతవైవాహికకౌతుక రామ
21. భార్గవదర్పవినాశక రామ
22. శ్రీమదయోధ్యాపాలక రామ

## అయోధ్యాకాండమ్

23. అగణితగుణగణభూషిత రామ
24. అవనీతనయాకామిత రామ
25. రాకాచంద్రసమానన రామ
26. పితృవాక్యాశ్రితకానన రామ
27. ప్రియగుహవినివేదితపద రామ
28. తత్క్షాళితనిజమృదుపద రామ
29. భరద్వాజముఖానందక రామ
30. చిత్రకూటాద్రినికేతన రామ
31. దశరథసంతతచింతిత రామ
32. కైకేయీతనయార్థిత రామ
33. విరచితనిజపితృకర్మక రామ
34. భరతార్పితనిజపాదుక రామ

## అరణ్యకాండమ్

35. దండకవనజనపావన రామ
36. దుష్టవిరాధవినాశన రామ
37. శరభఙ్గసుతీక్ష్ణార్చిత రామ
38. అగస్త్యానుగ్రహవర్ధిత రామ
39. గృధ్రాధిపసంసేవిత రామ
40. పంచవటీతటసుస్థిత రామ
41. శూర్పణఖార్తివిధాయక రామ
42. ఖరదూషణముఖసూదక రామ
43. సీతాప్రియహరిణానుగ రామ
44. మారీచార్తికృతాశుగ రామ
45. వినష్టసీతాన్వేషక రామ
46. గృధ్రాధిపగతిదాయక రామ
47. శబరీదత్తఫలాశన రామ
48. కబంధబాహుచ్ఛేదన రామ

## కిష్కింధాకాండమ్

49. హనుమత్సేవితనిజపద రామ
50. నతసుగ్రీవాభీష్టద రామ
51. గర్వితవాలిసంహారక రామ

52. వానరదూతప్రేష రామ
53. హితకరలక్ష్మణసంయుత రామ

## సుందరకాండమ్

54. కపివరసంతతసంస్మృత రామ
55. తద్గతివిఘ్నధ్వంసక రామ
56. సీతాప్రాణాధారక రామ
57. దుష్టదశాననదూషిత రామ
58. శిష్టహనుమద్భూషిత రామ
59. సీతావేదిత-కాకావన రామ
60. కృతచూడామణిదర్శన రామ
61. కపివరవచనాశ్వాసిత రామ

## యుద్ధకాండమ్

62. రావణనిధనప్రస్థిత రామ
63. వానరసైన్యసమావృత రామ
64. శోషితసరిదీశార్థిత రామ
65. విభీషణాభయదాయక రామ
66. పర్వతసేతునిబంధక రామ
67. కుంభకర్ణశిర – చ్ఛేదక రామ
68. రాక్షససంఘవిమర్దక రామ
69. అహిమహిరావణదారణ రామ
70. సంహృతదశముఖరావణ రామ
71. విధిభవముఖసురసంస్తుత రామ
72. ఖస్థితదశరథవీక్షిత రామ
73. సీతాదర్శనమోదిత రామ
74. అభిషిక్తవిభీషణనుత రామ
75. పుష్పకయానారోహణ రామ
76. భరద్వాజభినిషేవణ రామ
77. భరతప్రాణప్రియకర రామ
78. సాకేతపురీభూషణ రామ
79. సకలస్వీయసమానత రామ
80. రత్నలసత్పీఠాస్థిత రామ
81. పట్టాభిషేకాలంకృత రామ
82. పార్థివకులసమ్మానిత రామ
83. విభీషణార్పితరఙ్గక రామ
84. కీశకులానుగ్రహకర రామ
85. సకలజీవసంరక్షక రామ
86. సమస్తలోకాధారక రామ

## ఉత్తరకాండమ్

87. ఆగతమునిగణసంస్తుత రామ
88. విశ్రుతదశకంఠోద్భవ రామ
89. సీతాలింగననిర్వృత రామ
90. నీతిసురక్షితజనపద రామ
91. విపినత్యాజితజనకజ రామ
92. కారితలవణాసురవధ రామ
93. స్వర్గతశంబుకసంస్తుత రామ
94. స్వతనయకుశలవనందిత రామ
95. అశ్వమేధక్రతుదీక్షిత రామ
96. కాలావేదితసురపద రామ
97. ఆయోధ్యకజనముక్తిద రామ
98. విధిముఖవిబుధానందక రామ
99. తేజోమయనిజరూపక రామ
100. సంసృతిబంధవిమోచక రామ
101. ధర్మస్థాపనతత్పర రామ
102. భక్తిపరాయణముక్తిద రామ
103. సర్వచరాచరపాలక రామ
104. సర్వభవామయవారక రామ
105. వైకుంఠాలయసంస్థిత రామ
106. నిత్యానందపదస్థిత రామ
107. కరుణానిధాన జయసీతా రామ
108. రామ రామ జయ రాజా రామ

భయహర మంగళ దశరథ రామ
జయ జయ మంగళ సీతా రామ
మంగళకర జయ మంగళ రామ
రామ రామ జయ రాజా రామ